Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి
TIRUPATHI
సంపుటి : 01 | సంచిక : 278 | ఆదివారం | జూన్ 21, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 01 | Issue No : 278 | Sunday | 21 JUNE 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం చేయాలి

**ఉదయనిధి స్టాలిన్**

చెన్నై : అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని తమిళనాడు ప్రతిపక్షనేత ఉదయనిధి స్టాలిన్ స్పీకర్ ను కోరారు. శనివారం ఆయన స్పీకర్ జె.సి.డి ప్రభాకర్ కు లేఖ రాశారు. అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం చేయకపోతే.. అసెంబ్లీ సమావేశాల ఉద్దేశ్యాన్ని దెబ్బతీసినట్లు, ఓటు వేసి గెలిపించిన ప్రజలను అగౌరవపరిచినట్లేనని అన్నారు.

- మిగతా 2లో..



## బెట్టింగ్ యాప్స్‌పై లూలా కీలక నిర్ణయం

బ్రసిలియా : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌పై బ్రెజిల్ అధ్యక్షుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ యాప్స్ నుండి నిధులను జప్తు చేసి, వాటిని జాతీయ ప్రజా భద్రతా నిధికి కేటాయించాలని శుక్రవారం అధికారికంగా ఆయన ఉత్తర్వులు జారీ చేశారు.

- మిగతా 2లో..

# చంద్రబాబు యోగి..

# కర్మ యోగి

» బాబా రాందేవ్..



**విలువలను కాపాడాలి..భావితరాలకు అందించాలి**

» యోగా సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం » సాంకేతికతను వినియోగించుకోవాలి...వ్యసనం కాకూడదు » సంజీవని కార్యక్రమంలో యోగాకు చోటు
» ప్రధాని మోదీ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేద్దాం.. వికసిత్ భారత్ సాధిద్దాం
» ఉండవల్లిలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు » బాబా రామ్ దేవ్ నిర్వహించిన యోగసాధన కార్యక్రమాన్ని తిలకించిన ముఖ్యమంత్రి

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

మన సంస్కృతి, విలువలే భారతదేశాన్ని ప్రపంచానికి విశ్వగురు స్థానంలో నిలిపాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న సంస్కృతి, విలువలను కాపాడుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని సూచించారు.

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉండవల్లి గుహల వద్ద బాబా రామ్ దేవ్ నిర్వహించిన యోగా సాధన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. యోగాంధ్ర లోగో ఉన్న చొక్కాను ధరించి ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబా రామ్ దేవ్ నేతృత్వంలో జరిగిన యోగభ్యాసాన్ని ముఖ్యమంత్రి తిలకించారు. ఈ సందర్భంగా వివిధ రకాల యోగాసనాలను సీఎం చంద్రబాబుకు రామ్ దేవ్ వివరించారు. సీఎం చంద్రబాబు ఎదుట చక్రాసనం, వృశ్చికాసనం, మయూరాసనం, హనుమానాసనం, రాజ్ కపోతాసనం, పవర్ యోగా వంటి ఆసనాలను రామ్ దేవ్ ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."బాబా రామ్ దేవ్‌తో నాకు 30 ఏళ్ల నుంచి పరిచయం ఉంది. రామ్ దేవ్ బాబా యోగాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వేలాది మంది స్వచ్ఛంధంగా వచ్చి రామ్ దేవ్ బాబా దగ్గర యోగాలో శిక్షణ తీసుకుంటారు. యోగాను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన రామ్ దేవ్ బాబాకు దేశ ప్రజల తరపున కృతజ్ఞతలు. నేను 30 ఏళ్ల నుంచి టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నాను... రామ్ దేవ్ బాబా యోగాను ప్రమోట్ చేస్తున్నారు. టెక్నాలజీ వితవుట్ అడిక్షన్ అనే విధానంలో వెళ్లాలి... దీనికి ఆధ్యాత్మిక, యోగా వంటివి ఉపకరిస్తాయి.

2 - పేజీలో..

విశాఖ పర్యటనకు రానున్న రాష్ట్రపతి

# ద్రౌపది ముర్ము

**జూన్ 30న విశాఖకు వస్తున్న రాష్ట్రపతి**

» కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొననున్న రాష్ట్రపతి » కార్యక్రమంలో పాల్గొననున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు



న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 30వ తేదీన విశాఖపట్నం పర్యటనకు రానున్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రథమ స్నాతకోత్సవంలో 2021 నుండి 2026 విద్యా సంవత్సరాల మధ్య తమ కోర్సులు, ప్రోగ్రామ్‌లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సుమారు 400 మంది విద్యార్థులకు రాష్ట్రపతి స్వయంగా డిగ్రీ పట్టాలను అందజేయనున్నారు.

2 లో

ఒడిశాలో 47 వేల కోట్ల

# విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ



భువనేశ్వర్ : ఒడిశా మయూర్‌భంజ్‌లోని రైరంగపూర్‌లో శనివారం జరిగిన వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ 47,600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మోడీ మాట్లాడుతూ..

2 పేజీలో..

# భారత్ ధర్మసత్రం కాదు

**అమిత్ షా వ్యాఖ్యలు**

» చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుంటున్నారని విమర్శలు
» ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి దేశం నుంచి పంపిస్తామని స్పష్టీకరణ
» ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడుంటారని ఉద్ఘాటన



న్యూఢిల్లీ : శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, కాంగ్రెస్ పార్టీలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ ధర్మసత్రం కాదని, ఈ దేశం పౌరులకు మాత్రమే ఇక్కడ నివసించే హక్కు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

2 పేజీలో..

యుద్ధ విమానాలతో ఇజ్రాయిల్

# లెబనాన్‌పై దాడులు

» ఐదుగురు మృతి



జెరూసలెం : ఇజ్రాయిల్ లెబనాన్‌పై మళ్లీ విరుచుకుపడింది. ఇజ్రాయిల్, హిజ్బుల్లా మధ్య కాల్పుల విరమణను పునరుద్ధరించినట్లు ప్రకటించిన మరుసటి రోజే దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులు జరిపింది. ఈ దాడుల్లో ఐదుగురు మృతి చెందారని లెబనాన్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని నేషనల్ న్యూస్ ఏజెన్సీ (ఎన్ఎన్ఎ) వెల్లడించింది. శుక్రవారం అర్ధరాత్రి నుండి శనివారం తెల్లవారుజామున వరకు ఇజ్రాయిల్ యుద్ధవిమానాలతో, డ్రోన్‌లతో దాడులకు పాల్పడింది. ముఖ్యంగా నబాటియే దాని పరిసర ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులకి పాల్పడిందని ఎన్ఎన్ఎ వెల్లడించింది. ఈ దాడుల వల్ల నివాస భవనాలు, ఇళ్లు ధ్వంసమయ్యాయని మీడియా వెల్లడించింది.

# ఆనాటి తిరుపతి ఎక్కడ..!

**భక్తి, సంస్కృతి, జ్ఞాపకాలతో వెలిగిన మా ఊరెక్కడ..!**



ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి : తిరుపతి..ఈ పేరు వినగానే ముందుగా గుర్తొచ్చేది కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి. కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవం కొలువై ఉన్న ఈ పుణ్యనగరం కేవలం ఒక పట్టణం కాదు... అది భక్తికి చిరునామా, సంస్కృతికి నిలయం, అనుబంధాలకు ఆలవాలం. ఒకప్పుడు తిరుపతి అంటే ప్రశాంతతకు ప్రతిరూపం. కొండపై స్వామివారి దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులు ముందుగా తిరుపతి నేలపై అడుగుపెట్టి భక్తి పరవశంలో మునిగిపోయేవారు. వీధుల్లో నడుస్తున్న భక్తుల నోట "గోవిందా... గోవిందా..." అనే నామస్మరణ నిరంతరం వినిపించేది. రైల్వే స్టేషన్, బస్టాండు, పర్సాల వీధి, గోవిందరాజస్వామి గుడి పరిసరాలు ఎప్పుడూ భక్తులతో కళకళలాడేవి.



అప్పట్లో యాత్ర అనేది కేవలం దర్శనం కోసం చేసే ప్రయాణం కాదు. అది ఒక ఆధ్యాత్మిక అనుభవం. ఎంతో మంది భక్తులు నడక మార్గంలో అలిపిరి మెట్లు ఎక్కి స్వామివారి దర్శనానికి వెళ్లేవారు. కుటుంబాలుగా, బృందాలుగా వచ్చి సత్రాల్లో బస చేసి, తిరుపతి సంస్కృతిని ఆస్వాదిస్తూ రోజులు గడిపేవారు. స్థానిక ప్రజలు భక్తులను అతిథులుగా కాకుండా స్వామివారి అతిథులుగా భావించి ఆప్యాయంగా ఆదరించేవారు. ఒకప్పుడు పెద్ద బజారు వీధి, కర్ణాల వీధి, గాలి వీధి, పర్సాల వీధి వంటి ప్రాంతాల్లో భక్తుల సందడి పండుగ వాతావరణాన్ని తలపించేది. యాత్రికుల కోసం చిన్న చిన్న హోటళ్లు, సత్రాలు, మఠాలు, దుకాణాలు ఉండేవి. శాంతావిలాస్, ఉదయ కేఫ్, శ్రీనివాస భవన్, మైసూర్ కేఫ్ వంటి హోటళ్లలో భక్తులు భోజనం చేసి అలసట తీర్చుకునేవారు. అక్కడ ఏర్పడిన పరిచయాలు జీవితాంతం స్నేహాలుగా మారేవి. అప్పటి తిరుపతిలో భక్తి, మానవత్వం, ఆతిథ్య సంప్రదాయం ఒకదానితో ఒకటి మమేకమై ఉండేవి. ఇంటి ముందు కూర్చున్న పెద్దలు యాత్రికులకు దారి చూపేవారు.

2 - పేజీలో..

# ఆనాటి తిరుపతి ఎక్కడ..?



దాహంతో వచ్చిన వారికి మంచినీళ్లు ఇచ్చేవారు. భక్తులు కూడా తిరుపతిని తమ సొంత ఊరిలా భావించేవారు.కాలం మారింది. తిరుపతి చిన్న పట్టణం నుంచి అంతర్జాతీయ ఖ్యాతి గల ఆధ్యాత్మిక నగరంగా ఎదిగింది. ప్రతి రోజూ లక్షలాది మంది భక్తులు వస్తున్నారు. పండుగల సమయంలో ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. ఆధునిక రహదారులు, ఫ్లైఓవర్లు, వసతి సముదాయాలు, భారీ క్యూ కాంప్లెక్స్‌లు, సాంకేతిక సౌకర్యాలు ఏర్పడ్డాయి. భక్తులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వచ్చాయి.

అయితే ఈ అభివృద్ధి వెనుక పాత తిరుపతి రూపం క్రమంగా కనుమరుగవుతోంది. ఒకప్పుడు చెరువులు, బావులు, పచ్చని పొలాలతో కళకళలాడిన ప్రదేశాల్లో ఇప్పుడు భారీ భవనాలు వెలిశాయి. గతుకుల బండరాళ్ల రోడ్ల స్థానంలో సిమెంట్ రహదారులు, ఫ్లైఓవర్లు వచ్చాయి. మంగలోళ్ల బావి, తాతయ్యగుంట, నాలుగు కాళ్ల మంటపం వంటి ఎన్నో చారిత్రక గుర్తులు కాలగర్భంలో కలిసిపోయాయి.

మురగన్ టైలర్ షాపు, వాసు బుక్ డిపో, రత్నా బుక్ స్టాల్ వంటి పాత గుర్తులు మాయమయ్యాయి. మహావీర్ టాకీస్, రామకృష్ణ థియేటర్, ఐఏఎస్ మహల్ వంటి సాంస్కృతిక కేంద్రాలు చరిత్రగా మారిపోయాయి. ఒకప్పుడు జాలీ ఐస్, రోస్ మిల్క్, ఇడియాప్పం రుచులు ఆస్వాదించిన తరాలు నేడు వాటిని జ్ఞాపకాలలో వెతుక్కుంటున్నాయి.

పిల్లల బాల్యాన్ని అలరించిన గోలీలాటలు, బొంగరాలు, పులివేషాలు, గంగవేషాలు, సంక్రాంతి సన్నాయి రాగాలు, గొబ్బెమ్మల సందడి కనుమరుగవుతున్నాయి. పల్లె సంస్కృతి స్థానంలో నగర సంస్కృతి చోటు చేసుకుంటోంది.

అయినా ఒక విషయం మాత్రం మారలేదు. అది స్వామివారి మహిమ. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపతో తిరుపతి నేటికీ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువుగా నిలుస్తోంది. ప్రతి రోజు వేలాది మంది భక్తులు తమ కష్టాలను, కోరికలను, కన్నీళ్లను, ఆనందాలను స్వామివారి సన్నిధిలో సమర్పిం చుకుంటున్నారు. దేశం నలుమూలల నుంచే కాదు, ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు తిరుపతికి చేరుకుంటున్నారు. భాషలు వేరు, ప్రాంతాలు వేరు, సంస్కృతులు వేరు అయినా "గోవిందా... గోవిందా..." అనే నామస్మరణ వారందరినీ ఒకే తాటిపై నిలబెడుతోంది. స్వామివారి దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండటాన్ని కూడా భక్తులు అదృష్టంగా భావిస్తున్నారు. తిరుపతి గొప్పతనం కేవలం భవనాల్లో లేదు... కేవలం రోడ్లలో లేదు... కేవలం అభివృద్ధిలో లేదు...తిరుపతి గొప్పతనం భక్తుల విశ్వాసంలో ఉంది.తిరుపతి గొప్పతనం స్వామివారి నామస్మరణలో ఉంది.తిరుపతి గొప్పతనం ప్రతి యాత్రికుడి కళ్లలో కనిపించే భక్తి భావంలో ఉంది. ఒకప్పుడు తిరుపతి ఊరు అమ్మలా ఆదరించేది. నేడు నగరంగా విస్తరించినా, స్వామివారి కరుణతో ప్రతి భక్తుడిని ఇప్పటికీ తన ఒడిలో చేర్చుకుంటూనే ఉంది. ఆనాటి తిరుపతి రూపం మారి ఉండొచ్చు. పాత వీధులు, పాత జ్ఞాపకాలు, పాత గుర్తులు కనిపించకపోవచ్చు. కానీ తిరుపతి ఆత్మ మాత్రం అలాగే ఉంది. ఎందుకంటే ఈ నగరానికి ప్రాణం పోసేది కేవలం ప్రజలు కాదు... కేవలం చరిత్ర కాదు... ఏడు కొండలపై కొలువై ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామివారు, ఆయనను దర్శించేందుకు తరలివచ్చే కోట్లాది మంది భక్తులే తిరుపతి నిజమైన వైభవం.అందుకే కాలం మారినా... రూపం మారినా... తరాలు మారినా.. తిరుపతి ఎప్పటికీ భక్తి, సంస్కృతి, మానవత్వం, దైవత్వం కలిసిన భూతల వైకుంఠంగానే నిలిచి ఉంటుంది.

## సంపాదకీయం

### సంపూర్ణ ఆరోగ్య ప్రక్రియ యోగా... !

మన రుషులు అందించకినే అద్భుత ఆరోగ్య ప్రక్రియ యోగా. ఆధునిక కాలంలో మనమంతా చేస్తున్న కసరత్తులకు పూర్వమే రుషులు యోగా ద్వారా మన శరీరాన్ని అదుపులో పెట్టుకోవడమెలాగో ఆచరించి చూపారు. వేల ఏళ్లుగా ఈ యోగా అన్నది ఆనాటి దినచర్యలో భాగం. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని నిరూపితం అయ్యింది. ఇతర వ్యాయామాకంటే భిన్నమైన యోగాభ్యాసము దానిలో నిబిడీకృతంగా ఉన్న ఆద్యాత్మిక భావం కారణంగా దేశవిదేశాలలో విశేషప్రాచుర్యాన్ని సంతరించుకున్నది.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడికి యోగా పరమౌషధం. యోగా చేసేవారిలో ధృఢత్వం, మానసిక ప్రశాంతతను గమనించవచ్చు. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల యోగా ప్రాచుర్యము, ఆదరణ అమోఘమైనది. పాశ్చాత్య దేశీయులకు యోగా మీద ఉన్న విశేషమైన మక్కువ, ఆకర్షణ లోక విదితం. బుద్ధ ఆరామలాలో ఇచ్చేశిక్షణలో యోగా కూడా ఒక భాగమే. వారి వేషధారణ క్రమశిక్షణ ప్రపంచ ప్రాముఖ్యత ఆకర్షణ సంతరించుకున్నది. భారతీయ సంప్రదాయిక యోగశిక్షణా తరగతులను అనేక దేశాలలో నిర్వహిస్తున్నారు. ఇతర వ్యాయాయములు శరీరదారుఢ్యాన్ని మాత్రమే మెరుగు పరచడములోదృష్టిని సారిస్తాయి. యోగా భ్యాసము ధ్యానం, ప్రాణాయామం లాంటి పక్రియలు మానసిక ఏకాగ్రత వలన మానసిక ప్రశాంతతను కలిగించి మానసిక ఆరోగ్యానికి కూడా దోహద పడుతుంది. మానసిక వత్తిడులు, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని ప్రయోగాత్మకంగా యోగా నిరూపించింది. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నది. ప్రధాని మోడీ చొరవతో ఐక్యరాజ్య సమితి జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి అంగీకరిం చింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా 21న అంతర్జాతీయ యోగా జరుపుకుంటున్నాం. ఇది భారతీయులకు గర్వకారణంగా చెప్పకోవాలి. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. దీంతో అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపడానికి నిశ్చయించారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. మన యోగా గురించి వేల ఏళ్ల క్రితం ఆచారంలో ఉన్నట్లు పురాణాలు, ఇతిహాసాల్లో ఉంది. ఈశ్వరుడు తపస్సు చేస్తున్నప్పడు పద్మాసనంలో ధ్యానయోగంలో ఉన్నట్లు పురాణాలలో వర్ణించబడి ఉంది. లక్ష్మీదేవి ఎప్పడు పద్మాసినియే, మహా విష్ణువు నిద్రను యోగనిద్రగా వర్ణించబడింది. తాపసులు తమ తపసును పద్మాసనంలోనే చేసినట్లు పురాణ వర్ణన. ఇంకా లెక్కకు మిక్కిలి ఉదాహరణలు హిందూ సంప్రదాయంలో చోటు చేసుకున్నాయి. బుద్ధ సంప్రదాయంలో, జైన సంప్రదాయం లోను, సన్యాస శిక్షణలోను యోగా ప్రధాన పాత్ర పోషిస్తుంది. సింధు నాగరికత కుడ్య చిత్రాల ఆధారంగా యోగా వారి నాగరికతలో భాగంగా విశ్వసిస్తున్నారు. 11 వ శతాబ్దమున ఘూరఖ్స్ నాద్ శిశ్యుడగు స్వామి స్వాత్వారామ ముని హఠయోగం అను యొగ శాస్త్ర గ్రంథం వ్రాసి యున్నారు. ఇందులో ఆసనములను, ప్రాణాయామ పద్ధతులను, బంధములను, ముద్రలను, క్రియలను సవిస్తారముగ వ్రాసి యున్నారు. అనేక వేల ఆసనములలో 84 ఆసనములను ముఖ్యమైనవిగా చెప్పబడినవి. ముఖ్యముగ ధ్యానమునకు కావలసిన సుఖాసనము, సిద్దాసనము, అర్ధ పద్మాసనము, పద్మాసనములు ముఖ్యమని చెప్ప బడింది. ఇదె విధముగ పాతంజలి యొగ శాస్త్రమున - స్థిరసుఖ మాసనమ్- అని ఆసనము నకు నిర్వచనము ఉంది. ప్రాణాయామ సాధనలో - సూర్య భేదన, ఉజ్జాయి, శీతలి, సీత్కారి, భస్త్రిక, భ్రామరి, ప్లావని, మూర్చ - ఇతి అష్ట కుంభకాని వంటి 8 ప్రాణాయమములు చెప్ప బడెను. జాలంధర బంధము, మూల బంధము, ఉద్యాన బంధము - ఈ మూడు బంధములు ముఖ్యమని చెప్పబడెను. ముద్రలలో మహాముద్ర, మహాబంధ, మహాభేధ - ముఖ్య మగు ముద్రలుగ చెప్ప బడెను. శరీరమునకు బహిర్ అంతర్ శుచి చాల అవసరముగ ఈ హఠయోగమున ప్రధాన అంశముగ చెప్పబడింది.-ధవుతి, నేతి, వస్తి, నౌలి, త్రటకం, తధా కఫాల భాతి ఏతాని షట్ కర్మాణి - అని వివరణగలదు.. అంటే యోగాలో ఏయే ఆసనం వేస్తే..ఏయే అవయవం బాగా పనిచేస్తుందన్న విషయం దాగివుంది. అందుకే శరీరాన్ని మన అదుపులో ఉంచుకుని శారీరక, మానసిక ప్రశాంతతను పొంతేందుకు చేసే విధానమే యోగ. యోగతో ఆరోగ్యం మన స్వాధీనంలో ఉంటుంది. శ్వాస ప్రక్రియ వలన ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. అలాగే మన జఠరం బాగా పనిచేసి అవయవాలు పనిచేయ డానికి దోహదపడుతుంది. ఇలాంటి యోగను ఏటా అంతర్జాతీయంగా జరుపుకోవాలన్న నిర్ణయం వల్ల ఇప్పడు ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను గుర్తించారు. మన నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఆరోగ్యం మన అదుపులో ఉంటుంది. శరీరం అదుపులో ఉంటుంది. దీనిని ప్రతి ఒక్కరూ భాగం చేసుకుంటే జీవితం సుఖమయంగా సాగగలదు.

# చంద్రబాబు యోగి.. కర్మ యోగి

యోగాతో శరీరం, మెదడు అనుసంధానం అవుతాయి. అమరావతి, విజయవాడల్లోని వివిధ ప్రాంతాల్లో యోగాభ్యాసం చేస్తూ.. మీడియా ద్వారా ప్రచారం చేయడానికి సంకల్పించిన రామ్ దేవ్ బాబాకు ధన్యవాదాలు. ఏపీని దేశానికి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని బాబాను కోరుతున్నాను. యోగా సాధన కోసం ఉద్యమ స్ఫూర్తితో పని చేయాలి. ప్రస్తుత తరానికి యోగా సాధనను అలవాటు చేస్తే... అద్భుతమైన భవిష్యత్తును అందించినట్టే. యోగాకు ప్రాచుర్యం లభించేలా చేయడంతోపాటు... రాష్ట్రంలోని వివిధ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాల్లో యోగాంధ్ర నిర్వహిస్తున్నాం. దాంట్లో భాగంగా ఉండవల్లి గుహల వద్ద యోగా సాధన చేయడం విశేషం. 6-7 శతాబ్దాలకు చెందిన ఉండవల్లి గుహలకు చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉంది. పద్మనాభ స్వామి ఈ ఉండవల్లి గుహల్లో కొలువై ఉన్నాడు."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రసాయన రహిత పంటలు..యోగా సాధనతో ఆరోగ్యం**

"ప్రధాని మోదీ యోగాకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారు... 190 దేశాలు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. భారత దేశ కీర్తి ప్రతిష్టలను మరింతగా ఇనుమడింప చేసేవి మన సంస్కృతి, విలువలే. అలాంటి మన దేశ సంస్కృతిని ప్రపంచ దేశాల ముందు ఉంచిన ఘనత మోదీకే దక్కింది. మన విలువలను కాపాడుకోవాలి.. భావితరాలకు అందించాలి. ఆధ్యాత్మికతతో కూడిన వికసిత్ భారత్ సాధించాలని ప్రధాని ప్రయత్నిస్తున్నారు.. ఆయనకు సహకరిద్దాం. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం.. 20 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి వస్తున్నారు. రసాయన రహిత పంటలను ప్రజలకు అందించే లక్ష్యంతో పని చేస్తున్నాం. ప్రజారోగ్యం కోసం సంజీవని ప్రాజెక్టును అమలు చేస్తున్నాం. సంజీవనిలో భాగంగా యోగాసాధన, ప్రాణామయం వంటివి కూడా చేరుస్తున్నాం. సంజీవని కార్యక్రమంలో రోగ చికిత్స కంటే.. రోగ నివారణకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజా రాజధానిని నిర్మిస్తున్నాం. రాజధానికి భూములిచ్చిన రైతులకు ధన్యవాదాలు. నెట్ జీరో విధానంలో కాలుష్య రహిత రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. రాజధాని ప్రాంతంలో అభివృద్ధితో పాటు ఆధ్యాత్మికతకు, పర్యాటకానికి పెద్ద పీట వేస్తున్నాం. నివాస యోగ్య ప్రాంతంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. అమరావతి భవిష్యత్ నగరం."అని సీఎం చెప్పారు.

**దేశం కోసం ప్రధాని పని చేస్తున్నారు...చంద్రబాబు సహకరిస్తున్నారు: రామ్ దేవ్ బాబా**

ఉండవల్లి గుహల వద్ద తన శిష్యులతో కలిసి యోగాభ్యాసం నిర్వహించిన రామ్ దేవ్ బాబా సీఎం చంద్రబాబు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా రామ్ దేవ్ బాబా మాట్లాడుతూ..." యోగా మన దేశానికి గర్వకారణం. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా రమ్మన్నారు.. కానీ యోగా అతిథిగా వచ్చాను. ఈ వయస్సులో కూడా చంద్రబాబు ఆరోగ్యంగా ఉన్నారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి, విజన్ కలిగిన ముఖ్యమంత్రి. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. ఏక్ భారత్... శ్రేష్ఠ్ భారత్ అనే నినాదంతో ప్రధాని పని చేస్తున్నారు.. దానికి చంద్రబాబు సహకరిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ కోసం కృషి చేస్తూ.. భారతదేశాన్ని విశ్వగురుగా నిలిపేందుకు ప్రధాని చేస్తున్న కృషికి చంద్రబాబు తోడయ్యారు. చంద్రబాబు తరహాలో ప్రతి ముఖ్యమంత్రి పని చేస్తే వికసిత్ భారత్ 2047 లక్ష్యం ముందుగానే సాకారం అవుతుంది. ప్రజా రాజధాని అమరావతి.. ఇప్పుడు యోగ రాజధాని అయింది. రాజధానిని పచ్చదనంతో విలసిల్లేలా నిర్మిస్తున్నారు. స్విట్జర్లాండ్ దేశంలో ఉన్నటువంటి అందాలు అమరావతిలో ఉన్నాయి. ఉండవల్లి గుహల్లో కొలువైన పద్మనాభ స్వామిని దర్శించుకున్నాను. ఇక్కడి అరటి, మామిడి పండ్లు చాలా రుచిగా ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని సీఎం చంద్రబాబు ప్రోత్సహిస్తున్నారు. సీఎం చంద్రబాబు ప్రకృతి ప్రేమికుడు, సాంస్కృతిక ప్రేమికుడు, యోగ ప్రేమికుడు సర్వజన ప్రేమికుడు. చంద్రబాబు యోగి, కర్మయోగి."అని రామ్ దేవ్ బాబా అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 16 రకాల మెడిసిన్స్ పై కేంద్రం నిషేధం



**న్యూఢిల్లీ :** 16 రకాల మెడిసిన్స్ పై కేంద్రం నిషేధం విధించింది. ప్రజారోగ్య సంబంధిత ఆందోళనల నేపథ్యంలో 16 ఫిక్సిడ్ డోస్ కాంబినేషన్ (ఎఫ్ డి సి)మెడిసిన్స్ తయారీ, విక్రయం, పంపిణీని నిషేధించినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఔషధాలు, సౌందర్యసాధనాల చట్టం 1940లోని సెక్షన్ 26 ఎ కింద వాటిపై నిషేధం విధించినట్లు పేర్కొంది. చికిత్సకు వినియోగించినప్పటికీ సమర్థవంతమైన ఫలితం లేకపోవడం, వాటివలన కలిగే ముప్పులతో పోలిస్తే వాటిని నిరంతరం వాడటం వలన ప్రయోజనం లేదని పేర్కొంది. రెండు లేదా అంతకంటే ఎక్కువ ఔషధ పదార్థాల (ఎపిఐఎస్)ను నిర్దిష్ట నిష్పత్తిలో కలిగి ఉండే మెడిసిన్స్ ను ఎఫ్ డి సిగా పేర్కొంటారు. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా ఎఫ్ డి సి లపై జరిపిన సమీక్ష అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించినట్లు తెలిపింది. వివిధ మెడిసిన్స్ సమ్మేళనాన్ని పరిశీలించి, వాటిలో చికిత్సపరంగా సమర్థనీయం కానివి లేదా హాని కలిగించే అవకాశం ఉన్న వాటిని గుర్తించేందుకు డ్రగ్ టెక్నికల్ అడ్వైజరీ బోర్డ్ (డిటిఎబి)ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. కొన్ని చర్మ సంబంధిత మందులు, నొప్పి నివారణ మందులు, కండరాల సడలింపు మందులు, యాంటిబయాటిక్ ఆధారిత మెడిసిన్స్ ఉన్నాయని తెలిపింది. ముఖ్యంగా జ్వరం, దగ్గు, అలర్జీ చికిత్సకు వినియోగించే 156 మెడిసిన్స్ నిషేధం విధించిన వాటిలో ఉన్నాయి. అలాగే కలబంద లేదా కలబంద గుజ్జుతో పాటు విటమిన్ ఇ, జోజోబా నూనె, నారింజ నూనె, గోధుమ మొలకల నూనె, టీ ట్రీ ఆయిల్, అల్లంటోయిన్, డి-పాంథెనాల్ వంటి పదార్థాల కలయికలను కలిగి ఉన్న అనేక చర్మవ్యాధి, చర్మ సంరక్షణ ఫార్ములేషన్లు కూడా ఉన్నాయి. ఈ ఆదేశాలను కఠినంగా అమలు చేసేలా చూడాలని అన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణాధికారులను ఆదేశించింది. తయారీదారులు, దిగుమతిదారులు, పంపిణీదారులు, ఇతర భాగస్వాములకు కూడా చట్టానికి అనుగుణంగా తగిన చర్యలు చేపట్టాలని సూచించింది.

## బెట్టింగ్ యాప్స్‌పై లూలా కీలక నిర్ణయం

మాఫియా వ్యతిరేక చట్ట పరిధి కింద ఈ చర్య తీసుకోవడం జరిగింది.

రహస్య వేదికల ద్వారా డబ్బు చలామణిని అడ్డుకోవడమే దీని ఉద్దేశ్యం. జప్తు చేసిన నిధులు వ్యవస్థీకృత నేరాల ఆర్థిక వ్యవస్థలకు వ్యతిరేకంగా సాగే పోరాటాన్ని బలోపేతం చేస్తాయని ప్రభుత్వం పేర్కొంది.కాగా, జప్తు చేసిన నిధులను ప్రజా భద్రత కోసం వినియోగించేలా చట్టపరమైన ప్రక్రియ చూస్తుందని అధ్యక్షుడు లూలా సోషల్ మీడియాలో వివరించారు. బ్రెజిల్‌లోని బెట్టింగ్ యాప్స్‌లో 41 శాతం నుండి 51శాతం వరకు చట్టవిరుద్ధమైనవి. ఇవి సుమారు 25.2 మిలియన్ల పందెం కాసేవారిని ఆకర్షిస్తున్నాయని న్యాయశాఖ మంత్రి వెల్లింగ్టన్ లిమా తెలిపారు. ఇక ఈ సందర్భంగా ప్రభుత్వం సుమారు 50 వేల యాప్స్‌ని ఇంటర్‌నెట్ నుంచి తొలగించింది. అయితే వీటి వెనుక వున్న 300 మంది యాప్ నిర్వాహకుల్ని ప్రభుత్వం గుర్తించిందని ఆర్థిక మంత్రి డ్యూరిగన్ వెల్లడించారు. వీరు అక్రమ పద్ధతిలో 30 సంస్థల ద్వారా నిధులు వినియోగించారని ఆయన అన్నారు. అయితే ఈ యాప్స్ నిలువరించి, ఎంతమేర నిధులను రాబట్టవచ్చనే విషయంపై ప్రభుత్వంకు అంచనా లేదని డ్యూరిగన్ తెలిపారు.

## ఒడిశాలో 47 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన మోడీ

కాంగ్రెస్ పాలనలో వెనుకబడిన తూర్పు భారతదేశం ఇప్పుడు అభివృద్ధికి, పురోగతికి ద్వారంగా ఎదుగుతోంది.

ఒడిశా వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోంది. తూర్పు భారతదేశ అభివృద్ధి ద్వారా దేశాన్ని అభివృద్ధి చేయాలన్నది కేంద్రం లక్ష్యం. అందుకే మేము 'పూర్వోదయ' (తూర్పు, ఈశాన్యప్రాంతాల అభివృద్ధికి కేంద్రం చేపట్టిన ఆర్థిక విధానం) విధానంపై పని చేస్తున్నాము. ఒడిశాలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్ర వనరులను అవకాశాలుగా మార్చుకుంటోంది. ఒడిశా వద్ద ఇంకా రూ. 20 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ప్రతిపాదనలున్నాయి' అని మోడీ అన్నారు. అలాగే ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆమె ఒడిశా అస్తిత్వాన్ని బలోపేతం చేశారని మోడీ అన్నారు.



# అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం చేయాలి

మీరు స్పందించకపోతే అసెంబ్లీని, సభ్యులను అవమానపరిచినట్లేనని లేఖలో పేర్కొన్నారు. సోమవారం జరగనున్న గవర్నర్ ప్రసంగంలో తాను, ఇతర పార్టీ సభ్యులు పాల్గొంటామని అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీ సమావేశాల ప్రత్యక్ష ప్రసారానికి హామీ ఇచ్చారని కానీ, గవర్నర్ ప్రసంగంపై జరిగిన చర్చను ప్రసారం చేయలేదని అన్నారు. గత రెండు మూడేళ్లుగా నిలిపివేయబడిన అసెంబ్లీ కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారాన్ని తిరిగి ప్రారంభించడం ద్వారా ముఖ్యమంత్రి తన హామీని నెరవేర్చారని సమాచార శాఖ మంత్రి రాజ్ మోహన్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. ఆ మంత్రి ప్రకటన చేసిన రోజే ఆ ప్రసారం నిలిపివేయబడిందని అన్నారు. మేకెదాటు వద్ద ఆనకట్ట నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చను ప్రత్యక్ష ప్రసారం చేసినప్పటికీ, గవర్నర్ ప్రసంగంపై చర్చ మొదలైనప్పుడు మాత్రం ఆ ప్రసారాన్ని నిలిపివేశారని ఆయన స్పష్టం చేశారు. ఇది విజయ్ ప్రభుత్వ హామీకి విరుద్ధమని, ఇది ప్రజా ప్రతినిధుల గొంతుకను అణచివేయడమే అవుతుందని, అలాగే సభ గౌరవ మర్యాదలకు ఇది ఏమాత్రం శ్రేయస్కరం కాదని అన్నారు. అధికార పక్షానికి అనుకూలంగా ఉండేలా చర్చల వీడియోలను ఎడిట్ చేసి విడుదల చేయడమంటే.. ఇది ఎమ్మెల్యేల భావప్రకటన స్వేచ్ఛను అణచివేసే చర్య అని అన్నారు. హామీని విస్మరించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు

# ప్రియుడి మోజులో రెండేళ్ల కొడుకు హత్య

### ఫిట్స్‌తో చనిపోయాడని భర్తను నమ్మించిన భార్య

### అనుమానంతో పోలీసులకు ఫిర్యాదుతో బయటపడ్డ బండారం

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో దారుణం జరిగింది. ప్రియుడితో ఏకాంతంగా గడిపేందుకు అడ్డొస్తున్నాడని రెండేళ్ల కొడుకునే ఓ కన్నతల్లి హత్యచేసింది. ఫిట్స్ వచ్చి చనిపోయాడని అందర్నీ నమ్మించింది. కానీ తండ్రికి అనుమానం రావడంతో 20 రోజుల తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం తీగుల్ గ్రామానికి చెందిన స్వామి క్యాబ్ డ్రైవర్. భార్య జ్యోతి, రెండేళ్ల కుమారుడు హరికృష్ణతో కలిసి కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్నాడు. ఈ క్రమంలో జ్యోతి నవీన్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. భర్త లేని సమయంలో ప్రియుడిని ఇంటికి పిలుచుకునేది. ఇలా వాళ్లిద్దరూ ఏకాంతంగా ఉన్న సమయంలో బాబు తరచూ ఏడుస్తుండటంతో నవీన్ చిరాకు పడ్డాడు. ఈ క్రమంలోనే నీ కొడుకు నాకు నచ్చలేదు.. వాడిని చంపేద్దామని జ్యోతితో చెప్పాడు. అందుకు జ్యోతి కూడా ఓకే చెప్పింది. దీంతో ఇద్దరూ కలిసి ఏడుస్తున్న బాబును.. క్రూరంగా నేలకేసి కొట్టి చంపారు. బాబు చనిపోయిన తర్వాత నాటకమాడిన జ్యోతి.. భర్త స్వామి ఇంటికి రాగానే అకస్మా?త్తుగా ఫిట్స్ వచ్చి బాబు చనిపోయాడని ఏడ్చింది. భార్య మాటలు నమ్మిన స్వామి.. నిజమేనని భావించి.. అదే రోజు రాత్రి మృతదేహాన్ని స్వగ్రామమైన తీగుల్ తీసుకెళ్లి ఖననం చేశాడు. కానీ కొద్దిరోజుల తర్వాత భార్య ప్రవర్తనలో తేడా రావడంతో స్వామికి అనుమానం మొదలైంది. పైగా ఇంట్లో రక్తపు మరకలు కనబడటంతో అది కాస్త బలపడింది. దీంతో తన కొడుకు మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారించగా.. జ్యోతి నేరం అంగీకరించింది. ఈ ఘటనలో జ్యోతిని పోలీసులు అరెస్టు చేయగా.. నవీన్ పరారీలో ఉన్నాడు.

## విశాఖ పర్యటనకు రానున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



వీరితో పాటు వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన 15 మంది టాపర్లకు గోల్డ్ మెడల్స్ కూడా ప్రదానం చేయనున్నారు.రాష్ట్రపతితో పాటు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, రాష్ట్ర ఐటీ అండ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. దేశ ప్రథమ పౌరురాలైన రాష్ట్రపతితో పాటు సీఎం, గవర్నర్ ఒకే వేదికపైకి వస్తుండటంతో విశాఖ జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. భారీ భద్రతా ఏర్పాట్లను చేస్తోంది.

## భారత్ ధర్మసత్రం కాదు



దేశంలోని ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, వారిని వెళ్లగొడతామని హెచ్చరించారు. శనివారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మహాలక్ష్మి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా మార్చుకుని రాజకీయ లబ్ధి పొందాలని కాంగ్రెస్, ఉద్ధవ్ ఠాక్రే ప్రయత్నిస్తున్నారని అమిత్ షా ఆరోపించారు. "ఈ దేశం ధర్మసత్రం కాదని వారికి స్పష్టంగా చెప్పదలు చుకున్నాను. ఈ దేశానికి చెందిన వారు మాత్రమే ఇక్కడ ఉంటారు. ప్రతి చొరబాటుదారుడినీ గుర్తించి, దేశం నుంచి తరిమికొడతాం" అని ఆయన పేర్కొన్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

ఆదివారం, జూన్ 21, 2026



## ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజి**
**డోకిపర్రు గ్రామంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



చిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, దాని వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు మండలం, డోకిపర్రు గ్రామంలో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులు, పారిశుధ్య సిబ్బంది, అధికా రులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరి ణా మాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. "ప్లాస్టిక్ వాడకు – ప్రాణాలు తీయకు", "ప్లాస్టిక్ బాటిల్ కంటే స్టీల్ బాటిల్ మేలు", "ప్లాస్టిక్ బ్యాగ్ వద్దు – క్లాత్ బ్యాగ్ ముద్దు" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ, ప్లాస్టిక్ వినియోగం మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన హాని కలిగిస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు వేడి టీ, కాఫీ వంటి పానీయాలను ప్లాస్టిక్ కవర్లు కప్పుల్లో తీసుకోవడం వల్ల అందులోని రసాయనాలు ఆహారంలో కలిసిపోయి ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. గతంలో అరుదుగా కనిపించే క్యాన్సర్ వంటి వ్యాధులు నేడు అనేక మందిని వేధిస్తున్నాయని, జీవనశైలి మా ర్పులు, ప్లాస్టిక్ వినియోగం పెరగడం కూడా ఇందుకు ఒక కారణమని పేర్కొన్నారు.తన వ్యక్తిగత అనుభవాలను గ్రామస్తులతో పంచుకున్న కలెక్టర్, కృష్ణా జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రారంభ రోజుల్లో తన వాహనంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు వినియోగించేవారని, అయితే వాటి వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని గుర్తించి వెంటనే స్టీల్ బాటిళ్ల వినియోగాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తాను ఎక్కడికి వెళ్లినా సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హిత వస్తువులనే ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే పెద్ద మార్పు సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. షాపింగ్‌కు వెళ్లేటప్పుడు క్లాత్ బ్యాగులు, కూరగాయలు, పండ్లు కొనుగోలు చేసే సమయంలో బుట్టలు, హోటళ్ల నుంచి ఆహారం తీసుకువచ్చే సమయంలో స్టీల్ లేదా ఇతర పునర్వినియోగ పాత్రలు తీసుకెళ్లడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. టీ, కాఫీల కోసం ప్లాస్టిక్ కప్పులకు బదులుగా ఫ్లాస్కులు, స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు.గ్రామ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక ప్రతిజ్ఞగా తీసుకుని, తమ గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఎం ధనలక్ష్మి, ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో జీవీఎస్ అంజనాదేవి, సచివాలయం, పారిశుధ్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం అగ్నిప్రమాద బాధితులకు లంకిశెట్టి ఫ్రెండ్ సర్కిల్ చేయుత

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



మచిలీపట్నం నగర కార్పొ రేషన్ పరిధిలోని 19 డివిజన్ లో ఈనెల 14వ తారీఖున జరిగిన అగ్నిప్రమాదంలో సర్వ స్వం కోల్పోయిన నాలు గు నిరుపేద కుటుంబాలకు శనివారం లంకి శెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 50,000 ఖరీదు చేసే సహాయ కార్యక్రమాలు అందించారు. మల్కా పట్నంకి చెందిన బొమ్మిడి శ్యామల, వరికు ప్పల మార్తమ్మ, యాళ్ల నాగరత్న, పెదపూడి వెంకటేశ్వరమ్మ అనే మహిళలు పరిసర ప్రాంతాల్లో నెలల్లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఆదివారం రాత్రి గ్యాస్ లీకేజ్ కావడంతో నాలుగు ఇళ్ళు పూర్తిగా కాలిపోయాయి. 5 లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. ఇద్దరికీ స్వల్పంగా గాయాలు కలిగాయి. నాలుగు కుటుంబాలు ప్రాణాలతో బయటపడ్డారు. సర్వస్వం కోల్పోయారు.శనివారం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ, 15 డివిజన్ మాజీ కౌన్సిలర్ లంకిశెట్టి వనజ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, బట్టలు, వంట సామాగ్రి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. గతంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఇచ్చే 5,000 రూపాయలు కూడా రద్దు చేయడం బాధాకరమని బాలాజీ అ న్నారు. అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వపరంగా తక్షణమే సహాయం అందించి వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ ను బాలాజీ కోరారు. బాధితులకు గ్యాస్ కనెక్షన్ కార్డ్స్,ఆధార్ కార్డులు, బ్యాంక్ పాస్ పుస్తకాలు, రేషన్ కార్డులు తక్షణమే డూప్లికేట్ లు అందజేయాలని కూడా అధికారులకు విజ్ఞప్తి చేశారు. నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు మాట్లాడుతూ తాడిచెట్టు ఎత్తులో ఎగిసిన మాటలతో నాలు గు కుటుంబాలు పూర్తిగా నష్టపోయాయని లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో బాధిత కుటుం బాలను ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ద్వారా బాధిత కుటుంబాలకు సహాయ కార్యక్రమాలు అందజేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీ య జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా నాయకురాలు దోవరి ధనలక్ష్మి, అరిశేపల్లి సొసైటీ మాజీ సీఈ వో ఎం. వి.వి. రామాంజనేయులు బాబు, మాదిరెడ్డి బాబా, తమ్మన ఆదిత్య, కుతని ఈశ్వర్ ఆంజనేయులు జోడిగుడ్ల చైర్మన్ దేవనూరి వీరబాబు కొమరిపాలెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నోట్స్ పుస్తకాల పంపిణీ

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

గాంధీనగర్ హైని బాయ్స్ హాస్టల్‌లో మొదటి దఫాగా రూ. 30 వేల విలువైన పుస్తకాల అందజేతస్థానిక గాంధీనగర్‌లోని హైని బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు మచిలీపట్నం మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నోట్స్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో(మొదటి దఫా) అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ఈ విద్యా సంవత్సరంలో దాదాపు లక్ష రూపాయల పైచిలుకు విలువచేసే నోట్స్ పుస్తకాలను పేద విద్యార్థులకు అందజేయాలనే సంకల్పంలో భాగంగా, మొదటి విడతగా హాస్టల్ పిల్లలకు రూ. 30 వేల విలువైన పుస్తకాలను అందజేశారు.మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణు కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సత్కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలకలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ (C.I.) అబ్దుల్ నబీ , మరియు ఉప విద్యాశాఖ అధికారి (Dy.E.O.) శేఖర్ సింగ్ విచ్చేశారు. ఉప విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్ మాట్లాడుతూ...కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు అవసరమైన నోట్స్ పుస్తకాలను ఇలా ఉచితంగా అందించడం ఎంతో అభినందనీయం. ముఖ్యంగా హాస్టల్స్‌లో ఉంటూ చదువుకునే నిరుపేద పిల్లలకు ఈ సాయం ఒక గొప్ప వరప్రసాదం లాంటిది. పుస్తకాల కొనుగోలు భారం తప్పడం వల్ల పిల్లలు మరింత ఉత్సాహంతో చదువుపై దృష్టి పెట్టగలుగుతారు. సమాజ శ్రేయస్సుకై నిరంతరం తపించే మైత్రి ఫౌండేషన్ బృందం సేవలు నిజంగా స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ మాట్లాడుతూ...విద్యార్థులు బాల్యం నుండే ఉన్నతమైన లక్ష్యాలను (Goals) ఏర్పరచుకోవాలి. కేవలం కలలు కనడమే కాకుండా, ఆ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రతిరోజూ నిరంతర శ్రమ, క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా ప్రయత్నిస్తే జీవితంలో అద్భుతమైన శిఖరాలను అధిరోహించవచ్చు. దాతలు ఎంతో ఉదారతతో అందించిన ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత చదువులు చదివి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలి అని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మైత్రి ఫౌండేషన్ కార్యదర్శి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు ప్రసాద్, మరియు ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ మాస్టారు, అనిల్, మాణిక్యాలరావు, లక్ష్మణరావు, రమాదేవి, సుధీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో హైనీ ఎడ్యుకేషనల్ సంస్థల ప్రెసిడెంట్ లింగం మోసెస్ , మరియు సంస్థ సెక్రటరీ విచ్చేసిన ముఖ్య అతిథులకు, విద్యార్థుల పట్ల ఎంతో ఉదారత చూపిన మైత్రి ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




## మచిలీపట్నం బస్‌స్టాండ్‌కు త్వరలో మహర్దశ

**రూపురేఖలు మార్చబోతున్నాం ఎంపీ వల్లభనేని బాలశౌరి**
**మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ.. అధికారులకు కీలక ఆదేశాలు**



మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

చారిత్రక మచిలీపట్నం (బందరు) కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్‌కు త్వరలోనే సరికొత్త రూపు రాబోతోంది. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక వసతులతో ఈ బస్‌స్టాండ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. శనివారం ఆయన బందరు బస్‌స్టాండ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడ ఉన్న పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ, బస్ స్టాండ్‌లో మౌలిక వసతుల మెరు గు దల, పారిశుధ్య నిర్వహణ, మరియు ప్రయాణికులకు అవసరమైన కనీస సౌకర్యాల కల్పన కోసం ఒక ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.అభివృద్ధికి ప్రత్యేక నిధులు బస్‌స్టాండ్ ఆధునీకరణకు అవసరమైన నిధుల కోసం ప్రత్యేక ప్రణాళికతో




ముందుకు వెళ్తు న్నట్లు ఎంపీ తెలిపారు.ఎంపీ నిధులు (MPLADS): బస్‌స్టాండ్‌లో అత్యవసర మౌలిక వసతుల కోసం ఎంపీ నిధులను కేటాయించనున్నారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత (CSR) నిధులు: ప్రముఖ సంస్థల సీఎస్ఆర్ నిధులను కూడా సమకూర్చుకుంటూ, బస్‌స్టాండ్‌ను అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, బస్టాం డ్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ఆధునిక వసతులను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు తక్షణమే రంగంలోకి దిగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు, ఆర్టీసీ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.బందరు బస్‌స్టాండ్‌ను స్వయంగా పరిశీలించిన ఎంపీ వల్లభనేని బాలశౌరి.పారిశుధ్యం, ప్రయాణికుల వసతులపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు ఆదేశం.ఎంపీ నిధులు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) నిధులతో మోడ్రన్ లుక్.ప్రయాణికులకు త్వరలోనే అందుబాటులోకి రానున్న అధునాతన సౌకర్యాలు. మీ అవసరానికి తగ్గట్టుగా ఇందులో ఏవైనా మార్పులు చేయాలన్నా లేదా మరికొన్ని వివరాలు చేర్చాలన్నా చెప్పండి, వెంటనే అప్‌డేట్ చేస్తాను.

## నిరుపేదకు అండగా మేమున్నాం సేవా సంస్థ : శ్రీనివాస్ వీణం

ప్రజాభూమి పెడన




పెడన పట్టణం 4వ వార్డు నివాసితురాలు చేనేత కార్మికురాలు మోతిక ఉషా నిత్యం కడు పేదరికం అనుభవిస్తూ ఇద్దరు ఆడ పిల్లలు కలిగిన ఆమెకు,భర్త తాగుడుకి బానిస మరియు ఎక్కడ ఉన్నారో తెలియని ఒంటరి మహిళగా రోజు వారి జీవనం,కడుదయనీయ స్థితిలో పెద్దపిల్ల ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చిన్న పిల్ల 5వ తరగతి చదువుతున్నారు తల్లి సంపాదనే కుటుంబానికి ఆదరణ వృత్తిరీత్యా స్క్రీన్ ప్రింటింగ్ పనికి వెళ్లి వస్తుండగా ఆమె ఎదురుగా వస్తున్న బైక్ తగిలి గాయపడగ, వైద్యులు ఆమెకు గుండె సంబంధిత సమస్య ఉందని నిర్ధారణ చేస్తూ,రెండు నెలలు విశ్రాంతి తీసుకోవాలని తెలపటం వెరసి తినటానికి లేని సమయంలో ట్రీట్ మెంట్ ఎలా అనే భయాందోళనలో ఉన్న కుటుంబానికి దయగల వారు మన సంస్థ గురించి తెలుపగా ఆమెకు తక్షణ సహాయ ఉపశమనం మేరకు 3000/- ల నగదు మరియు బియ్యం రెండు నెలల పచారీ సరుకులు వారి నివాసం వద్ద ఈ రోజున అందించి ఆమెకు మనో ధైర్యం తెలిపి పిల్లలకు జాగ్రత్తలు తెలపడం జరిగింది ఆకలిగా ఉన్న వారికి అన్నం పెట్టాలి, కడుపు నిండిన వారికి బిర్యానీ పెట్టిన రుచిం చదు అనే సిద్ధాంతంతో మా సంస్థ పలు సేవలు అందించడం పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలకు విధితమే....దాతృత్వం చాటుకునే సభ్యులు సహకారంతో ఇంతటి ప్రతిష్ఠాత్మక విశేష కార్యక్రమాలు అలుపెరగక చేయడం, మేమున్నాం సేవా సంస్థ ద్వార సమాజ శ్రేయస్సులో మేము భాగస్వామ్యులు కావడం మాకు అత్యంత గర్వకారణం అని సంతోషిస్తూ... ఈ సమాచారం తెలిసి ఇంకా ఆమెకు ఎవరన్న ఆపన్న హస్తం అందివ్వాలి అనుకుంటే మమ్మల్ని సంప్రదించిన లేదా మీకు తెలిసిన వారి ద్వార అయిన ఆమెకు సహాయం చేయగలరని మనవి చేస్తున్నాము ఈ కార్యక్రమానికి మేమున్నాం సేవా సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ శ్రీనివాస్ వీణం సభ్యులు పట్టిసపు పవన్ కళ్యాణ్, నల్ల సాయిబాబు వారి బంధువులు తదితరులు మిత్రులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## సింగల్ యూస్ ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**స్వచ్ఛ గ్రామాల కోసం ప్లాస్టిక్‌పై యుద్ధం**
**ధర్మవరప్పాడు స్వచ్ఛంద - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట , ప్రజాభూమి

సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని సింగల్ యూజ్ ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ లు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్‌గా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని శనివారం జగ్గయ్యపేట మండలం ధర్మవరపుపాడు తండా గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేల, నీరు, గాలి కలుషితమవు



తున్నాయని, భవిష్యత్ తరాల ఆరోగ్యంపై కూడా దుష్ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని గుడ్డ సంచులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచుల వినియోగాన్ని ఒక సామాజిక ఉద్యమంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, గ్రామాల పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని కోరారు. గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దే శంతో గ్రామస్తులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు.గ్రామ పంచా యతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బందికి ప్రజ లు సహకరించాలని అధికారులు సూచించారు. ఇంటి వద్దనే చెత్తను సక్రమంగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సీతామహాలక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి. అనిల్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, మండల అధికారులు, గ్రామాధికారులు, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





## వైజెఆర్ డిఎమ్ఎస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా వరల్డ్ యోగా డే

**ఆరోగ్యకరమైన జీవనానికి యోగా మార్గం నిపుణుల పిలుపు**

మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

స్థానిక వైజెఆర్ డిఎమ్ఎస్ (YJR DMS) ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 'యోగా ఫర్ హెల్దీ ఏజింగ్' (Yoga for Healthy Aging) అనే ముఖ్యమైన అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ యోగా గురువులు ఘంటసాల గురునాథ బాబు, ఘంటసాల మహాలక్ష్మి కుమారి, మరియు మంగళ చింతయ్య హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

**ఆంతరంగిక సమతుల్యతకు యోగా అత్యవసరం:** ఘంటసాల గురునాథ బాబుఈ సందర్భంగా యోగా గురువు ఘంటసాల గురునాథ బాబు ప్రసంగిస్తూ.. జీవితంలో ఎదురయ్యే రోజువారీ సవాళ్లు, ఒత్తిళ్ల మధ్య చెక్కుచెదరని ఆంతరంగిక ప్రశాంతతను ఎలా సాధించవచ్చో వివరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మానసిక సమతుల్యతను కాపాడుకోవడానికి యోగా ఒక అద్భుతమైన సాధనంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

**వ్యక్తిత్వ వికాసానికి యోగా సాధన:** ఘంటసాల మహాలక్ష్మి కుమారిమరొక అతిథి ఘంటసాల మహాలక్ష్మి కుమారి మాట్లాడుతూ.. నిరంతర యోగా సాధన మనిషిలో ప్రగాఢ పరివర్తనను తీసుకు వస్తుందని తెలిపారు. దివ్యమైన శాంతిని అనుభూతి చెందుతూ, సమాజంలో మనల్ని మనం ఒక మెరుగైన వ్యక్తిగా తీర్చిదిద్దుకోవడానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు.

**ధ్యానంతోనే ప్రగాఢ శాంతి:** మంగళ చింతయ్యయోగా గురువు మంగళ చింతయ్య మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు శాస్త్రీయమైన ఆధ్యాత్మిక బోధనలతో పాటు, మనస్సును ప్రగాఢ శాంతి వైపు నడిపించే నిర్దేశిత ధ్యాన ప్రక్రియలను కలిగి ఉంటాయని తెలిపారు. నిత్యం యోగా సాధన చేయడం వల్ల శారీరక, మానసిక రుగ్మతలు దూరమై సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఘనంగా నిర్వహించిన కళాశాల యాజమాన్యంకళాశాల మేనేజ్మెంట్ మెంబర్ వీరమాచినేని కిరణ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.టి. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. నాగజ్యోతి, హ్యూమానిటీస్ అండ్ సైన్స్ (Humanities and Sciences) విభాగాధిపతి డా.అబ్దు ల్ నబి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులను యోగా వైపు ప్రోత్సహించారు. వివిధ విభాగాల అధిప తులు, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని యోగా సనాలు వేశారు.

## కానూరులో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'

**పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**




మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

మండల పరిధిలోని కానూరు గ్రామంలో మూడో శనివారం పురస్కరించుకుని 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పాఠశాల ఆవరణలో పారిశుధ్య పనులుకార్యక్రమంలో భాగంగా పెద కానూరు అంగన్‌వాడీ కేంద్రం, మం డల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలను గోపు సత్యనారాయణ స్వయంగా అంగన్‌వాడీ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులతో కలిసి శుభ్రం చేశారు. పరిసరాల పరిశుభ్రతపై అక్కడి వారికి అవగాహన కల్పించారు.

**ప్లాస్టిక్ రహిత సమాజం:** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు.

**వ్యక్తిగత బాధ్యత:** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్‌ను దూరం పెట్టినప్పుడే 'స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్' సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

**చెత్త వర్గీకరణ:** ప్రతి ఇల్లు, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలుఅనంతరం స్వర్ణ గ్రామ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ కేక్ కట్ చేసి, మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు."పేదల పాలిటి పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి అయిన మంత్రి కొల్లు రవీంద్ర ప్రజా జీవితంలో అష్టఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలి.గోపు సత్యనారాయణ, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిపాల్గొన్న ప్రముఖులు:ఈ పారి శుధ్య మరియు జన్మదిన వేడుకల కార్యక్రమంలో పంచా యతీ కార్యదర్శి వరప్రసాద్, గోపు వెంకటర మణ, మోపిదేవి కృష్ణమూర్తి, ఆముదలపల్లి వెంకటేశ్వరావు, పట్టపు అబ్బులు, గణపబత్తుల నాగపాము, గణపబత్తుల యేసురాజు, స్వర్ణ గ్రామ సిబ్బంది, ఏఎన్ఎం (ANM), హెల్త్ సిబ్బంది, అంగన్ వాడీ కార్యకర్తలు, బుక్ కీపర్స్, గోకపై విజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ బోట్ల రాజేష్ పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం 21, జూన్ 2026


## రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, కమీషన్ సభ్యులు కాకి లక్ష్మీ, గొర్లె సునీతలను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశమందిరంలో శనివారం జిల్లా పర్యటనకు రెండు రోజులు భాగంగా చివరిరోజు జిల్లా అధికార్లుతో జిల్లా సమీక్షా సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి, కమీషన్ సభ్యులు కాకి లక్ష్మీ, గొర్లె సునీత లను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పుష్పగుచ్ఛాలను అందజేశారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జిల్లాజాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా అటవీశాఖ అధికారి పి.వి.సంధీప్ రెడ్డి, ఐటిడిఏ పీవో కె.రాములు నాయక్ లు పుష్పగుచ్ఛాలను, పూల మొక్కలను అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి డిఆర్వో ఎల్.దేవకీ దేవి, జెడ్పీ సిఈవో పి.జగదాంబ, ఆర్డీవో కె.లక్ష్మీప్రసన్న, వివిధ శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ సేవలు ప్రజలకు ఆదర్శం

-కె. రమేష్ కుమార్




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

రెవెన్యూ శాఖ ప్రజలకు అహర్నిశలు సేవలందిస్తూ అన్ని శాఖలకు తల్లివంటిదని ఏ.పి. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు కె. రమేష్ కుమార్ అన్నారు.శనివారం ఏలూరు రెవెన్యూ భవనంలో నిర్వహించిన "రెవెన్యూ డే" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.1786 జూన్ 20న రెవెన్యూ బోర్డు ఏర్పాటైందని, అసోసియేషన్ కృషితో ప్రతి సంవత్సరం జూన్ 20ను "రెవెన్యూ డే"గా జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రెవెన్యూ శాఖ గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయడంతో పాటు ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని చెప్పారు.కార్యక్రమంలో రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఏ. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు పునరంకితం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు, రెవెన్యూ ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్థానికుల బెదిరింపులతో యాజమాన్యం ఆందోళన



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలోని కొమడవోలు గ్రామ పరిధిలో ఉన్న హమాలీ కాలనీలో హిందూ ఎయిడెడ్ పాఠశాలకు చెందిన ఆవరణ స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని పాఠశాల యాజమాన్యం ఆరోపించింది.ఈ మేరకు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాఠశాల ప్రతినిధులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.పాఠశాలకు చెందిన జేసుదాస్ మాట్లాడుతూ,గత 40 సంవత్సరాలుగా ఈ విద్యాసంస్థ అదే ప్రాంతంలో కొనసాగుతోందని తెలిపారు.పాఠశాల ముందు ఉన్న ఖాళీ స్థలాన్ని శుభ్రపరచి, గోడ నిర్మాణం చేపట్టేందుకు కొన్ని ట్రక్కుల మట్టిని తెప్పించి స్థలాన్ని చదును చేయించినట్లు చెప్పారు.అయితే దీనిని కొందరు వ్యక్తులు తప్పుగా అర్థం చేసుకుని, ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ తమను బెదిరిస్తున్నారని ఆరోపించారు.పాఠశాల ఎదురుగా ఉన్న చెట్టు వద్ద దేవతా విగ్రహాలు ఉన్నాయని, భక్తులు ప్రదక్షిణలు చేసేందుకు అవసరమైన స్థలం మాత్రమే దేవాలయానికి సంబంధించినదని, మిగిలిన స్థలం మొత్తం పాఠశాల యాజమాన్యానికి చెందినదేనని ఆయన స్పష్టం చేశారు. పాఠశాల చుట్టూ రక్షణ గోడ నిర్మించేందుకు ప్రయత్నించగా, స్థానిక కార్పొరేటర్ భర్త వచ్చి తమపై దౌర్జన్యంగా ప్రవర్తించారని ఆరోపించారు.ఈ స్థలానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.పాఠశాల కరస్పాండెంట్ వి.కె.ఆర్. కుమారి మాట్లాడుతూ, కొందరు ప్రభావశీలులు, స్థానిక పెద్దలు ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. శనివారం కొంతమంది వ్యక్తులు పాఠశాల ఆవరణలో టెంట్ ఏర్పాటు చేసి గోడ నిర్మాణానికి సంబంధించిన పూజలు కూడా నిర్వహించారని చెప్పారు.అయితే విలేకరులు సంఘటనా స్థలానికి చేరుకున్న వెంటనే వారు టెంట్ తొలగించి అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు.ఈ వ్యవహారంపై అధికారులు వెంటనే స్పందించి,స్థల యాజమాన్యంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని పాఠశాల యాజమాన్యం కోరింది.విద్యాసంస్థల ఆస్తులను పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆరోగ్య భద్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

### స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్రలో ప్రజల భాగస్వామ్యం అవసరం: మంత్రి పార్థసారధి

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెంలో శనివారం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సంజీవని కార్యక్రమం ద్వారా గ్రామాల్లోనే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుద్ధ్యం, ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆగిరిపల్లి మండలాన్ని సంపూర్ణ పారిశుద్ధ్య మండలంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఏలూరు ఫుడ్ డెలివరీ బాయ్ జాతీయస్థాయి బాడీబిల్డర్

### ఏలూరుకు గర్వకారణమైన "బ్రూస్ లీ" భాను ప్రకాష్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఒకటే పని చేయడానికి, ఒకేలా బ్రతకడానికి ఇంత పెద్ద బ్రతుకు ఎందుకు?" అనే పెద్ది సినిమా డైలాగ్‌ను నిజం చేస్తూ ఏలూరుకు చెందిన యువకుడు భాను ప్రకాష్ (బ్రూస్ లీ) తన ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాడు. జీవనోపాధి కోసం ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తూనే బాడీబిల్డింగ్‌లో అద్భుత విజయాలు సాధిస్తున్నాడు.ఏలూరు బాడీబిల్డింగ్ చరిత్రలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు.ఇటీవల పంజాబ్‌లో (ఐబీపీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఫెడరేషన్ కప్ పోటీల్లో 60 కిలోల విభాగంలో పాల్గొని దేశంలోని వివిధ రాష్ట్రాల క్రీడాకారులతో పోటీ పడ్డాడు.ఆంధ్రప్రదేశ్ తరపున కాంస్య పతకం (3వ స్థానం) సాధించి రాష్ట్రానికి, ఏలూరుకు గర్వకారణంగా నిలిచాడు. ఈ విజయంతో 2026 నవంబర్‌లో థాయిలాండ్‌లో జరిగే ఆసియా స్థాయి బాడీబిల్డింగ్ పోటీలకు అర్హత సాధించాడు.జాతీయ సీనియర్ స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో 1 బంగారు పతకం, 1 రజత పతకం, రాష్ట్ర స్థాయి పోటీల్లో 7 సార్లు బంగారు పతకాలు సాధించాడు. మిస్టర్ వరల్డ్ ఆకుల రాజా నరేంద్ర మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతున్న భాను ప్రకాష్, "పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా ఆత్మవిశ్వాసం,



పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చు" అనే తన గురువు మాటలను ఆచరణలో చూపిస్తున్నాడు.తదుపరి లక్ష్యం 2026 నవంబర్‌లో థాయిలాండ్‌లో జరిగే ఆసియా స్థాయి పోటీల్లో భారతదేశం తరఫున పాల్గొని పతకం సాధించడమే తన లక్ష్యమని భాను ప్రకాష్ వెల్లడించాడు.

ప్రభుత్వ సహకారం కోరుతూ...

తన ప్రతిభను ప్రభుత్వం, క్రీడా ప్రోత్సాహకులు గుర్తించి ఆర్థికంగా సహకరిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి పేరు తీసుకు వస్తానని పేర్కొన్నాడు.ఇప్పటి వరకు తనకు సహకరించిన గురువులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులందరికీ భాను ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశాడు.పట్టుదల ఉంటే సాధారణ ఉద్యోగం చేస్తూనే అసాధారణ విజయాలు సాధించవచ్చని నిరూపించిన ఏలూరు యువకుడు భాను ప్రకాష్.

# ఐక్య పోరాటాల ద్వారానే విశ్వబ్రాహ్మణుల హక్కుల సాధన

- దేవాలయ రూపశిల్పులకు దేవాలయ కమిటీల్లో స్థానం కల్పించాలి.
- విశ్వబ్రాహ్మణులను సూక్ష్మ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రత్యేక కార్యాచరణ ప్రకటించాలి.
- "ఆదరణ కాదు - ఆధునిక టెక్నాలజీ అందించాలి"
- ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ అప్పల భక్తుల శివకేశవరావు (శివశ్రీ).

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

విశ్వబ్రాహ్మణుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధనకు ఐక్య పోరాటమే ఏకైక మార్గమని ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ అప్పల భక్తుల శివకేశవరావు (శివశ్రీ) పిలుపునిచ్చారు. ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి విశ్వబ్రాహ్మణ సంఘ ప్రతినిధుల సమావేశం ఉంగుటూరు గ్రామపంచాయతీ కమ్యూనిటీ హాల్‌లో మండల అధ్యక్షులు అనుపోజు వీరవెంకట బ్రహ్మం అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా శివశ్రీ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేవతా విగ్రహాలకు రూపకల్పన చేసి, ఆలయ సంస్కృతికి పునాదులు వేసిన విశ్వబ్రాహ్మణులకు దేవాలయ పాలక మండళ్లలో కనీస ప్రాతినిధ్యం లేకపోవడం విచారకరమన్నారు. ఆలయ నిర్మాణాలు, శిల్పకళ, ఆభరణాలు, లోహ ఉత్పత్తులు, చెక్క పనులు వంటి అనేక రంగాల్లో విశ్వబ్రాహ్మణుల సేవలు అపారమైనవని, అయినప్పటికీ వారికి తగిన గుర్తింపు, గౌరవం, అవకాశాలు దక్కడం లేదని పేర్కొన్నారు.భారతదేశపు కళా వైభవాన్ని ప్రపంచానికి చాటిన శిల్పుల వారసులైన విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం అభివృద్ధి ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. "ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తలు రావాలి" అని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఏ వస్తువునైనా తయారు చేయగల నైపుణ్యం, సృజనాత్మకత కలిగిన విశ్వబ్రాహ్మణులను సూక్ష్మ, చిన్నతరహా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రత్యేక ప్రణాళిక ఇప్పటివరకు కనిపించడం లేదన్నారు. పంచవృత్తుల వారికి పాత పనిముట్లు పంపిణీ చేయడం ద్వారా అభ్యున్నతి సాధ్యం కాదని,




అంతరించిపోతున్న సాంప్రదాయ వృత్తులను ఆధునిక సాంకేతికతతో అనుసంధానించి మార్కెట్‌కు అనుగుణమైన ఉత్పత్తిదారులుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక "విశ్వబ్రాహ్మణ పారిశ్రామిక అభివృద్ధి పాలసీ" ప్రకటించి, ఆధునిక యంత్రాలు, సాంకేతిక శిక్షణ, క్లస్టర్ పార్కులు, మార్కెటింగ్ సదుపాయాలు, సబ్సిడీ రుణాలు కల్పించాలని కోరారు."ఆదరణ కాదు - ఆధునిక టెక్నాలజీ అందించాలి", "పనిముట్లు కాదు - పనికల్పించాలి" అనే నినాదాలతో విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని శివశ్రీ స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు విశ్వబ్రాహ్మణులను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అభివృద్ధి భాగస్వాములుగా గుర్తించాలని కోరారు. సమాజ పురోగతి, హక్కుల సాధన, రాజకీయ ప్రాతినిధ్యం కోసం జిల్లాలోని విశ్వబ్రాహ్మణులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ పెసరగంటి త్రిమూర్తులు మాట్లాడుతూ, ఏలూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ నిర్మాణంలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. త్వరలో జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహించి పూర్తి స్థాయి జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు.మరో జిల్లా కన్వీనర్ లక్కోజు రాజగోపాలాచారి (గోపి) మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా విశ్వబ్రాహ్మణులందరూ ఒకే వేదికపైకి వచ్చి సంఘటిత శక్తిని ప్రదర్శించాలని కోరారు.ఉంగుటూరు మండల అధ్యక్షులు అనుపోజు వీరవెంకట బ్రహ్మం మాట్లాడుతూ జిల్లా సంఘ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని, జిల్లా నాయకత్వం చేపట్టే ప్రతి కార్యక్రమంలో భాగస్వాములమవుతామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కో-కన్వీనర్లు జి. రాజారావు, కొత్తల శివకుమార్, నిడమర్రు, ఉంగుటూరు, భీమడోలు మండలాల నాయకులు, ప్రతినిధులు, విశ్వబ్రాహ్మణ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనులకు రాజ్యాంగ ఫలాలు అందేలా చూడాలి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.

గిరిజనులకు రాజ్యాంగ పరమైన హక్కులు, సంక్షేమ పథకాలు ప్రయోజనాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన ఏలూరు కలెక్టరేటు గోదావరి సమావేశమందిరంలో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి పాల్గొని గిరిజన సమస్యలు, సంక్షేమ పథకాల అమలుపై, ఆయా శాఖల్లో రోస్టర్ ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, ఎస్టీ బ్యాక్ లాగ్ ఖాళీలు భర్తీ, తదితర అంశాలుపై అధికారులతో సమీక్షించారు. అనంతరం గిరిజనులు నుంచి ఆయా సమస్యలు పరిష్కారంకోసం వినతులను ఆయన స్వీకరించారు.సమావేశంలో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, ఎస్టీ కమీషన్ సభ్యులు కాకి లక్ష్మీ, గొర్లె సునీత, జిల్లా జాయింటు కలెక్టరు డా.ఎం.జె. అభిషేక్ గౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా జిల్లాలో పర్యటించి గిరిజనులనుంచి వినతులు స్వీకరించినట్లు పేర్కొంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. జిల్లాలోని 18 ఎస్టీ విద్యాసంస్థల్లో రూ. 1.47 కోట్లతో 196 టాయిలెట్స్ ను మంజూరు చేసిన జిల్లా కలెక్టరు వారిని ఆయన అభినందించారు. ఈ పనులన్నింటిని నెలలోపు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో గిరిజనులకు అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు తీరును ఆయన సమీక్షిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన సమస్యలు పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ గిరిజన సమస్యలు పరిష్కారంకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో గిరిజన సమస్యలు పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. పి.జి.ఆర్.ఎస్. లో వినతులను సత్వరం పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం లేని గిరిజన ప్రాంతంలోని రెండు మండలాల్లో



మూడు గ్రామాలకు సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించామని అన్నారు. గిరిజన ప్రాంతంలో విద్యార్హతలు తక్కువగా ఉన్న యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి వారికి ఉపాధి కల్పించేందుకు తగు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. సర్వేమేరకు పశుపెంపకానికి రుణాలు కోరిన గిరిజనులకు ఈ ఆర్థిక సంవత్సరంలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పిన విధంగా ఒక కుటుంబంలో ఒకరికి తప్పనిసరిగా ఉపాధి కల్పించేందకు ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం ప్రాజెక్ట్ ఆర్ అండ్ ఆర్ కు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వాటిని విచారణ చేసి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతంలోని 5 మండలాల్లో ఉపాధిహామీ కింద రూ. 30 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కమీషన్ జిల్లా పర్యటన సందర్భంగా వారి దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఎస్టీ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ కట్టా సాంబయ్య , ఐటిడిఏ పివో కె.రాములు నాయక్, డిఎఫ్ఓ పి.వి.సందీప్ రెడ్డి, ఇన్ చార్జి డిఆర్ఓ ఎల్. దేవకీదేవి, జెడ్పి సిఇఓ పి.జగదాంబ, డిపివో జి జి.మల్లిఖార్జునరావు, ఆర్ డిఓ కె.లక్ష్మీప్రసన్న, జిల్లా వ్యవసాయశాఖ అధికారి యస్.కె.హబీబ్ భాషా, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ కె.ఎం. అంబేద్కర్, వివిధ శాఖలు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు.

### అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ టెలి కాన్ఫరెన్స్.

ప్రజా భూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లాలో నేడు అన్ని స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులతో జేసీ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లాలో 4. 2 లక్షల మంది తమ పేర్లను ఆన్లైన్ లో నమోదు చేసుకున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర పోర్టల్ లో 1.5 కోట్ల మంది ప్రజలు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, యోగాంధ్ర కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.



ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమం ఏలూరులోని ఇండోర్ స్టేడియం లో ఉదయ. 6. 30 ని.లకు ప్రారంభమవుతుందని, 3 వేల మందితో పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. అదేసమయానికి జిల్లాలోని స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాలలో కూడా యోగ కార్యక్రమాలు ప్రారంభం కావాలన్నారు. అందుకు సంబంధించి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా పరిషత్ సీఈఓ, స్వర్ణ గ్రామ/వార్డ్ సచివాలయాల జిల్లా అధికారిని జేసీ ఆదేశించారు. కార్యక్రమం పూర్తి ఐన అనంతరం నిర్వహించిన ప్రదేశం, పాల్గొన ప్రజల సంఖ్య, తదితర వివరాలతో ఫోటోలు, వీడియోలను యోగాంధ్ర వెబ్సైటు లో అప్లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో యోగాంధ్ర థీమ్‌తో ముద్రించిన ఫ్లెక్స్ లను వినియోగించాలన్నారు. ఇంచార్జ్ డిఆర్ఓ దేవకీదేవి, సబ్ కలెక్టర్ బి. వినూత్న, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, ఆర్డీఓ లు లక్ష్మి ప్రసన్న, రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ డి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరు జిల్లా ఎస్పీ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

అధికారిక పర్యటనలో భాగంగా ఏలూరు విచ్చేసిన రాష్ట్ర హై కోర్ట్ జడ్జ్, ఏలూరు జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్ జస్టిస్ డి. రమేష్ ను జిల్లా జడ్జ్ ఎస్. శ్రీదేవి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు మర్యాద పూర్వకంగా కలిశారు.



శనివారం ఏలూరులోని రెవిన్యూ అతిథి గృహానికి విచ్చే సిన రాష్ట్ర హై కోర్ట్ జడ్జ్ జస్టిస్ డి. రమేష్ కు జిల్లా జడ్జ్ ఎస్. శ్రీదేవి, జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు పూలమొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## నేడు శ్రీ దనకొండాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమ గోదావరి జిల్లా ఎలమంచిలి మండలం మేడపాడు సమీపంలోని వరి పొలాలలో వేంచేసియున్న శ్రీ ధనకొండలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు జరుగుతుంది. మేడపాడు, అడవి పాలెం, కొంతేరు, గగ్గిపర్రు గ్రామాల ప్రజలు గ్రామాలలో కోర్కెలు తీర్చే ఇలవేలుపుగా కొలుస్తున్నారు. సందర్భంగా ఉదయం 11 గంటల నుంచి అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు జాతర నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించేందుకు పై గ్రామాల ప్రజలందరూ రావాలని జాతర సంఘ ప్రతినిధులు కోరారు.



## అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్‌కు భారీగా తరలి వెళ్లిన వాహనాలు

**ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ యోజన కార్యక్రమం అంగరంగ వైభవంగా ప్రారంభించడం కోసం పోలవరం శాసనసభ్యులు సొంత మండలం అయిన జీలుగుమిల్లి నుండి పదుల సంఖ్యలో వాహనాలు బుట్టాయి గూడెం తరలి వెళ్లాయి. శనివారం మధ్యాహ్నం బుట్టాయ గూడెం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో అన్నదాత సుఖీ భవ - పీఎం కిసాన్ (రైతన్న మీకోసం). 2026-27 లో మొదటి విడత పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమానికి టీ నర్సాపురం మండలం నుండి జీలుగుమిల్లి మండలం నుండి లబ్ధిదారులు తరలి వెళ్లారు.

# రూ. కోట్ల పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

గత వైసిపి ఐదేళ్ల పాలన విధ్వంసం వైపు సాగితే నేడు కూటమి ప్రభుత్వంలో వికాసం వైపు పరుగులు పెడుతున్నామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లు పట్టణంలో కోట్లాది రూపాయలతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కూటమి నాయకులతో కలిసి ఆయన పరిశీలించి సమంత అధికారులు, ఏజెన్సీల్తో సమీక్ష చేశారు. ఆయా పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రధానంగా రూ మూడు కోట్ల రూపాయల గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణ్ మండపం, ముస్లిం షాది ఖానా, 27వ వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్, లజపతిరాయ పేటలో పార్కు, సమతా మహిళా సంఘ భవనం, టిడ్కో గృహాల నిర్మాణ పనులు, వంతెన బస్సు షెల్టర్, వంద పడకల ప్రభుత్వాసుపత్రి, కోడి రామకృష్ణ విగ్రహ పనులు, ఎన్టీఆర్ కళాక్షేత్రం, నారా చంద్రబాబు నాయుడు పార్కు, డాక్టర్ అబ్దుల్ కలాం పార్కు, మంచినీటి చెరువు



అభివృద్ధి పనులు, మూడో వార్డులో ఫిషర్ మెన్ కమ్యూనిటీ హాల్ తదితర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ పాలకొల్లులో కొట్లాది రూపాయలతో పెద్ద ఎత్తున జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు నిర్దేశిత గడువును లక్ష్యంగా పెట్టుకొని పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించామని తెలిపారు. గత టిడిపి ప్రభుత్వంలో పెద్ద ఎత్తున పాలకొల్లు నియోజకవర్గంలో పాటు పాలకొల్లు పట్టణంలోనూ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆయా పనులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో విధ్వంసానికి గురయ్యాయి అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం రాగానే ఆయా పనులను గాడిలోపెట్టి పూర్తిచేసేలా దృష్టి సారించినట్లు మంత్రి నిమ్మల తెలిపారు. టిడ్కో గృహాలకు సంబంధించి గత టిడిపి ప్రభుత్వంలో 70 శాతం నుంచి 100శాతం వరకు పూర్తి చేసామన్నారు. మేం పూర్తిచేసిన ఇళ్లకే రంగులు వేసి లబ్ధిదారులకు ఇచ్చారే గాని 30 నుంచి 10 శాతం పూర్తి కావాల్సిన ఇళ్లకు రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. పేదలు మహిళల ఇళ్ల ను బ్యాంకులో తాకట్టు పెట్టి 120 కోట్ల రూపాయలను జగన్ ప్రభుత్వ ఖాతాలోకి మళ్లించి ఇళ్ల నిర్మాణాలను గాలికి వదిలేసాడు అన్నారు. ప్రతి లబ్ధిదారుపై 3.60 లక్షల అప్పులు నెత్తిన పెట్టి వెళ్ళిపోయాడు అన్నారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మిగిలిన శాతం గృహాలను పూర్తి చేసి ఇచ్చేలా దృష్టి పెట్టమని అందులో భాగంగా ఇటీవల 2000కు పైగా గృహాలను లబ్ధిదారులకు అప్పగించామని, మిగిలినవి వచ్చే జూలై నాటికి ఇచ్చేందుకు పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. గృహాలను నిర్మించడమే కాకుండా కార్పొరేట్ స్థాయిలో అన్ని మౌలిక సౌకర్యాలను కల్పిస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని వంద పడకల ప్రభుత్వాసుపత్రిని కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులకు దీటుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మంత్రితో కూటమి నాయకులు పాల్గొన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నీట్ రీ ఎగ్జామ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా వివరించిన కలెక్టర్

**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాలో నీట్ రీ ఎగ్జామ్ కి అన్ని ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ కి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలియజేసారు. నీట్ రీ ఎగ్జామ్ పై రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో శనివారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ సాయిప్రసాద్ మాట్లాడుతూ నీట్ రీ ఎగ్జామ్ ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షకు సంబందించిన ఓఎంఆర్ షీట్లు జిల్లాకు వచ్చిన దగ్గర నుండి పరీక్ష అనంతరం తిరిగి పంపించే వరకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ నీట్ రీ ఎగ్జామ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని, పరీక్షా పత్రాలను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే ప్రదేశంలో, పరీక్షా పత్రాలను కేంద్రాలకు తరలించే సమయంలో సిఏపిఎఫ్ సిబ్బందితో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలియజేసారు.

## దెందులూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.. శ్రమదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతమనేని

**ప్రజాభూమి - ఏలూరు**

పరిశుభ్రమైన గ్రామాలే అభివృద్ధికి పునాదులని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం దెందులూరు జాతీయ రహదారి పరిసరాలు, ఏలూరు రూరల్ మండలం మల్కాపురం గ్రామంలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శ్రమదానం చేశారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. గ్రామాల్లో బహిరంగంగా చెత్త వేయడాన్ని నిరోధించి, స్వచ్ఛమైన వాతావరణం కల్పించేందుకు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్




**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**

డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఏలూరు వారి ఆదేశాల మేరకు, ఈ రోజు పాలకొల్లు పట్టణంలో గౌతమి డిగ్రీ కళాశాలలో నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాలు, మద్యం దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, చట్టపరమైన శిక్షలు, సామాజిక దుష్ప్రభావాల గురించి వివరించారు. ముఖ్యంగా ఎన్ డి పి ఎస్ చట్టం కింద నేరాలకు విధించే కఠిన శిక్షలనుతెలియజేశారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి ప్రభావం వల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని సూచించారు. అలాగే అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పాలకొల్లు ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయా నికి సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరించాలని అధికారులు సూచించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది మరియు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని పాలకొల్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియజేశారు.

## ఏఐటీయూసీ కార్మిక సంఘం ధర్నా

**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**



కార్మికుల సమస్యలు పరిష్కారం కొరకు ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు మున్సిపల్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఐటీయుసీ నాయకులు నెక్కంటి సుబ్బారావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ ధనాల శ్రీనివాసరావు, ఆకుల అప్పారావు, అల్లం దుర్గారావు, రౌతు రాము, ఆకుల రమణ, పొట్నూరి హరిబాబు, దనాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రక్షణకు రైతు సంఘం పోరాటం అభినందనీయం: ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి



**ప్రజాభూమి - ఏలూరు**

రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి అన్నారు. జులై 3న నిర్వహించే "హలో రైతన్న - ఛలో ఏలూరు" రైతు ర్యాలీ, బహిరంగ సభ కరపత్రాలను ఏలూరులో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జులై 3, 4, 5 తేదీల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం నిర్వహించే ర్యాలీ, సభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. వ్యవసాయం ప్రస్తుతం సంక్షోభంలో ఉందని, పెరిగిన సాగు ఖర్చులు, ఎరువులు, ఆక్వా ఫీడ్ ధరలు రైతులపై భారం మోపుతున్నాయని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో వెంటనే అసైన్మెంట్ కమిటీల ఏర్పాటు చేయాలి: దళిత సేన



**ప్రజాభూమి - ఏలూరు**

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అసైన్మెంట్ కమిటీలను తక్షణమే ఏర్పాటుచేసి, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలు సాగుచేస్తున్న భూములకు అసైన్డ్ పట్టాలు మంజూరు చేయాలని దళితసేన విజ్ఞప్తి చేసింది. ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జ్ రెవెన్యూ అధికారి దేవక దేవిని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు చీలి మోహనరావు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు దిరిసిపాం కృష్ణమూర్తి, ఏలూరు జిల్లా ఇన్‌చార్జ్ గుంటూరు నవీన్ కుమార్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పేదలు ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న గయ్యాలి భూములు, బండిదారి భూములు, పోరంబోకుభూములు, గొట్ట పోరంబోకుభూములు, సామాజిక అటవీ భూములకు అసైన్డ్ పట్టాలు మంజూరు చేసి వారికి భూమిపై శాశ్వత హక్కులు కల్పించాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు పంపే వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా అందజేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఇన్‌చార్జ్ డీఆర్వో దేవక దేవి, ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

## కారుమూరి సునీల్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం: కామిరెడ్డి నాని

**ప్రజాభూమి - ఏలూరు**

ఏలూరు పార్లమెంట్ ఇన్‌చార్జి కారుమూరి సునీల్‌ను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కామిరెడ్డి నాని విమర్శించారు. కారుమూరి సునీల్ అరెస్టును ఖండిస్తూ జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కామిరెడ్డి నాని మాట్లాడుతూ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే కారుమూరి సునీల్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకులను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వ్యవహరించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉందని, ఆ హక్కులను అణచివేసే విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.




ప్రజల తరఫున ప్రశ్నించే నాయకులను భయపెట్టేందుకు ఇటువంటి అరెస్టులు చేస్తున్నారని ఆరోపించిన ఆయన, కారుమూరి సునీల్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులు మానుకుని ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. జిల్లా యువజన విభాగం తరఫున కారుమూరి సునీల్‌కు పూర్తి మద్దతు ఉంటుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొని అరెస్టును తీవ్రంగా ఖండించారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ఏలూరులో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'

**ప్రజాభూమి - ఏలూరు**

రాష్ట్రాన్ని చెత్త రహితంగా, ప్లాస్టిక్ రహితంగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. శనివారం ఏలూరులోని 24వ డివిజన్ అమరావతి సర్కిల్, న్యూ అశోక్‌నగర్, శాతవాహన నగర్ ప్రాంతాల్లో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టి వీధులను శుభ్రం చేశారు. అనంతరం మొక్కలు నాటి, ప్రజలతో కలిసి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాదని పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు. నగర అభివృద్ధికి ప్రతి



ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో మంత్రి పార్థసారథి ఆకస్మిక తనిఖీ

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్ర నిర్వహణ, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, విద్యా బోధన విధానాన్ని పరిశీలించి పిల్లలతో మాట్లాడి వారి యోగక్షేమాలు



తెలుసుకున్నారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించి పండ్లు, వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, వర్కర్లకు పదోన్నతులు, పదవీ విరమణ అనంతర ఆర్థిక భరోసా, స్మార్ట్‌ఫోన్ల ద్వారా సేవల పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూజివీడుకు భారీగా తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను ప్రజలకు వివరించేందుకు శనివారం నూజివీడులో నిర్వహించిన బైక్ ర్యాలీ, బహిరంగ సభ, అన్నదాత సుఖీభవ కార్యక్రమానికి ఆగిరిపల్లి మండలం నుంచి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. తెదేపా మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పామర్తి నరసింహారావు, ఆరేపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## విద్యుత్ లైన్మెన్ నిర్లక్ష్యంతో ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి

ప్రజాభూమి ప్రతినిధి - పెదపాడు

రోజువారి పనులతో జీవనం సాగిస్తున్న ఏలూరు జిల్లా పెదపాడు మండలం కల పర్రు గ్రామానికి చెందిన మాను రాజు సూరిబాబు 48 సం" ప్రైవేటు ఎలక్ట్రీషియన్ అకాల మరణం పొందాడు. ఏలూరు జిల్లా పెదపాడు మండలం అప్పన్నవీడు గ్రామంలో గల ప్రభుత్వ లైన్మెన్ వద్ద చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం దిక్కులేని స్థితిలో రోదిస్తోంది. స్థానికులు బంధువులు కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం అప్పన వీడు ఏలూరు ప్రధాన రహదారి వద్ద ఒక గృహ వినియోగదారుడు విద్యుత్ రావడంలేదని సదరు గ్రామ విద్యుత్ లైన్మెన్ కు తెలియజేయగా ఆ లైన్మెన్ మృతుడు సూరిబాబు తో మరమ్మత్తులు చేయిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ స్తంభం పైనుంచి కింద పడిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. మృతుడు కిందపడంగానే తలకు బలమైన గాయం అయ్యి తీవ్ర రక్తస్రావ్యంతో కొట్టుమిట్టాడుతుండగా చికిత్స నిమిత్తం గ్రామంలో ఉన్న ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లిన అనంతరం మెరుగైన వైద్యునిమిత్వం ఏలూరు ఆంధ్ర ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 3:00 గంటలకు మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. అప్పటిదాకా చుట్టుపక్కల గ్రామాల్లో కొన్ని సంవత్సరాల నుంచి ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి వ్యక్తి మరణ వార్త వినగానే తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యారు. ప్రభుత్వం నుంచి వేలాది రూపాయలు జీతాల రూపంలో పొందుతూ కనీసం విద్యుత్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేయలేని వారికి అధికారికంగా పదవులు కట్టబెడితే ఇటువంటి ప్రమాదాలు జరగక ఇంకేం అవుతాయని స్థానిక ప్రైవేటు ఎలక్ట్రీషియన్లు తీవ్ర విమర్శలు గుప్పేస్తున్నారు. విద్యుత్ శాఖలో లైన్మెన్ పదవి పొంది కనీసం స్తంభం ఎక్కి మరమ్మత్తులు చేయలేని పరిస్థితుల్లో ఉన్న వారికి లైన్మెన్ పదవి అవసరమా అని స్థానికులు తీవ్ర విమర్శలు పెట్టిస్తున్నారు. ప్రభుత్వ లైన్మెన్ చెప్పిన పనులు చేసుకుని రోజువారి జీవనం సాగిస్తున్న కుటుంబం నేడు ఇంటికి పెద్ద దిక్కులు కోల్పోయి తీవ్రంగా రోదిస్తోంది. మృతుడు సూరిబాబుకు భార్య ఒక కుమార్తె కుమారులు ఉన్నారు. రోజువారి పనులు నిమిత్తం బయటకి వెళ్ళిన మనిషి ఇంటికి విగత జీవుడుగా పడి ఉండి తిరిగి వచ్చిన క్రమం చూస్తే కలపర్రు గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి. మృతుడికి కనీస న్యాయం ప్రభుత్వం నుంచి అందు తుందా అని ఎదురుచూడటం తప్ప ఆ కుటుంబం చేయలేని దీనస్థితిలో ఉంది. సదరు విషయంపై పెదపాడు ఎస్సై ఆర్ శీనుని వివరణ కోరగా అప్పనవిడు గ్రామం లో ప్రైవేట్ ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్న



మానురాజు సూరిబాబు విద్యుత్ సంబంధమైన నుంచి ఆకస్మాత్తుగా పడిపోగా వైద్యం నిమిత్తం ఏలూరు ఆసుపత్రిలో తరలించగా తెల్లవారుజామున 3:00 గంటల సమయంలో సూరిబాబు మృతి చెందిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెల్లడించారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం 21 జూన్ 2026


## సింగనమల ఎమ్మెల్యే కు వినతిపత్రం సమర్పించిన భారతీయ జనతా పార్టీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసులు రెడ్డి



ప్రజాభూమి, పుట్లూరు.

భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం,నార్పల మండల కేంద్రం లో కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి,ఎంఎల్ఏ బండారు శ్రావణి శ్రీ కి శనివారం వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఖరీఫ్ సీజన్‌లో రైతు సేవా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచాలని కోరుతూ అనంతపురం జిల్లా దేశంలోనే రెండవ అత్యంత కరువు ప్రాంతం. ఈ పరిస్థితుల్లో వర్షాకాలం (ఖరీఫ్ సీజన్) ఎప్పుడు వస్తుందో, ఎంత వర్షం కురుస్తుందో ఎవరికీ తెలియదు. ఈ ప్రాంతం రాయలసీమలో అత్యంత వెనుకబడిన మరియు కరువు-ప్రభావిత ప్రాంతం. గతంలో రాష్ట్ర ప్రభుత్వం 51 కరువు మండలాలను ప్రకటించిన సందర్భంలో అనంతపురం జిల్లాలో 7 మండలాలు కరువు ప్రభావిత మండలాలుగా గుర్తించబడ్డాయి. ఇది మా జిల్లా ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యను స్పష్టంగా తెలియజేస్తుంది.అటువంటి పరిస్థితుల్లో, మా నియోజకవర్గ రైతులు ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందుల కొరత ఎదుర్కొంటున్నారు. కావున, ఖరీఫ్ సీజన్‌లో మా నియోజకవర్గ రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ కార్యక్రమాలు చేపట్టేందుకు వీలుగా అన్ని రైతు సేవా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సరఫరా చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంఎల్ఏ గారిని కోరడం జరుగుతున్నది.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు నార్పల మాజీ మండల అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ్,రామిరెడ్డి నరసింహ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఆత్మహత్యలు నివారించి రైతు కుటుంబాలకు భరోసా కల్పించండి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటీ రామాంజనేయులు.



ప్రజాభూమి, పుట్లూరు.

కౌలు రైతు సంఘాల ఆధ్వర్యం లో రైతుల ఆత్మహత్యలు నివారించి రైతు కుటుంబాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు విటి.రామాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగినది. ఈసందర్భంగా పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ సమీపాన విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది జిల్లా అధ్యక్షుడు వీటి. రామాంజనేయులు మాట్లాడుతూ నిన్నటి రోజున అనంతపురం జిల్లా పుట్లూరు మండలం మడుగు పల్లి గ్రామానికి చెందిన యువ రైతు కామిశెట్టి చంద్రమోహన్ (40) క్రిమిసంహారక మందు తాగి బలవన్మరణానికి పాల్పడడం బాధాకరమని వీటి రామాంజనేయులు పేర్కొన్నారు రైతు కామిశెట్టి చంద్రమోహన్ వ్యవసాయంపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటూ సాగులో వచ్చిన నష్టాలు పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు అప్పుల భారం పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం వంటి కారణాలతో తీవ్ర మనోవేదనకు గురై ఈ దారుణ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది అన్నారు రాష్ట్రంలో రైతులు కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రైతుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు మరణించిన రైతు కుటుంబానికి కనీసం 25 లక్షల ఎగ్స్‌గ్రేషియా కుటుంబంలోని ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉన్న రుణాలన్నీ మాఫీ చేయాలని కోరారు అలాగే రైతులకు గిట్టుబాటు ధరలు పంటల నష్టపరిహారం సకాలంలో పంట రుణాలు ఇన్పుట్ సబ్సిడీలు అందించి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతున్న హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్ గోపాలకృష్ణ, కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, గౌరవాధ్యక్షుడు బుసగాని చిన్ని కృష్ణుడు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.చిన్న కుల్లాయప్ప, రైతు సంఘం మండల కమిటీ నాయకులు ఓబుల్ రెడ్డి, పూలరంగడు, మండల సహాయ కార్యదర్శి టి ఓబులయ్య, మహిళా రైతు నాయకులు వీటి నారాయణమ్మ, కాకర్లసాబీన బి.సుశీలమ్మ, అంకిరెడ్డి, తలారి.పెద్ద ఓబులయ్య, కే. చిన్న హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండూరు వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

### -ప్రెస్ క్లబ్ అదనపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

### -ప్రభుత్వాసుపత్రికి సామాగ్రి వితరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. హిందూపురం పట్టణంలో ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి రూ.4 లక్షల విలువైన పేషెంట్ మానిటర్ పరికరాలను సొంత నిధులతో అందచేశారు. అనంతరం రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.వైద్యులు, సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి సేవాభావాన్ని అభినందించారు. అదేవిధంగా ప్రజలు, సంక్షేమం, రాజకీయ నాయకుల మధ్య వారధిగా నిస్వార్థంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు తన వంతు సహాయంగా హిందూపురం ప్రెస్ క్లబ్ మొదటి అంతస్తు భవన నిర్మాణానికి సొంత నిధులను ప్రకటిస్తూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అనంతరం పట్టణంలోని కోల్డ్ స్టోరేజ్‌లో పెద్ద ఎత్తున హాజరైన అభిమానుల సమక్షంలో కొండూరు వేణుగోపాల్ రెడ్డి



కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి సభ్యులు కెటి శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బలరామి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జయప్ప, నీలూరి వెంకటరాముడు, డి.నాగభూషణ రెడ్డి, లేపాక్షి మాజీ ఎంపీపీ నారాయణస్వామి, మాజీ జడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి, చిలమత్తూరు మండల నాయకులు కొడికొండ రాజారెడ్డి, శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, శంకరప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత రెడ్డి, బెంగళూరు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కోటిపి బసిరెడ్డి, ప్రముఖ వ్యాపార వేత్తలు కృపాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రూరల్ వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, పురుషోత్తమ రెడ్డి, పట్టణ వైసిపి నాయకులు ఫిరోజ్ అహ్మద్, రామ్మూర్తి, జుబేర్, సోమశేఖర్ రెడ్డి, ఇలియాజ్, మార్కెట్ చాంద్, వినోద్, కార్మిక నాయకుడు రవికుమార్, నవీన్ రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తి కోటపై "యోగాంధ్ర" కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేసిన జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

యోగాంధ్ర - 2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని కోటపైన గుర్రపుశాల వద్ద "యోగాంధ్ర" కార్యక్రమం నిర్వహించగా, ఇందులో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, జిల్లా టూరిజం అధికారి ఓబులమ్మ, యోగాంధ్ర జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ లాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్, తదితరులు యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పర్యాటక స్థలమైన గుత్తి కోటపై "యోగాంధ్ర" కార్యక్రమం



నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, యోగా మీద అందరికీ అవగాహన ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై అవగాహన వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇంతకుముందు దివ్యాంగ యోగా శనివారం గుత్తి కోటలో యోగా చేయడం ద్వారా ఈ పర్యాటక ప్రాంతాల గురించి అందరికీ తెలిసే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా



టూరిజం అధికారి ఓబులమ్మ మాట్లాడుతూ గుత్తి పట్టణంలోని కోటపైన గుర్రపుశాల వద్ద పర్యాటక శాఖ ఆధ్వర్యంలో "యోగాంధ్ర" కార్యక్రమం కింద యోగా చేయడం జరిగిందని, ఇందుకు సహకరించి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో 50 పర్యాటక ప్రాంతాల్లో యోగా కార్యక్రమం చేస్తున్నామని, గుత్తి కోటపైన ఈ కార్యక్రమం చేయడం ద్వారా పర్యటకంగా గుర్తింపు వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా యోగా దే సంకల్పాన్ని యోగా మాస్టర్ అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జాయింట్ కలెక్టర్, రాష్ట్ర కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ లకు మున్సిపల్ కమిషనర్ శాలువా కప్పి మెమెంటో అందించి చిరుసత్కారం చేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు ఆర్డీఓ ఆర్బిఎస్కె శ్రీనివాస్, మెప్మా పిడి విశ్వజ్యోతి, మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియ, గుత్తి తహసీల్దార్ పుణ్యవతి, ఆయుష్ వైద్యాధికారి డా.తిరుపతి నాయుడు, యోగా మాస్టర్లు తిప్పయ్య, నాగమణి, కళావతి, కృష్ణయ్య, రామకృష్ణ, ఎంఈఓ, ఎంపిడిఓ, గుత్తి కోట పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు విజయభాస్కర్, మెప్మా టెక్నికల్ ఎక్స్పర్ట్ భవాని, ఆయా శాఖల అధికారులు, అనధికారులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నాయనపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ..

### - : ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ గ్రామాల ఏర్పాటు ప్రజలందరి బాధ్యత జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

ప్లాస్టిక్ నిర్మూలన మరియు స్వచ్ఛ గ్రామాల ఏర్పాటు ప్రజలందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అనంతపురం రూరల్ లోని ప్రసన్నాయనపల్లి గ్రామంలో "ప్లాస్టిక్ రహిత సమాజం మరియు ఆపరేషన్ క్లీన్ స్వీప్" అనే థీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్ర మం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అక్కడ సంపద తయారీ కేంద్రంలో తయారైన వర్మీ కంపోస్టును అగ్రికల్చర్ అసిస్టెంట్ ద్వారా గ్రామంలోని రైతులకు అమ్మకా లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గ్రామంలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు చెత్త సేకరణకు వారు వెళ్లే సమయాన్ని తెలియజేస్తూ షెడ్యూల్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ప్లాస్టిక్ రహిత సమాజం అనే అంశంపై మహిళలతో నిర్వహించబడిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్లాస్టిక్ నిర్మూలనలో, వాడకం తగ్గించేందుకు ప్రతి ఒక్కరు



బాధ్యతలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆ తర్వాత ర్యాలీ ద్వారా సచివాలయం వద్దకు వచ్చి అక్కడ జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో కూడా 200 మొక్కలు చొప్పున నాటాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. తదనంతరం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిర్మూలన అనేది ఒకరి చేత కాదని, మహిళలు, ప్రజలు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తూ ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రయత్నం చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు చాలా శక్తివంతమైన పాత్ర పోషించాలని, ప్లాస్టిక్ నిర్మూలనకు విశేషంగా కృషి చేయాలని, ఎవరు కూడా ప్లాస్టిక్ ఉపయోగించరాదని, వాడకాన్ని క్రమక్రమంగా తగ్గించి పూర్తిగా నిర్మూలించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు ప్రసన్నాయనపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని మహి



ళలకు సూచించగా, వారు కూడా రెండు నెలల లోపు గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలిస్తామని మహిళలు తెలిపారు. ఆ తర్వాత స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్ అందరి చేత చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపిడిఓ, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో మూడో ఎత్తైన కాంచనజంఘ పర్వత శిఖరాలు

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ దంపతులు వేకువజామున 4 గంటలకు డార్జిలింగ్లోని టైగర్ హిల్ వద్ద సూర్యోదయాన్ని వీక్షించడం ఓ అపూర్వ అనుభూతినిచిందన్నారు. మేఘాల నడుమ నుంచి వెలువడే సూర్యుని తొలి బంగారు కిరణాలు ప్రపంచంలో మూడో ఎత్తైన కాంచనజంఘ పర్వత శిఖరాలను తాకి బంగారు వర్ణంలో మెరిపించే ఆ దృశ్యం ప్రకృతి ప్రసాదించిన అద్భుత హిమాలయ పర్వత శ్రేణులపై క్రమంగా పరుచుకునే వెలుగులు, చల్లని గాలి, మేఘాల అందాలు కలిసి డార్జిలింగ్ సూర్యోదయాన్ని జీవితంలో మరపురాని అనుభూతిగా మలుస్తాయిన్నారు. ఆకాశమే హద్దుగా ఎత్తైన కొండలపై కొలువుదీరిన గృహ సముదాయాలు



దోబూచులాడే వర్షపు చినుకులు మేఘాలను చీల్చుకుంటూ సాగే రహదారుల వెంట కనువిందు చేసే జలపాతాలు, పచ్చని లోయలు, విశాలమైన తేయాకు తోటలు డార్జిలింగ్ ప్రకృతి సౌందర్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తాయిన్నారు. జనావాస ప్రాంతాల్లో ప్రపంచంలోని వివిధ దేశాల జెండాలతో అలంకరించిన వీధులు, సువాసన వెదజల్లే ప్రపంచ ప్రఖ్యాత డార్జిలింగ్ టీ విక్రయ కేంద్రాలు, పర్యాటకుల కేరింతల మధ్య హొయలు పోతూ సాగే స్టీమ్ ఇంజిన్ టాయ్ ట్రైన్ మార్గాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయిన్నారు. 65% ఎంత దూరమైనా నడుచుకుంటూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల క్రమశిక్షణ, వేలాదిగా తరలి వచ్చే పర్యాటకుల సందడి, వాహనాలతో కళకళలాడే వీధులు అక్కడి ప్రజల జీవన విధానాన్ని, సంస్కృతిని ప్రతిబింబిస్తాయిన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డార్జిలింగ్ జూ మరో విశేషం. హిమాలయ ప్రాంతానికి చెందిన అంతరించిపోతున్న ఎర్ర పాండా, మంచు చిరుత వంటి అరుదైన జీవులను సంరక్షిస్తూ, వాటి పరిరక్షణలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. ప్రకృతి సంపదతో పాటు వన్యప్రాణి వైవిధ్యాన్ని కాపాడుతున్న ఈ జూ సందర్శకులకు ఒక విశిష్ట అనుభూతిని అందిస్తోందన్నారు. ప్రకృతి వైభవం, హిమాలయాల అందాలు, ప్రజల జీవనశైలి, సంస్కృతి, కష్టపడే తత్వం, పర్యాటక ఆకర్షణలు అన్నీ కలగలిసి డార్జిలింగ్ను ఒక అద్భుత పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దాయిన్నారు. ఈ అపూర్వ సౌందర్యాన్ని ప్రత్యక్షంగా ఆస్వాదించడం నిజంగా జీవితంలో ఒక మధురమైన, మరపురాని అనుభూతిగా నిలిచిపోయింది అని ఎంపీ అంబికా దంపతులు అన్నారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

- పింఛన్, పక్కా ఇళ్లు, ప్రమాద బీమా కోసం కృషి రక్షణ చట్టం అవసరం ఉంది.
- ఆర్థిక ఇబ్బందులు ఉన్నా న్యాయం చేస్తాం.
- జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం..రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్
- నాది జర్నలిస్టుల కులమే రాష్ట్ర ప్రభుత్వం విప్ కాల్వ శ్రీనివాసులు



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జర్నలిస్టులకు పింఛన్, పక్కా ఇళ్లు, ప్రమాద బీమా సౌకర్యం న్యాయమైన కోర్కెలు.. వాటి పరిష్కారం కోసం నా వంతు కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎస్ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో సమాజంపై సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..

గత వైసీపీ ప్రభుత్వం నిర్వహకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవంతో ఇప్పుడిప్పుడే గాడిలో పెతున్నాం.. వచ్చే ఆదాయం ఒకటో తారీఖున జీతాలు, పింఛన్లకే సరిపోతుందని, కేంద్రం నుంచి వచ్చే నిధులు గత ప్రభుత్వం చేసిన వడ్డీలకే సరిపోవడం లేదు అన్నారు. అయినా.. న్యాయమైన జర్నలిస్టుల డిమాండ్లు సీఎంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సోషల్ మీడియా వల్ల సమాజానికి ఎంత మంచి ఉందో.. అంతకంటే చెడు ఎక్కువగా ఉందన్నారు. భావాప్రకటన స్వేచ్ఛ ఉందని ఇతరుల హక్కులకు భంగం కలిగించరాదన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యతగా పని చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ నాది కూడా జర్నలిస్టుల కులమని, జర్నలిస్టుగా పని చేసిన నాకు వాళ్ళు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు నాకు బాగా తెలుసు అన్నారు. వారి సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ఆర్థిక మంత్రి పయ్యావుల కృషి చేయాలని అన్నారు. సోషల్ మీడియా మంచికి వాడుకోవాలని, ఈనాడు జర్నలిస్ట్స్ బ్యాచ్ అందరం వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకొని.. ఎన్నో మంచి విషయాలు, అంశాలపై చర్చ ఉంటుందన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్, ఐజేయూ జాతీయ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా వల్ల కలిగే ప్రయోజనాలు, దుస్వభావాలు వివరించారు. భావాప్రకటన స్వేచ్ఛ దృష్ట్యా సోషల్ మీడియాను రద్దు చేయాలనడం సరైంది కాదని అయితే నియంత్రణ ఉండాలని అన్నారు. ఐజేయూ జాతీయ సెక్రటరీ జనరల్ సోమసుందర్ మాట్లాడుతూ సోషల్ మీడియాను సమాజం హితం కోసం ఉపయోగించాలని అన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు పింఛన్, ప్రమాదబీమా, పక్కా ఇళ్లు స్థలాలు ఇవ్వాలని ఐజేయూ ప్లీనరీలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సీఎం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతుగా సహకారాలు అందిస్తామని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్ బాబు, ఐజేయూ కార్యవర్గ సభ్యులు నాగరాజు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండప్ప, షకీల్ షఫీ, అనంత లక్ష్మీ విద్యాసంస్థల అధినేత ఆప అనంతరాముడు, ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి మహమ్మద్ ఆయుఫ్ సహా యూనియన్ నాయకులు ప్రజా భూమి ప్రతినిధి డి రాజా హొన్నూర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కెపి కుమార్, బీవీ రెడ్డి, టీవీ రెడ్డి, చలపతి, చౌడప్ప, సనప రామకృష్ణ, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను దూషించిన వైద్యులపై చర్యలు తీసుకోవాలి -విన్నవించిన సిఐటియూ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ఆశా వర్కర్లను దూషించి అవమానించిన గైనకాలజిస్ట్ డాక్టర్ బాబా బుడెన్ సాబ్, డాక్టర్ నేహాలపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకుల డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజగోపాల్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సిఐటియు సహాయ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ, ఆశా వర్కర్లను దూషించి అవమానించడం పై ఈ నెల 15వ తేదీన సిఐటియూ ఆధ్వర్యంలో ధర్నా చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. గత రెండు నెలలు వ్యవధిలో ఆశా వర్కర్లు భారతి, రాజమ్మ, జ్యోతిలక్ష్మి, బీబీజాన్ లను వివిధ సందర్భాల్లో గర్భవతులను ఆసుపత్రికి తీసుకువెళ్ళిన సందర్భంలో ఆ ఇద్దరు డాక్టర్లు ఆశా వర్కర్లను మీరు రావద్దండి అంటూ ఆశల వద్ద ఉన్న గర్భవతుల ఆరోగ్య నివేదికను తీసుకొని ముఖాన ఇసిరివేశారని, తర్వాత ఇంతకుముందు మీరు ఏ డాక్టర్ దగ్గర చూయించుకొని ఉంటే వారి దగ్గరికి వెళ్ళండి అంటూ దురుసుగా మాట్లాడటం జరిగిందన్నారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ రాజగోపాల్ మాట్లాడుతూ, సమస్యపై వైద్యులతో చర్చించారని, మరోసారి ఇలా జరగకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అందులో భాగంగా ఈ నెల 17వ తేదీన డాక్టర్లను అందరిని పిలిపించి ఆశా యూనియన్ నాయకుల సమక్షంలో విచారించడం జరిగిందన్నారు. వినతి పత్రాన్ని ఉన్నతాధికారులకు పంపనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ నాయకులు రాధమ్మ, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7

ఆదివారం 21 జూన్ 2026

## రైతుల సంక్షేమానికి భరోసా కిసాన్ సమ్మాన్ నిధి

**- రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భరోసా**

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



ప్రజాభూమి, వేంపల్లె

దేశంలోని రైతుల సంక్షేమానికి ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, రాష్ట్ర ప్రభుత్వ అన్నదాత సుఖీభవ పథకాలు భరోసాగా నిలుస్తున్నాయని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, రైతులతో కలిసి ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 23వ విడతగా రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది తొలివిడతగా రూ.5 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. అర్హత పొందిన రైతులందరికీ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని అన్నారు. రైతులు పంటల సాగులో ఇబ్బందులు పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందిస్తున్నాయని, రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఖరీఫ్ పంటలను సాగు చేసుకోవాలని కోరారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, సురేష్, జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గండిక్షేత్రంలో పోటెత్తిన భక్తులు



ప్రజాభూమి, చక్రాయపేట

రాయలసీమలోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు గండిక్షేత్రానికి చేరుకుని పాపాఘ్ని నదిలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించు కున్నారు. గండిక్షేత్రానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామిల ఆధ్వర్యంలో స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ కల్లూరి వెంకటస్వామి, ఆలయ అధికారులు తెలిపారు. అలాగే గండి క్షేత్రం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకం ద్వారా వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ పాలకమండలి చైర్మన్, అధికారులు తెలిపారు.

## మనస్సు, బుద్ధిని ఏకం చేసేది యోగ

**- విద్యార్థుల్లో యోగా ప్రాముఖ్యతపై అవగాహన**

**- కరెస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి**



ప్రజాభూమి, వేంపల్లె

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్ర--2026 ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ.. మనస్సు మరియు బుద్ధిని ఏకం చేసేది యోగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. విద్యార్థులు యోగాను అలవర్చుకోవడం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం పెంపొందించుకుని విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. యోగా ద్వారా క్రమశిక్షణ, సానుకూల దృక్పథం, మానసిక ప్రశాంతత పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతపై మరింత అవగాహన కల్పించి, నిరంతరం శిక్షణ అందించేందుకు పాఠశాల కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ ప్రత్యేక అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌభాగ్య, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు సునీల్ కుమార్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి ట్యాంక్ వద్ద అపరిశుభ్రత.. ప్రజలకు ఇబ్బందులు

**- జంగాలపల్లె ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్య..**



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని జంగాలపల్లె గ్రామ ఎస్సీ కాలనీలో అపరిశుభ్రత ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. ప్రజలు తాగే మంచినీటి ట్యాంక్ చుట్టూ పాచి పేరుకుపోయి, డ్రైనేజీ కాలువలు స్తంభించడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి ట్యాంక్ పరిసరాలు శుభ్రం చేయకపోవడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, రాత్రి వేళల్లో దోమల బెడద ఎక్కువై ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. విష జ్వరాలు వ్యాపించకుండా వెంటనే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేసి, త్రాగునీటి ట్యాంక్‌ను శుభ్రపరిచి బ్లీచింగ్, అబేట్ పిచికారీ చేయాలని అధికారులను కోరారు. ఈ విషయమై జంగాలపల్లె పంచాయతీ కార్యదర్శి పుల్లయ్యను వివరణ కోరగా.. ఎస్సీ కాలనీలో త్రాగునీటి ట్యాంక్‌ను శుభ్రపరిచి, డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తామని, రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## యోగాతో ఆరోగ్యం.. ధ్యానంతో ఆనందం

**- యోగాంధ్ర కార్యక్రమం ద్వారా అవగాహన- ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ**




ప్రజాభూమి, వేంపల్లె

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యోగాతో ఆరోగ్యం – ధ్యానంతో ఆనందం, నిత్యం యోగాతో – సంపూర్ణ ఆరోగ్యం అనే నినాదాలతో కళాశాల విద్యార్థులు పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రజలకు యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉషశ్రీ మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. మల్లేశ్వరమ్మ, చరిత్ర విభాగాధిపతి డా. బాలకొండ గంగాధర్, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డా. నాగలక్ష్మి దేవి, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు శిల్పారామంలో కోలాట ప్రదర్శన

ప్రజాభూమి,పులివెందుల

నేడు శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కోలాట ప్రదర్శన నిర్వహించనున్నట్లు శిల్పారామ పరిపాలనాధికారి సుధాకర ఒక ప్రకటనలో తెలియజేశారు. పార్నపల్లి రోడ్డులోని మొదటి సాయిబాబా ఆలయానికి చెందినసాయి కోలాటంబృందం వారిచే కోలాటం ప్రదర్శన నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కోచ్‌గా మల్లికార్జున వ్యవహరిస్తున్నారన్నారు . మన సంప్రదాయ కళలనుప్రోత్సహించడం,ప్రజలకు సాంస్కృతిక వినోదాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సాంస్కృతిక కార్యక్రమంలో పట్టణ ప్రజలు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు.

## పెన్నాకు పొంచి ఉన్న కాలుష్య ముప్పు

**- నదిలో మురుగు, చెత్త డంపింగ్‌తో దుర్వాసన..**

**- చర్యలు తీసుకోవాలని కడపాయపల్లె వాసుల డిమాండ్**



ప్రజాభూమి, సిద్ధవటం: రైతుల పంటలకు, ప్రజల తాగునీటి అవసరాలకు ఆధారమైన పెన్నా నది కాలుష్యం బారిన పడుతోంది. నదిలో చెత్త వేయకూడదనే నిబంధనలు ఉన్నప్పటికీ మండలంలోని కడపాయపల్లె గ్రామ ఎస్సీ కాలనీ సమీపంలో పెన్నా నదిలోకి మురుగునీరు, చెత్తాచెదారం వేస్తుండటంతో నది కలుషితమవుతోంది. నది పరివాహక ప్రాంతంలో భారీగా చెత్తను డంపింగ్ చేయడంతో దుర్వాసన వెదజల్లుతోందని, పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ వ్యర్థాలు నదిలో కలవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో పాటు, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. పెన్నా నది తమ జీవనాధారమని, అలాంటి నదిలో చెత్త వేయడం వల్ల పెన్నమ్మకు గర్భశోకం చేస్తున్నట్లుగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నదిలోని చెత్తను వెంటనే తొలగించి, మళ్లీ చెత్త వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

## స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలి




ప్రజాభూమి,పులివెందుల

పులివెందులను స్వచ్ఛ పులివెందులగా తీర్చిదిద్దేం దుకు ప్రతి ఒక్కరూబాధ్యతగా సహకరించాలి అని హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బ్రాహ్మణ పల్లె వెంకట్రామి రెడ్డి,నల్లగారి భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మునికుమార్ లు అన్నారు. స్వచాంధ్ర స్వర్ణాంధ్ర – 2026 లో భాగంగా ప్రతి నెల 3 వ శనివారం నిర్వహించు కార్యక్రమం లో భాగంగా స్థానిక రంగనాథ స్వామి ఆలయం ఆవరణమును మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఆధ్వర్యంలో శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి చీపురు చేత పట్టుకొని గుడి ఆవరణమును శుభ్రపరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛంధ్రా స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ కవర్లను నిషేధించడంతోపాటు ఇంటి పరిసరాలను, ఇంటి సమీపంలో ఉన్న పాఠశాలలో, రహదారులను పరిశుభ్రంగా ఉంచుకొని పులివెందులను స్వచ్ఛ పులివెందులగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని వారు కోరారు. అనంతరం కార్యమానికి హాజరైన వారితో స్వచ్ఛ పులివెందుల ప్రతిజ్ఞ చేయించి స్వచ్ఛ పులివెందులకు ప్రతి ఒక్కరూ సహకారం అందివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక, సచివాలయ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

**- పరిశుభ్రత, పచ్చదనం పెంపొందించేలా చర్యలు**

**- సీఐ. టి. నరసింహులు**



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ టి. నరసింహులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది స్టేషన్ ప్రాంగణాన్ని శుభ్రపరిచి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే చర్యలు చేపట్టారు. అనంతరం పచ్చదనం పెంపొందించే లక్ష్యంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని సీఐ నరసింహులు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, కార్యాలయాలు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రతిపా పురస్కారాలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అంద జేసిన డీఈవో శంషుద్దీన్. పోరుమామిళ్ల మండలంలో ప్రభుత్వ పాఠశాలలలో చదివిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను గడ్డం వెంకటరమణ, కమలమ్మ దంప తులు మొదటి బహుమతి 7116, ద్వితీయ బహుమతి 5116, తృతీయ బహుమతి 3116, ప్రతి పాఠశాల నుండి ముగ్గురిని ఎంపిక చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమ నిర్వాహకుడు గుండెబోయిన శ్రీనివాసులు, పోరుమామిళ్ల మండల ఎంఈఓ లు, ఓబులేసు, కొండిశెట్టి, కడప జిల్లా సెక్టోరియల్ అధికారులు విజయ భాస్కర్, జాఫర్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విజయ్ కుమార్ రెడ్డి, ఆరోగ్య రాణి, శివకుమార్, వెంకటయ్య, మల్లేశ్వరి, వెంకటసుబ్బమ్మ, జేమ్స్, కరిముల్లా, గురుమూర్తి, ఉపాధ్యాయులు బి.బాలరాజు, పి.రమణారెడ్డి, బొల్లు రామమోహన్, యు సుబ్రహ్మణ్యం, వాకా చంద్రశేఖర్, సివి రమణ, సుహాసిని, సిద్ధారెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడానికి, ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదు. అది కఠిన శ్రమ, పట్టుదల, నిరంతర సాధన వల్ల లభిస్తుందని, విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతిభ అవార్డులు అందజేయడం ద్వారా వచ్చే సంవత్సరం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాము.

## నిత్యజీవితంలో యోగ తప్పనిసరి

**-యోగా ఓం గురూజి**




ప్రజాభూమి,పులివెందుల

మానవుని నిత్య జీవితంలో యోగ తప్పనిసరి అని యోగ ఓం గురూజీ పేర్కొన్నారు. శనివారం స్థానిక లయోలా పాలిటెక్నిక్ ఆడిటోరియంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న యోగ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను, ఆటుపోట్లను ఎదుర్కోలేక ఎన్నో సమస్యలతో, అనారోగ్యంతో అలమటిస్తున్నారని పేర్కొన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం మానసిక ప్రశాంతత కోసం తప్పనిసరిగా యోగా చేయడము అలవర్చుకోవాలన్నారు. రోజు ఒక గంట పాటు యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దృఢత్వం మెరుగుపడుతుంది అన్నారు. అనంతరం విద్యార్థులచే యోగ ఆసనాలు చేయించి ప్రాణాయామం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బ్రిట్టో, హాస్టల్ వార్డెన్ ప్రవీణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శరీరానికి ఆరోగ్యం మనసుకు ప్రశాంతత ప్రతిరోజు యోగాతో సాధ్యం



ప్రజాభూమి,పులివెందుల

శరీరానికి ఆరోగ్యం మనసుకు ప్రశాంతత కోసం ప్రతి రోజు యోగాతో సాధ్యం అన్న మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ లు అన్నారు. శనివారం స్థానిక పూలంగల్ల సర్కిల్ వద్ద యోగాంధ్ర – 2026 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి దినచర్యలో భాగంగా రోజులో ఒక గంట అయినా యోగా సాధన చేయడం వలన శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ప్రశాంతతకు అద్భుతమైన మార్గం అన్నారు . ఇది ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతుందన్నారు. అనంత రం యోగా గురువు వెంకట్రామ్ రెడ్డి మనిషి మనుగడకు యోగా దాని విశిష్టత,మనిషి మనుగడకు యోగా యొక్క అవసరం గురించి తెలియ చేసి కార్యక్రమానికి హాజరైన యోగా సాధకులతో యోగా ఆసనాలు వేయించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపల్ సిబ్బంది, యోగా సాధకులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**- మాధవరం పీహెచ్‌సీలో స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ జీవన్ కార్యక్రమం**



ప్రజాభూమి, సిద్ధవటం: పరిసరాలు శుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. మండలంలోని మాధవరం-1 గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర--స్వచ్ఛ జీవన్ కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వైద్యశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించవచ్చన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద మొక్కలు నాటి పచ్చదనం పెంచాలని సూచించారు. భోజనం ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ కళావతి, హెల్త్ సూపర్వైజర్ రమణయ్య, జ్యోతికళ, స్టాఫ్ నర్స్ లీలావతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం: తహసీల్దార్ విజయ్ కుమార్**



ప్రజాభూమి, సిద్ధవటం: రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని, ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని మండల తహసీల్దార్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. రెవెన్యూ డే సందర్భంగా సిద్ధవటం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వీఆర్ఏలు బోడ వెంకటసుబ్బయ్య, మందారపు వెంకటసుబ్బయ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా రెవెన్యూ సిబ్బంది పనిచేయాలని, సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. రెవెన్యూ యంత్రాంగం ద్వారానే అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మాధవీలత, ఆర్ఐ ప్రసాద్, వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు ప్రపంచ యోగ దినోత్సవం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

21 వ తేదీన జరుగు అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకొని ముందస్తు వేడుకలలో భాగంగా శనివారం స్థానిక శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు యోగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యోగ గురువు ఎన్.దయాకర్, వారి శిష్యులు రాచమల్లు మనుహారిక, టి. ఖ్యాతిర్మయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ డా.ఆర్.వి. రామకృష్ణ మాట్లాడుతూ, ఇప్పుడు ఉన్నటువంటి మానసిక, శారీరక సమస్యలకు యోగ అత్యవసరమని ప్రతి ఒక్కరు యోగ సాధన చెయ్యాలని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని దానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని తెలియజేశారు. అలాగే స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఆర్. కల్యాణి మాట్లాడుతూ, మన దేశ సనాతన ధర్మంలో యోగ ప్రసిద్ధి చెందినదనీ, ప్రతి ఒక్కరూ యోగా సాధన చేసినప్పుడే ఆరోగ్యాంగా ఉంటారనీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, యోగా గురించి తెలుసుకుంటూ ఆసనాలు, ప్రాణాయామాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్ కేశవ రాయుడు, వైస్ ప్రిన్సిపాల్ నమిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో ఆధునిక చిన్నపిల్లల ఆసుపత్రి ప్రారంభానికి సన్నాహాలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లాలోని పోరుమామిళ్ల పట్టణ ప్రజలకు నాణ్యమైన చిన్నపిల్లల వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో శశి హాస్పిటల్ త్వరలో ప్రారంభం కానుంది. ఆధునిక సౌకర్యాలతో, అనుభవజ్ఞులైన వైద్య సేవలతో ఈ ఆసుపత్రి పోరుమామిళ్ల ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ ఆసుపత్రిని ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పోలు శశివర్ధన్ రెడ్డి ఎంబిబిఎస్, ఎండి గోల్డ్ మెడల్, ఎఫ్ఎన్ఎన్ఎఫ్, ఎఫ్ఐపిఎన్, ఎఫ్ఐపిపిఎన్ ఆధ్వర్యంలో ప్రారంభించనున్నారు. శశి హాస్పిటల్ ప్రారంభోత్సవం జూన్ 21వ తేదీ ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పల్లె పల్లెకు చేరుతున్న పోలీసులు.. "పల్లెనిద్ర"తో ప్రజల్లో భద్రతా చైతన్యం





ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా అంతటా పోలీసులు గ్రామాల్లో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు భద్రత, చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు పోలీసు--ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నారు. గ్రామాల్లో రాత్రి బస చేస్తూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటున్న పోలీసులు, వివిధ సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. "ధైర్య--స్పర్శ" కార్యక్రమం గురించి వివరిస్తూ మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, బాధితులు ఫిర్యాదు చేసే విధానం, తక్షణ సహాయం పొందే మార్గాలపై ప్రజలకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ సోషల్ మీడియా వినియోగం, ఆన్‌లైన్ లావాదేవీలలో పాటించాల్సిన జాగ్రత్తలు, మోసాలకు గురికాకుండా ఉండే మార్గాలను తెలియజేశారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక దుష్పరిణామాలను వివరించి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన, సామాజిక సమస్యలను వివరించి చట్టబద్ధమైన వయస్సు వచ్చిన తర్వాతే వివాహాలు జరగాలని ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను కూడా వివరించారు. పోలీసు--ప్రజల మధ్య పరస్పర నమ్మకం, సహకారం పెరిగినప్పుడే నేరరహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పోలీసులు తెలిపారు. ప్రజల భాగస్వామ్యం, పోలీసుల నిరంతర కృషితో గ్రామాలను మరింత సురక్షితంగా, శాంతియుతంగా తీర్చిదిద్దడమే "పల్లెనిద్ర" కార్యక్రమం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఏడుకొండలవాడా మా బాధలు తీర్చండి. వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డ్రైవర్లు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

"ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా మా బాధలు తీర్చండి అంటూ డ్రైవర్లు వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు.



శ్రీ వెంకటేశ్వర స్వామి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ ఆవేదనను తెలియజేశారు. తిరుమలలో విధులు నిర్వహిస్తున్న కొందరు డ్రైవర్ల వాహనాలపై నెలల తరబడి నిషేధాజ్ఞలు విధిస్తున్నారని వారు ఆరోపించారు. చిన్నచిన్న కారణాలతో వాహనాలను నిలిపివేస్తూ తమ జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతున్నారని వాపోయారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను చేతబట్టి నిరసన ప్రదర్శన చేపట్టారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులను సంప్రదిస్తే, "తిరుమల ఈవోను సంప్రదించండి" అని మాత్రమే చెబుతున్నారని తెలిపారు. "మా స్థాయి డ్రైవర్లకు ఈవోను నేరుగా కలిసే అవకాశం ఎక్కడుంది? సీసీ (చీఫ్ కన్జర్వేటర్/సంబంధిత ఉన్నతాధికారి)ని సంప్రదించే స్థాయిలో మేమున్నామా?" అంటూ డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను అధికారులు మానవతా దృక్పథంతో పరిశీలించి, వాహనాలపై విధించిన నిషేధాలను పునఃసమీక్షించి న్యాయం చేయాలని వారు కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'స్వచ్ఛ ఆంధ్ర' శ్రమదానం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. హన్నా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఓ. హరిప్రసాద్ నేతృత్వంలో విద్యార్థులు మొదట స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో పెద్ద ఎత్తున శ్రమదానం చేపట్టి తరగతి గదులు, మైదానాన్ని శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల అభివృద్ధికి పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమని, దీనిని ప్రతి ఒక్కరూ అలవాటుగా చేసుకోవాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. హరిప్రసాద్, మురళీమోహన్, రవిశంకర్, సుధాకర్, వెంకటేశ్వర్లు, ఢిల్లీప్రసాద్, సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యవేడులో ఘనంగా 'రెవెన్యూ డే' వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

సత్యవేడు తహసిల్దార్ శివప్రసాద్ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం 'రెవెన్యూ డే' (రాష్ట్ర రెవెన్యూ దినోత్సవం) వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను డిప్యూటీ తహసిల్దార్లు డి. వెంకటేశ్వర్లు, త్యాగరాజు కట్ చేసి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్లు మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య రెవెన్యూ శాఖ ఒక బలమైన వారధిలా పనిచేస్తుందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చడంలో మరియు భూ పరిపాలనలో రెవెన్యూ సిబ్బంది బాధ్యతాయుతంగా సేవలందించాలన్నారు. భవిష్యత్తులో చిత్తశుద్ధితో పనిచేసి మండల ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా సేవలు అందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో సత్యవేడు మండలానికి చెందిన, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు సర్వేయర్లు, సచివాలయాల విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు మరియు కార్యాలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితర రెవెన్యూ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊరందూరు నుంచి కాలినడకన, తిరుమలకు రిషితారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన సందర్భంగా మొక్కులు తీర్చుకునేందుకు తిరుమలకు కాలినడకన బయలుదేరిన,బొజ్జల రిషితా రెడ్డి,కి రేణిగుంట మండల నాయకులు ఘనస్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ఊరందూరు నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా రేణిగుంట చెక్‌పోస్ట్,సర్కిల్‌కు చేరుకున్న ఆమెకు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలలతో, మహిళలు కర్పూర హారతులిచ్చి, ఘన స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని రిషితా రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కష్టకాలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు భువనేశ్వరి అందించిన ధైర్యం, భరోసాను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో విజయవంతంగా ముందుకు సాగుతోందని రిషితా రెడ్డి పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరంతిరుమల వైపు పాదయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, మునిస్వామినాయుడు, పుష్పనాదం, ఉదయ్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, కన్నా రెడ్డి, మైనారిటీ నాయకుడు నవాబ్, భాస్కర్ యాదవ్,, అంబికాపతియాదవ్, ఎస్సీ సెల్ సుబ్రమణ్యం, కొరియర్ రవి,దినేష్, మేరీ, సుధముణి, హామీద, శివయ్య నాయుడు, వంశీ,, తేజ, చైతన్య పాల్గొన్నారు.





# పదో తరగతి టాపర్లకు నగదు బహుమతులు

## సత్యవేడు బాలికల పాఠశాల విద్యార్థినులకు ప్రోత్సాహ బహుమతులు అందజేసిన వీ టూ హెల్ప్ యుస్వచ్ఛంద సంస్థ




ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

సత్యవేడు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు హైదరాబాద్‌కు చెందిన "వీ టూ హెల్ప్ యు" నాన్-గవర్నమెంట్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బాలచంద్రారెడ్డి చేతుల మీదుగా టాపర్లకు ఈ పురస్కారాలను బహూకరించారు. పదో తరగతిలో 582 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన డి. నివేదాకు రూ.10,000, 494 మార్కులతో ద్వితీయ స్థానం సాధించిన వి. రమ్యకు రూ.7,500, అలాగే 487 మార్కులతో తృతీయ స్థానం పొందిన కే. భార్గవికి రూ.5,000 నగదు బహుమతిగా అందించారు. మంచి స్నేహాలతోనే ఉన్నత గుర్తింపు ఈ సందర్భంగా ముఖ్య అతిథి బాలచంద్రారెడ్డి మాట్లాడుతూ.. "ప్రతి ఒక్కరి వ్యక్తిగత, విద్యాపరమైన అభివృద్ధి వారు ఎంచుకునే స్నేహితుల పైనే ఆధారపడి ఉంటుంది. విద్యార్థులు ఎప్పుడూ మంచి, తెలివైన వారితో స్నేహం చేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని ఆకాంక్షించారు. ప్రణాళికా బద్ధమైన చదువుతోనే విజయం. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. భారతి మాట్లాడుతూ.. బాలికలు చదువుతో పాటు సంస్కారవంతంగా ఎదగాలని, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికా బద్ధమైన చదువు, మంచి పుస్తకాల పఠనం ద్వారానే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. పదో తరగతి ఉపాధ్యాయురాలు వి.వాణి మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థినులు మరింత కష్టపడి 500కు పైగా మార్కులు సాధించేలా ఇప్పటి నుంచే శ్రమించాలని ప్రోత్సహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థినులను ప్రోత్సహిస్తూ నగదు బహుమతులు అందజేసినందుకు "వీ టూ హెల్ప్ యు" సంస్థకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ పాఠశాల విద్యార్థులకు సహకారంఅందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేఖ, సుగుణ, ఢిల్లీ రాణి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# తొండంబట్టు క్వారీ అనుమతి రద్దు చేయాలని గ్రామస్తులు ధర్నా.. సిపిఐ మద్దతు



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం తొండంబట్టు పంచాయతీలోని అంబికాపురం. సిద్దాపురం. ఎంజీ నగర్ నాగనందపురం గ్రామాల మధ్యలో క్వారీ ఏర్పాటుకు నిరసనగా క్వారీ అనుమతులు రద్దు చేయాలని పై గ్రామాల ప్రజలు సుమారు 250 మంది వరదయ్యపాలెం తాసిల్దారు ఆఫీసు వద్ద ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు వీరికి మద్దతుగా సిపిఐ పార్టీ సత్యవేడు నియోజకవర్గం కార్యదర్శి అంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోరే ప్రభుత్వం మాదే అని ప్రచారం చేసుకుంటున్నా అధికార పార్టీ నాయకుల అండతో ఈ గ్రామాల మధ్య క్వారీ ఏర్పాటు చేసుకొనుటకు తొండంబట్టు గ్రామ సర్పంచ్ కి మీ పంచాయతీలో డ్రైనేజీ సిమెంట్ రోడ్లు వేస్తామని ఆశలు చూపెట్టి సంతకాలు తీసుకుని క్వారీకి మరియు క్రషర్ కు అప్లై చేసినట్టు తెలిసిందని ఇది అధికార పార్టీ నాయకుల దుర్మార్గపు చర్య అని వెంటనే ఆ క్వారీ ఏర్పాటు రద్దు చేయాలని చిన్ని రాజు డిమాండ్ చేశారు. ఎవరు అధికారంలో ఉన్న నష్టపోతున్నది పేదలు రైతులేనని. సత్యవేడు నియోజకవర్గంలో ఇసక గ్రావెల్ మట్టి చందనపకట్ల స్మగ్లింగ్ అక్రమ రవాణా నిర్వహిస్తున్నది అధికార పార్టీ నాయకుల అండ దండలతో నెనని ఈ నియోజకవర్గంలోని అధికార యంత్రాంగం పోలీస్ రెవెన్యూ మైనింగ్ ఫారెస్ట్ ఇరిగేషన్ తదితర అధికారులు ప్రజల పన్నులతో నెల నెల జీతాలు తీసుకుంటు న్నామని కనీస బాధ్యత కూడా గుర్తుపెట్టుకో కుండా అధికార పార్టీ నాయకులతో కలుసుకొని స్మగ్లర్లతో కుమ్మక్కై లక్షలాది రూపాయలు సంపాదించడానికి అలవాటు పడి సత్య వేడు నియోజకవర్గంలోని పేద ప్రజలు రైతుల జీవితాలతో చెలగాటమా డుతున్నారని ఇది తీవ్రమైన సామాజిక ద్రోహం అని దీన్ని మానుకోవాలని చిన్ని రాజా హెచ్చరించారు. పై ప్రజా వ్యతిరేక చర్యలను ఎక్కడికక్కడ ప్రజలే ప్రతిఘటిం చాలని లేకుంటే ఈ దుశ్చర్యలను అడ్డుకోవడం కష్టమని చిన్ని రాజు అభిప్రాయపడ్డారు. సత్యవేడు నియోజకవర్గం తమిళనాడుకు దగ్గరగా సరిహద్దులో ఉన్నందువల్ల ఈ ప్రాంతంలో ఉన్న చెరువులు గుంటలు ప్రభుత్వ భూములలో మట్టి గ్రావెల్ ఇసక అనుమతులు లేకుండా అధికారుల అండదండలతో తరలిస్తున్నారని దీన్ని దీనిని ప్రశ్నిస్తున్న గ్రామాల ప్రజలపై ఇప్పటికే అనే తప్పుడు కేసులు ఈ నియోజకవర్గంలో నమోదు చేయడం దుర్మార్గమని మనుషులను మనుషులుగా గుర్తించాలని మానవత్వంతో అధికార యంత్రాంగం వ్యవహరించాలని ఎవరు అధికారంలో ఉంటే వారికి తొత్తులుగా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమని ఇలాంటి చర్యలను అధికారులు మానుకోవాలని చిన్ని రాజు కోరారు ఈ నియోజకవర్గంలో గిరిజనులకు దళితులకు ఇతర పేదల భూములలో అక్రమంగా ఇసక గ్రావెల్ కంకర్ క్వారీలు క్రషర్లు అక్రమంగా ఏర్పాటు చేసుకుని కోట్లు సంపాదించడం మామూలు అయిపోయిందని ఈ విషయమై భారత కమ్యూనిస్టు పార్టీ జూలై ఆరో తేదీ నుండి 15వ తేదీ వరకు నియోజకవర్గంలో ప్రజలను చైతన్యవంతులు చేయడానికి పాదయాత్ర నిర్వహిస్తుందని ఆ సందర్భంగా ప్రజలను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని తెలియజేశారు ఈ ధర్నా పోరాట కార్యక్రమాల్లో గ్రామ ప్రజల తోటి గ్రామ సర్పంచ్ సురేష్. రఘు. బేబీ పోలయ్య గ్రామ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంగంపేట గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై విచారణ

## ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన పంచాయతీరాజ్ అధికారులు



ప్రజా భూమి ప్రతినిధి రైల్వే కోడూరు

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామపంచాయతీలో గత ఐదేళ్లుగా చేపట్టిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. గల్లా శ్రీనివాసులు చేసిన ఫిర్యాదు ఆధారంగా పంచాయతీరాజ్ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.వి. సాంబశివా రెడ్డి, చీఫ్ ఇంజనీర్ విజయకుమారి, ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో కలిసి గ్రామంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పథకాలు, ఇతర మౌలిక సదుపాయాల పనులతో పాటు వాటికి సంబంధించిన నిధుల వినియోగ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ కె.వి. సాంబశివా రెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనుల నాణ్యత, అమలు తీరు, రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా వ్యవస్థలు, నిధుల వినియోగానికి సంబంధించిన అంశాలపై సమగ్ర విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనులు, వాటి అమలు విధానం, ఖర్చు చేసిన నిధులపై అధికారులు ప్రత్యక్షంగా పరిశీలన జరపడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. విచారణ నివేదిక అందిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు మీడియా సమావేశంలో వెల్లడించారు.

# న్యాయ రంగంలో మరో మైలురాయి సాధించిన పులివర్తి సుధా రెడ్డి -- పాడిపేట టీడీపీ తరఫున హృదయపూర్వక అభినందనలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

న్యాయవాదిగా సర్టిఫికెట్ అందుకొని న్యాయ రంగంలో మరో కీలక అడుగు ముందుకు వేసిన పులివర్తి సుధా రెడ్డి కి పాడిపేట పంచాయితీ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, న్యాయవాదిగా మీరు పొందిన ఈ సర్టిఫికెట్ మీ కృషి, పట్టుదల, అంకితభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. లక్ష్యసాధన కోసం మీరు చేసిన నిరంతర శ్రమకు ఇది గొప్ప గుర్తింపని కొనియాడారు. సమాజ సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ న్యాయ రంగంలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని కోరుతూ అభినందనలు తెలియజేశారు. పాడిపేట పంచాయితీ తెలుగు దేశం పార్టీ తరఫున పులివర్తి సుధా రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె భవిష్యత్తు కార్యాచరణ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# నీట్ పున: పరీక్ష నిర్వహణపై చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

## నీట్ పున: పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టశీగా భద్రత మధ్య పకడ్బందీగా నీట్ పరీక్ష నిర్వహించాలి.




ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

నీట్ పున: పరీక్ష నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ లు, సంబంధిత అధికారులతో సమీక్షించగా.. తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్ఓ నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. రేపు జూన్ 21 వ తేదీన జరుగు నీట్ పున: పరీక్షను అత్యంత పారదర్శకంగా, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా నీట్ పరీక్షను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, రవాణా, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరీక్షా నిర్వహణలో భాగస్వామ్య శాఖలైన రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య ఆరోగ్య, విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్ టి ఏ వారితో సమన్వయం చేసుకొని పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. జిల్లాలో నీట్ పున: పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలో 9 కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఐఎస్ఎఫ్ తో వారితో సమన్వయం చేసుకొని పరీక్ష సజావుగా నిర్వహించేలా చూడాలన్నారు. నీట్ పున:పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి జిల్లా కలెక్టర్ తెలియజేశారు.

నీట్ పున: పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటలకు నుండి సాయంత్రం 5.15 గంటలకు వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 11: 00 గంటలకు రిపోర్టింగ్ సమయానికి హాజరు కావాలనీ, హాజరయ్యే అభ్యర్థులందరూ మధ్యాహ్నం 1:30 గంటలకు లోపు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. తదుపరి ఎవరికి అనుమతించడం ఉండదన్నారు. అభ్యర్థులు గమనించి సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలనీ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కలెక్టరేట్ ఏవో , ఎల్ డి ఎం గుంటూరు రవి కుమార్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# లాయర్‌గా చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధారెడ్డి

- విజయవాడ ఏపీ బార్ కౌన్సిల్‌లో 'ఎన్రోల్‌మెంట్' పట్టా స్వీకరణ
- మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోవాలి: పులివర్తి సుధారెడ్డి
- ప్రశ్నించే గొంతుకతో పాటు చట్టపరమైన అధికారం, న్యాయ పరిజ్ఞానం
- నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తల అభినందనల వర్షం

ప్రజా భూమి ప్రతినిధిచంద్రగిరి,
చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని (వెంకటమణి ప్రసాద్) సతీమణి పులివర్తి సుధారెడ్డి విజయవాడలో జరిగిన అధికారిక సమావేశంలో ఏపీ బార్ కౌన్సిల్ నుంచి న్యాయవాద ఎన్రోల్‌మెంట్ పట్టాను అందుకున్నారు. ఇటీవల చంద్రగిరి మండలంలోని కెఎంఎం కళాశాల పరీక్షా కేంద్రంలో ఆమె 'ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్--21' పరీక్షకు హాజరైన సంగతి తెలిసిందే. ఈ జాతీయ స్థాయి పరీక్షలో ఘన విజయం సాధించిన అనంతరం, విజయవాడలో బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారిక సమావేశంలో ఆమె న్యాయవాదిగా రిజిస్టర్ చేసుకుని, చట్టబద్ధంగా తన ఎన్రోల్‌మెంట్ సర్టిఫికేట్‌ను స్వీకరించారు.

నేటి నుంచి లాయర్ పులివర్తి సుధారెడ్డి:

లాయర్‌గా పట్టా పొందిన అనంతరం పులివర్తి సుధారెడ్డి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తన మనోభావాలను పంచుకున్నారు. "నేటి నుంచి నన్ను నేను లి'లాయర్ పులివర్తి సుధారెడ్డి'లి అని చెప్పుకోవడం ఎంతో గర్వంగా, సద్భావంగా ఉంది. నేటి పోటీ ప్రపంచంలో మహిళలుగా మనం అన్ని రంగాలలో



ముందుకు దూసుకుపోవాలి. ఒక మహిళగా, భార్యగా, తల్లిగా, అత్తగా కుటుంబ బాధ్యతలు చక్కబెట్టడంతో పాటు, అటు పుట్టింటికి, ఇటు మెట్టినింటికి గౌరవాన్ని తెచ్చేలా మనల్ని మనం ఎప్పటికప్పుడు మలుచుకుంటూ ముందుకు సాగాలి" అని ఆమె పిలుపునిచ్చారు.

తల్లిదండ్రులు, అత్తగారి ఆశయాల సాధన:

ఈ సందర్భంగా ఆమె తన కుటుంబ పెద్దలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "చదువుకు అంతం లేదు, ప్రతిదీ ఒక కొత్త ఆరంభమే.. ఏదైనా అనుకుంటే సాధించి చూపాలని మా నాన్నగారు ఎప్పుడూ చెబుతుండేవారు. లాయర్‌గా పట్టా అందుకుంటున్న ఈ శుభ తరుణంలో మా తండ్రిగారిని మనస్ఫూర్తిగా



గుర్తుచేసుకుంటున్నాను. అలాగే సమాజంలో నీకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు ఉండాలి, మనిషి చనిపోయేంత వరకు ఏదో ఒకటి సాధిస్తూనే ఉండాలని మా అత్తగారు కూడా ఎప్పుడూ ఆకాంక్షించేవారు. గతంలో కుటుంబ బాధ్యతలు, పిల్లల చదువులు, వ్యాపారాల వల్ల సమయం దొరకలేదు. కానీ ప్రస్తుతం నా భర్త పులివర్తి నాని ఎమ్మెల్యేగా బిజీగా ఉన్నారు. అలాగే వ్యాపార రంగంలో మా కుమారుడు వినీల్ బాబు అన్ని బాధ్యతలను చూసుకుంటూ నాకు పూర్తి మద్దతుగా నిలవడంతోనే నేను ఈరోజు నా పట్టుదల, కృషితో లాయర్ కాగలిగాను. ఈరోజు మా అత్తగారు బతికి ఉంటే ఎంతో సంతోషించేవారు" అని సుధారెడ్డి పేర్కొన్నారు.

ప్రశ్నించే గొంతుకతో పాటు అధికారం ఉండాలి:

సమాజంలో ప్రశ్నించడానికి కేవలం గొంతు ఒక్కటే ఉంటే సరిపోదని, చట్టబద్ధమైన అధికారం (న్యాయ పరిజ్ఞానం) కూడా తోడైతేనే అన్యాయాన్ని నిలదీసి, సామాన్యులకు న్యాయం చేయగలుగుతామని, అందుకే తాను ఎంతో పట్టుదలగా న్యాయ విద్యను అభ్యసించానని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని ఎంతో ఆదరించారని, ప్రజల నమ్మకానికి అనుగుణంగానే తాము కూడా నిరంతరం ప్రజల కోసమే మారుతూ, సేవ చేస్తూ వస్తున్నామని తెలిపారు. తన విజయానికి కారణమైన, ఎల్లప్పుడూ ప్రోత్సహించిన తన కుటుంబ సభ్యులకు, కుటుంబంతో సమానమైన పార్టీ కార్యకర్తలకు ఆమె ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు మరియు కార్యకర్తల అభినందనల వర్షం:

ఎమ్మెల్యే సతీమణిగా ఎంతో బిజీగా ఉంటూనే లాయర్ పట్టా సాధించడం పట్ల చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు, కుటుంబ సభ్యులు మరియు తమ కుటుంబంతో సమానమైన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా అభినందించారు.

# "పంట పొలాలను కాపాడుకుందాం పై అవగాహన ర్యాలీ"

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం
కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "పంట పొలాలను కాపాడుకుందాం రండి" కార్యక్రమాన్ని ( కేత్ బచావో అభియాన్) 'ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విద్యాలయం' చెందిన ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతి, ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలం లోని " కుప్పం బాదురు" గ్రామంలో "పంట పొలాలను కాపాడుకుందాం రండి" కార్యక్రమాన్ని, డా. వి. చంద్రిక సహ పరిశోధన సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి, డా. ఎ. రామకృష్ణా రావు, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఉ కో–ఆర్డినేటర్, జిల్లా ఏరువాక కేంద్రం, చిత్తూరు, డా. రెడ్డి కుమార్, వ్యవసాయ పరిశోధన స్థానం పెరుమాలపల్లి మరియు రైతు సాధికారిక సంస్థ సంయుక్తంగా కలిసి నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి డా. వి. చంద్రిక, సహ పరిశోధన సంచాలకులు మాట్లాడుతూ: రైతులు వేసవికాలంలో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రానికి పంపి వాటి ఫలితాలకు అనుగుణంగా ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు తమ పొలాలలో





రసాయనక ఎరువులు మరియు పురుగు మందులు విచక్షణ రహితంగా వేస్తున్నారని అందువలన సారవంతంగా ఉన్న భూములు అన్ని కూడా నిస్సారమైపోతున్నాయని రైతులకు తెలియజేశారు. కావున రైతులు రసాయనక ఎరువుల వినియోగం మరియు పురుగు మందులు వినియోగం తగ్గించుకొని, సేంద్రీయ వ్యవసాయం తో పంటలను పండించుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. రైతులు రసాయనక ఎరువులకు ప్రత్యామ్నాయంగా "జీవన ఎరువులు, (అజోస్ ఫైరిల్లమ్, అజటో బాక్టర్., రైజోబియం, పి.ఎస్.బి., కె ఎస్. బి., మరియు పచ్చి రొట్టె పంటలు( జనుము, జీలుగ, పిల్లి పెసర,అలసంద వంటి పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా "జీవ సంబంధమైన పురుగు మందులను" పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు . వ్యవసాయ పంటల సాగు ఖర్చు బాగా పెరిగిశీదని, అలాగే కూలీల సమస్య బాగా పెరిగిపోయిందని, అందువలన రైతులు ప్రత్యామ్నాయంగా "వ్యవసాయ యాంత్రీకరణ" వైపు మొగ్గు చూపాలని రైతు లను కోరారు. రైతులు ఉద్యానవన పంటలు, పండ్ల తోటలు మరియు సేంద్రియ మరియు సహజ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా. చంద్రిక, సహ పరిశోధన సంచాలకులు ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, తిరుపతి, వ్యవసాయ పరిశోధన స్థానం పెరుమాళ్ళపల్లి, జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ కళాశాల, బోధన సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, జిల్లా పరిషత్ హై స్కూల్, కుప్పం బాదురు విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది కలిసి రైతులు వ్యవసాయ పంట పొలాలను ఎలా కాపాడుకోవాలో మరియు 'ఎల్నినో" పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో 'స్లొగన్స్' మరియు 'ప్లే కార్డ్స్ ' మరియు 'పాటల' రూపంలో కుప్పం బాదురు గ్రామంలోని వీధులలో 'ర్యాలీ' గా ప్రదర్శన నిర్వహించి ఇంటింటికి కరపత్రాలను రైతులకు అంద జేసి రైతులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు, డా. ఖలీముల్లా, డా. మురళీకృష్ణ, డా. జాన్, డా. టి. ప్రతిమ డా. నాగ మాధురి, డాక్టర్ సరళ, డా. ప్రసాద్ మరియు సీనియర్ శాస్త్రవేత్తలు, శాస్త్రవేత్తలు, బోధన సిబ్బంది, రైతు సాధికారిక సంస్థ, సిబ్బంది మరియు రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా రెవెన్యూ డే వేడుకలు

- రెవెన్యూ డే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్
- రెవెన్యూ శాఖ సిబ్బంది టెక్నాలజీనీ, నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలి
- రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను అధికారులు పారదర్శకంగా అందించాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధితిరుపతి,
రెవెన్యూ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, టెక్నాలజీని అందిపుచ్చుకోవాలనీ జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు నిర్వహించిన రెవెన్యూ డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రెవిన్యూ దినోత్సవ వేడుకలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్‌ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు రోస్మండ్, శివశంకర్ నాయక్, రెవిన్యూ అసోసియేషన్ జిల్లాప్రెసిడెంట్ అయినా ఎస్. శివ ప్రసాద్ తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని శాఖల కంటే రెవెన్యూ శాఖ చాలా కీలకమైనదని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులకు మరియు సిబ్బందికి రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని రకాల సేవలతో పాటు రెవెన్యూకు సంబంధించిన సేవలను బరువుగా





కాకుండా బాధ్యతగా తీసుకొని సేవలు అందించాలన్నారు. రెవెన్యూకు సంబంధించిన నిర్ణయాలను తీసుకునేటప్పుడు ఖచ్చితంగా ఉండాలన్నారు. రెవిన్యూ శాఖలో పనిచేసే సిబ్బంది అధికారులు అందరూ సాంకేతిక ను అలవరచుకోవడంతో పాటు నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. అప్పుడే ప్రజలకు సులభతరంగా రెవెన్యూ సేవలను అందించవచ్చు అన్నారు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సేవలను అందించడం ప్రతి రెవెన్యూ అధికారి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, ఆక్రమణల నివారణ, రికార్డుల నవీకరణ



వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా పని చేయాలని పేర్కొన్నారు. రోజువారి రెవెన్యూ కార్యక్రమాల తో బిజీగా ఉంటారని విధులతోపాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని తెలిపారు. సిబ్బందికి అప్పగించిన పనులను సమయాన్ని సర్దుబాటు చేసుకొంటూ అంకితభావం తో సేవలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అసోసియేషన్ వారు తయారుచేసిన ఐడి కార్డులను కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ శాఖలో పనిచేసే అధికారులు మరి సిబ్బందికి జిల్లా కలెక్టర్ వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో పనిచేసిన విశ్రాంత ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. రెవిన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ మాట్లాడుతూ.. రెవున్యూ శాఖ ప్రాముఖ్యత గురించి తెలియజేసి ప్రభుత్వ ప్రాధాన్యత అనుగుణంగా ప్రజలతో స్నేహాభావశీతో రెవెన్యూ సమస్యలని సమర్థవంతగా పని చేయాలనీ! ప్రజల విశ్వాసమే రెవిన్యూ శాఖ కు నిజమైన గుర్తింపు అని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, తహసీల్దార్లు, రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివప్రసాద్, సెక్రెటరీ అశోక్ రెడ్డి, మండల స్థాయి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటియుసి డిమాండు

## - మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన ఏ ఐ టియుసి

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
మున్సిపాలిటీ కార్మికులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేతారి రాధాకృష్ణ మాట్లాడుతూ కార్మికులకు 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలికాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలిరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం అమలు చేయాలి పని ముట్లు, చేతి తొడుగులు, మాస్కులు, బూట్లు సకాలంలో సరఫరా చేయాలి అర్హులైన కార్మికులందరికీ ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి అదనపు పని భారం తగ్గించి, సరిపడా సిబ్బందిని నియమించాలి మున్సిపల్ ల్ సేవలను ప్రైవేటుపరం చేసే 673 జీవను వెనక్కి తీసుకోవాలి శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా కార్మికు



లకు అదనపు భారం పడతా ఉంది కొంతమేర కార్మికులకు దేవస్థానం నిధులు కేటాయించాలి మున్సిపాలిటీ కార్మికులు పట్టణ పారిశుధ్యానికి వెన్నెముక వంటివారని, వారి సమస్యలు పట్టించుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కమిషనర్ వినతి పత్రం స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి తొండ మల్లికార్జున్ వైయస్ మణి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కోగిల హరి యన్ జాను ఏఐటీయూసీ జిల్లా నాయకులు కత్తి రవి మునిచందు సిపిఐ మండల కార్యదర్శి శివకుమార్ ప్రజానాట్యమండలి చారులతో నాయకులు మురళి కొండమ్మ శారదమ్మ మధు మురళి పెద్ద సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

ప్రజా భూమి ప్రతినిధితిరుపతి.
స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం డీఎంహెచ్వో కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. డిపిఎమ్ఓ డాక్టర్ చత్ర ప్రకాష్ రెడ్డి, డీఐఓ డాక్టర్ శాంతకుమారి ఇతర ప్రోగ్రాం అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత మరియు స్వచ్ఛత గురించి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు అవగాహన




కల్పించాలని, పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని, తద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చెత్తాచెదారాలను రోడ్లమీద, బహిరంగ ప్రదేశాలలో, మురికి కాలువల్లో పడేయకుండా చెత్త బుట్టలను ఉపయోగించాలని, ఇంటి పరిసరాల్లో మురికి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. అనంతరం కార్యాలయ పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారాలను తొలగించి శుభ్రపరిచారు.

## ప్రజాభూమి కథనాలతో కదిలిన అధికారులు.. ఎన్టీఆర్ నగర్ మలుపు వద్ద వంతెన విస్తరణ పనులు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ,
తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని ఎన్టీఆర్ నగర్ మలుపు వద్ద ఉన్న ఇరుకైన వంతెన కారణంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో స్థానిక ప్రజలు వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ప్రజాభూమి పత్రికలో వరుసగా ప్రచురితమైన కథనాలకు స్పందించిన రోడ్లు భవనాలు శాఖ



అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. ప్రమాదాలకు నిలయంగా మారిన ఈ ఇరుకైన మలుపు వద్ద ఉన్న వంతెనను తొలగించి, వాహనాల రాకపోకలకు అనువుగా వెడల్పాటి నూతన వంతెన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ చర్యతో స్థానిక ప్రజలు, వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో వరదయ్యపాలెం మండలంలోని శ్రీ సిటీ లో ఉన్న పలు దిగ్గజ పరిశ్రమలకు ప్రయాణిస్తున్న నేపథ్యంలో ఇరుకైన వంతెన కారణంగా ఎదురెదురుగా వచ్చే వాహనాలు ఇబ్బందులు ఎదుర్కొనేవి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల సంఖ్య పెరుగుతుండేది. ఈ పరిస్థితిని గుర్తించిన అధికారులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. స్థానికులు మాట్లాడుతూ తమ సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన ప్రజాభూమి పత్రికకు, వెంటనే స్పందించి పనులు చేపట్టిన ఆర్ అండ్ బి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన వంతెన నిర్మాణం పూర్తయితే ప్రమాదాలు తగ్గి రాకపోకలు మరింత సురక్షితంగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు

## విద్యార్థి దశ నుండే స్వచ్ఛతపై అవగాహన కల్పించాలి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి
విద్యార్థి దశ నుండే పిల్లలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉందని ప్రముఖులు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్రలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఉపాధ్యాయుల నగర్ నందు పారిశుధ్యం పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్త కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ హరి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితరులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు శుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.








అందరూ ఆరోగ్యాకరంగా ఉండాలనే సదుద్దేశ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాలను స్వచ్ఛతపై పాఠశాల స్థాయి నుండే పిల్లలను అవగాహన కల్పిస్తే భావి తరాలను పరిశుభ్రమైన వాతావరణం అందించిన వారం అవుతామని అన్నారు. పాఠశాల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తే పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేసినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యామ్ సుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డిసిపి దేవి కుమారి, డి. ఈ. లు ప్రసాద్, మహేష్, రాజు, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో కందిపప్పు, చక్కెర ఎక్కడ..? తిరుపతి రూరల్ ప్రజల ఆవేదన

### – వెంటనే సరఫరా పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి"

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సివిల్ సప్లై రేషన్ దుకాణాల్లో కందిపప్పు, చక్కెర, గోధుమపిండి వంటి నిత్యావసర సరుకుల సరఫరా సక్రమంగా జరగడం లేదని తిరుపతి రూరల్ మండల



ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాడిపేట, వేమూరు, బ్రాహ్మణపట్టు, తిరుచానూరు పరిధిలోని పలు రేషన్ దుకాణాల్లో ఈ సరుకులు చాలా కాలంగా అందుబాటులో లేకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై రేషన్ దుకాణాల డీలర్లను ప్రశ్నిస్తే "ఈ నెలలో వస్తాయి", "తదుపరి నెలలో వస్తాయి" అంటూ సమాధానాలు చెబుతున్నప్పటికీ, చాలా కాలంగా కందిపప్పు అందడం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అలాగే చక్కెర సరఫరా కూడా క్రమంగా తగ్గిపోతుండటంతో పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. రేషన్ ద్వారా ప్రభుత్వం అందించే నిత్యావసర వస్తువులు ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, వాటి కొరత వల్ల అదనపు ఖర్చుతో బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కందిపప్పు, చక్కెర, గోధుమపిండి తదితర నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా నిరంతరాయంగా అందుబాటులోకి తీసుకురావాలని తిరుపతి రూరల్ మండల ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 21 జూన్ 2026

# ఏర్పేడు మండలంలో దొంగల హల్చల్..

- ఒకే గ్రామంలో 9 స్టార్టర్లు మాయం
- అముడూరు పంచాయతీ బండివానిపల్లిలో తెల్లవారుజామున చోరీ
- లబోదిబోమంటున్న రైతులు.. నిఘా పెంచాలని డిమాండ్





ప్రజాభూమి ప్రతినిధి :ఏర్పేడు మండల కేంద్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో దొంగలు రెచ్చిపోతున్నారు. రాత్రి వేళల్లో వ్యవసాయ మోటార్ల వద్ద కాపలా లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. తాజాగా శనివారం తెల్లవారుజామున మండలంలోని అముడూరు పంచాయతీ పరిధిలో గల బండివానిపల్లి గ్రామంలో ఒకేసారి ఐదు స్టార్టర్లు దొంగతనానికి గురికావడం స్థానిక రైతుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. బాధిత రైతులు గ్రామస్థుల కథనం ప్రకారం.. బండివానిపల్లి గ్రామ పరిధిలోని పొలాల్లో రైతులు ఎప్పటిలాగే రాత్రి వేళల్లో మోటార్లకు స్టార్టర్లు ఆన్ చేసి ఉంచారు. అయితే శనివారం తెల్లవారుజామున సుమారు 4 నుంచి 5 గంటల సమయంలో గుర్తుతెలియని దొంగలు పొలాల్లోకి చొరబడ్డారు.



గ్రామానికి చెందిన రైతు గుండాల సుబ్బరామయ్య కు చెందిన తోటల్లోని ఏకంగా 9 స్టార్టర్లను దొంగలు దర్జాగా విరగ్గొట్టి ఎత్తుకెళ్లారు. అలాగే అదే గ్రామానికి చెందిన బండి వెంకటేశ్వర్లు , పరమాల పొందయ్య , పరమాల గంగయ్య లకు చెందిన వ్యవసాయ మోటార్ల స్టార్టర్లను కూడా దొంగలు అపహరించుకుపోయారు. ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు స్టార్టర్లు మాయమవ్వడం చూసి లబోదిబోమన్నారు. ఒక్కో స్టార్టర్ వేల రూపాయల విలువ చేస్తుందని, పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలా దొంగలు పడి ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఏర్పేడు పోలీసులు ఈ చోరీలపై స్పందించి, నిఘా పెట్టి, తమకు న్యాయం చేయాలని బండివానిపల్లి గ్రామ రైతులు విద్యుత్ శాఖ అధికారులుకు రైతుల పైన దయ తలచి ఇదివరకే రెండు మూడుసార్లు దొంగలు వైర్లు కట్ చేసుకుని పోవడం స్టార్టర్లు ఎత్తుకొని పోవడం జరిగింది. మీకు విషయం తెలియజేశాము. విద్యుత్ శాఖ అధికారులు పోలీసు అధికారులు ఆ రోడ్డు వైపున సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు సహకరిస్తారని రైతులందరూ కోరుతున్నాము. రైతుల బాగుంటే రాష్ట్రం బాగుంటదని ప్రతి ఒక్కరు అనే ఈ మాటను గౌరవిస్తూ మాకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నాము.

## తిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక.. ఆ ఉచిత దర్శన టోకెన్ల జారీ వేళల్లో మార్పు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుమల శ్రీవారి భక్తులకు సర్వదర్శనానికి సంబంధించి టీటీడీ ప్రతిరోజూ తిరుపతిలోని మూడు ప్రాంతాల్లో ఎస్ఎస్డీ టోకెన్ల జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. టీటీడీ ఎస్ఎస్డీ టోకెన్ల జారీ చేస వేళల్లో మార్పులు చేశారు. మొన్నటి వరకు వేసవి సెలవుల కారణంగా రద్దీ కనిపించింది.. అందుకే ఇప్పటివరకు అర్ధరాత్రి సమయంలో టోకెన్లు జారీ చేసేవారు. ప్రస్తుతం రద్దీ తగ్గుముఖం పట్టడంతో టోకెన్ల జారీ వేళల్లో మార్పులు చేశారు.. శుక్రవారం నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకే జారీ ప్రక్రియను ప్రారంభించారు. టీటీడీ అధికారులు తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో భక్తులకు 12 వేల టోకెన్లను జారీ చేశారు. ఇటు శ్రీవారి మెట్టు మార్గంలో కాలినడకన వెళ్లే భక్తుల కోసం మరో 2 వేల టోకెన్లు అందజేశారు. భక్తులు ఆధార్ కార్డు చూపించి భక్తులు ఈ టోకెన్లు తీసుకోవచ్చు.

అమ్మవారి తెప్పోత్సవాలు

తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో జూన్ 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్న తెప్పోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను టీటీడీ జేఈవో డా ఏ శరత్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ అధికారులతో కలిసి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఉత్సవాలకు విచ్చేసే వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, దర్శన సౌకర్యాలు తదితర అంశాల్లో పకడ్బందీ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తెప్పోత్సవాల్లో వినియోగించే తెప్పల ఫిట్‌నెస్‌ను పూర్తిగా పరిశీలించి ట్రయల్ రన్ నిర్వహించాలని జేఈవో సూచించారు. అలాగే విద్యుద్దీపాల కాంతులతో, పుష్పాల అలంకరణలతో తెప్పలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జేఈవో తెలిపారు. ఈ కార్యక్రమాలు భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నాయని పేర్కొన్నారు. అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పద్మావతి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని జేఈవో భక్తులను కోరారు. జూన్ 25న రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి తెప్పోత్సవం, జూన్ 26న శ్రీ సుందరరాజస్వామివారి తెప్పోత్సవం, జూన్ 27 నుంచి 29 వరకు శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవం నిర్వహిస్తారు. గజవాహన, గరుడవాహన సేవలు ప్రత్యేక ఆకర్షణ. జూన్ 28వ తేదీ రాత్రి 8.30 గంటలకు గజవాహన సేవ, జూన్ 29వ తేదీ రాత్రి 8.30 గంటలకు గరుడవాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం ప్రతిరోజూ ఆలయ మాడవీధుల్లో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తనుంది.

## చోకింగ్ ని గుర్తిద్దాం. ప్రాణాలనుకాపాడుదాం

### ఎంజీఎం స్కూల్ టీచర్ లకు చోకింగ్ పై అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఎంజీఎం స్కూల్ టీచర్ లకు చోకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు అన్నం తినే సమయం లో అన్నవాహిక లో సమస్య తలెత్తినపుడు పిల్లలని ఆ సమస్య నుండి కాపాడుటకు తగిన సలహాలను ఇవ్వడమే ఈ చోకింగ్ ముఖ్య ఉద్దేశ్యం. ఈ చోకింగ్ గురించి శ్రీకాళహస్తి లోని ప్రతీ పాఠశాల నందు ఉపాధ్యాయులకు ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమం నిర్వహించి పిల్లలను ప్రాణాప్రాయం నుండి కాపాడాలని వారికి కావలసిన సూచనలను, సలహాలను తెలియచేసారు. ఎంజీఎం హాస్పిటల్స్ చిన్న పిల్లల డాక్టర్ ఉమామహేశ్వర్ రావు ఈ చోకింగ్ గురించి వివరించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ. ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమం శ్రీకాళహస్తి లోని ప్రతీ పాఠశాల యందు ఉపాధ్యాయులకు నిర్వహించి ప్రతీ విద్యార్థి కి అవసరమగు సమయం లో ఉపయోగపడాలనే సదుద్దేశ్యం తో ఈ చోకింగ్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ తెలియచేసారు. క్రమంలో ఎంజీఎం డాక్టర్లు ఎంజీఎం స్కూల్ టీచర్లు సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహారాష్ట్ర తెలుగు పాఠ్యాంశాలుగా బాలు గేయాలు



ప్రజా భూమి ప్రతినిధి : తొట్టంబేడు
దిగువ సాంబయ్య పాళెం ఫౌండేషన్ స్కూల్ ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కయ్యూరు బాలసుబ్రమణ్యం రాసిన బాలగేయాలు మహారాష్ట్ర తెలుగు పాఠ్యాంశాలుగా ఈ సంవత్సరం తీసుకుంది. రెండవ తరగతిలో "బేష్ అని పొగడాలి" 3 లో తరగతి లో "ఆటలంటే మాకిష్టం" అను రెండు గేయాలు తెలుగు వాచకం లో పాఠ్యాంశాలుగా గా చేర్చారు. ఈ మేరకు మహారాష్ట్ర బాల భారతి తెలుగు అకాడమీ ప్రత్యేక అధికారి డాక్టర్ తులసి భరత్ భూషణ్ సమాచారం అందించారని బాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఒకటవ తరగతిలో సీతాకోక చిలుక గేయాన్ని తీసుకున్నారని, ఈ సంవత్సరం రెండు,మూడు తరగతులో తాను రాసిన గేయాలు పాఠ్యాంశాలుగా చేర్చడం చాలా ఆనందంగా ఉందని మహారాష్ట్ర తెలుగు అకాడమీ వారికి ధన్యవాదాలు అని అన్నారు. పలువురు బాలుకి అభినందనలు తెలిపారు.

## కమాండ్ కంట్రోల్ సెంటర్ చొరవతో భక్తునికి తప్పిపోయిన బ్యాగు అప్పగింత



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి
తిరుమలకు దర్శనార్థం వచ్చిన తెలంగాణకు చెందిన భక్తుడు శ్రీ వంగ మల్లేష్ గౌడ్ అలిపిరి చెక్‌పాయింట్ (స్కానర్) వద్ద తన బ్యాగును అనుకోకుండా మరచిపోయారు. వెంటనే ఆయన తిరుపతి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫిర్యాదు చేయగా, సిబ్బంది సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా బ్యాగును తీసుకెళ్లిన వాహనంను గుర్తించి, తిరుమల కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. దీనితో శ్రీ మల్లేష్ గౌడ్ రాత్రి 11:30 గంటలకు తిరుమల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన సిబ్బంది వాహనాన్ని ట్రేస్ చేసి, తెల్లవారుజామున 3:30 గంటలకు బాలాజీ గెస్ట్ హౌస్ నెం.4 వద్ద ఆ వాహనంలోని భక్తులను గుర్తించారు. వారిలో శ్రీ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, స్కానింగ్ సమయంలో పొరపాటున ఆ బ్యాగు తమ వద్దకు వచ్చిందని, స్వామివారి దర్శనం కోసం వచ్చినట్లు తెలిపారు. అనంతరం బ్యాగును పరిశీలించగా అందులోని అన్ని వస్తువులతో పాటు 50 గ్రాముల బంగారం కూడా యథాతథంగా ఉండటంతో, బ్యాగును వంగ మల్లేష్ గౌడ్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా భక్తుడు కమాండ్ కంట్రోల్ సెంటర్ సిబ్బంది చొరవ, అప్రమత్తతకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల లోనే విద్యార్థులను నమోదు చేయండి

### - మండల విద్యాశాఖ అధికారి ముని తిరుమలయ్య పిలుపు




ప్రజా భూమి ప్రతినిధి : తొట్టంబేడు
ప్రభుత్వ పాఠశాలలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు మూడు జతల యూనిఫాం, బ్యాగ్, షూ ,బెల్ట్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు మధ్యాహ్న భోజనం తోపాటు మిల్లెట్ చిక్కి, గుడ్డు, రాగి జావా అందుబాటులో ఉంటాయని కావున చియ్యవరం గ్రామంలోని తల్లిదండ్రులు విద్యార్థులు అందరినీ ఆదర్శ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల చియ్యవరంలో చేర్పించాలని ఎంఈఓ 2 మునితిరుమలయ్య తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదర్శ ప్రాథమిక పాఠశాల, చియ్యవరం నందు ఈ రోజు శ్రీకాళహస్తి ప్రైవేటు పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు అడ్మిషన్ అయినసందర్భంగాఉపాధ్యాయులని అభినందించారు. ఈకార్యక్రమంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయలు దేవేంద్ర పెరిమిడి , క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మునస్వామి రెడ్డి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు గంగారావు , రాజేంద్రప్రసాద్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వైసీపీ నేతను పరామర్శించిన దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి
శ్రీకాళహస్తి మండలంలోని పెంకలపాడు గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు వాలాజి మునికృష్ణ ప్రమాదవశాత్తు పడి కాలు విరగడంతో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. శనివారం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆసుపత్రికి వెళ్లి మునికృష్ణను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి సురేష్, మొగరాల గణేష్, ప్రసాద్, సాయి, సుధీర్ పాల్గొన్నారు.



## రైతులకు సరఫరా చేయాల్సిన వస్తువులను దొడ్డి దారిన అమ్ముకోకండి..



ప్రజా భూమి ప్రతినిధి సూళ్లూరుపేట.
యూరియా కొరతను వెంటనే నివారించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలి -- మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య. యూరియా కొరతతో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, నెల్లూరు నియోజకవర్గ సమన్వయకర్తలతో కలిసి సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ, వరి నాట్లు పూర్తయినప్పటికీ రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమన్నారు. ఆన్‌లైన్ విధానంలో ఎరువుల పంపిణీ కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎకరానికి పరిమిత సంఖ్యలో మాత్రమే యూరియా బస్తాలు ఇవ్వడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకుని జిల్లాలో యూరియా కొరతను పూర్తిగా నివారించాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతాంగానికి అండగా నిలుస్తుందని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని కిలివేటి సంజీవయ్య స్పష్టం చేశారు.

## మినీ గురుకులం లో ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవం

### - ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా నెల్లూరు జిల్లా గూడూరు మినీ గురుకులంలో ఇంటర్నేషనల్ యోగ డే ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతథిగా శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ మరియు తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల అందరితో యోగా గురువు రాజ్ కుమార్ శిష్యులు అసిస్టెంట్ యోగా ట్రైనర్ ఎస్కే షహీన్, యోగా ట్రైనర్ చాంద్ షహీర్ విద్యార్థులకు యోగా ఆసనాలు మరియు ప్రాణయాయము చేయించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనము నుండే యోగ మీద మక్కువ పెంచుకొని ప్రతిరోజు దినచర్యగా యోగాసనాలు చేస్తే ఆరోగ్యంగా ఉండేందుకు మరియు జ్ఞాపకశక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందని అన్నారు. కావున మీరందరూ ప్రతి రోజు యోగా, ధ్యానం, క్రీడలను దిన చర్యగా పాటించి ఇష్టపడి చదివి భవిష్యత్తులో మీరందరూ ఉన్నత స్థితికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్, ఎస్కే షహీన్, చాంద్ సహీర్ ,లావణ్య , అంకమ్మ ,పద్మావతి, విద్యార్థునులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## రాస్ ఆధ్వర్యంలో టైలరింగ్ పై ఉచిత శిక్షణ






ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.
రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరకంబాడిలోని రాస్ ప్రాంతీయ కార్యాలయం నందు జన శిక్షణ సంస్థ సహకారంతో 20 మంది మహిళలకు ఉచితంగా టైలరింగ్ పై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిం ది. ఈ కార్యక్రమానికి రాస్ డైరెక్టర్ నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేశా రు. 20 మంది మహిళ లు 90 రోజుల పని దినాల ప్రకారం రోజుకు రెండు గంటలు టైలరింగ్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం పామరంభించడం జరిగింది. తదుపరి రాస్ డైరెక్టర్ నాగరాజు. మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన కోసం మహిళ సంఘాలలో పొదుపు అప్పుల తో పాటు మహిళా సాధికారత కోసం రాస్ సంస్థ అనేక కార్యక్రమాలను మహిళలకు అందిస్తుందని, తద్వారా కుటుంబానికి తమ వంతు ఆర్థిక సంపాదనలో భాగస్వామ్యం అవ్వగలదని, పిల్లలకు మంచి ఆరోగ్యం, విద్య అందించాలని తెలియజేసారు. తదుపరి టైలరింగ్ కు అవసరమైన పనిముట్లను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు పసుపు, కుంకుమ సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో జన్ శిక్షణ సంస్థ అధికారి సుధాకర్, రాస్ అధికారులు రవి, రామానుజులు, అన్బలగన్, స్వాతి, ఉష, శంకరయ్య మరియు ట్రస్టీలు సుధ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా విజయానికి రెండేళ్లు

### - కలియుగ దైవం శ్రీ వెంకన్నకు మొక్కులకై-"బొజ్జల రిషితా రెడ్డి" పాదయాత్ర..! - దారి పొడుగునా బ్రహ్మరథం..!



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
రాష్ట్రంలో కూటమిపాలన రావడంతోపాటు శ్రీకాళహస్తిలో తన భర్త బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయం సాధించాలని ఏడుకొండల వెంకటేశ్వరునికి మొక్కుకున్నారు. ఆపదమొక్కులవాడు అనుగ్రహించాడు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అఖండ మెజారిటీతో విజయం సాధించారు. రెండేళ్ల ప్రజా రంజక పాలన పూర్తి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ కలియుగ దైవం శ్రీ ఏడుకొండల స్వామికి మొక్కులు చెల్లించుకోవడం కోసం శనివారం ఉదయం 04.గంటలకు స్వగ్రామం ఊరందూరు నుంచి కాలినడకన పాదయాత్రగా తిరుమలకు బయలుదేరారు. ఆమె వెంట టిడిపి నాయకులు, తెలుగు మహిళలు పాదయాత్రగా బయలుదేరారు. దారి పొడవునా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బలిజ నాయకులు కోలా ఆనంద్ అన్నకి

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డుమ్ము రాయల్



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
బలిజ నాయకులు మరియు కూటమి నాయకులు కోలా ఆనంద్ జన్మదిన సందర్భంగా జనసేన నాయకులు కుప్పాల వెంకటేష్ (డుమ్ము రాయల్) మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్‌ని శాలువాతో సత్కరించి ఘనంగా అభినందించారు. అలాగే ఆనంద్ జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తన వంతు సేవలు అందించారు. ప్రజాసేవలో కోలా ఆనంద్ అందిస్తున్న సేవలను కొనియాడిన కుప్పాల వెంకటేష్ (డుమ్ము రాయల్), ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని ముందుకు సాగే నాయకుడిగా కోలా ఆనంద్ అన్న గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న అన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బలిజ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో ముందస్తు యోగ డే దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
గూడూరు పట్టణ సమీపంలోని శారదా నగర్ లో ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో ఆదివారం యోగా డే పురస్కరించుకొని ముందస్తు యోగా డే వేడుకలు శనివారం పాఠశాల మైదాన ప్రాంగణంలో విద్యార్థులచే నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే పలు యోగ ఆసనాలు వేయించి యోగ వలన కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యోగా వలన అనేక లాభాలు ఉన్నాయన్నారు. యోగ చేయడం వలన శారీరిక దృఢత్వంతో పాటు అనారోగ్యాల బారిన పడకుండా నిత్య ఆరోగ్యవంతులుగా ఉంటారని పేర్కొన్నారు. అదేవిధంగా యోగా చేయడం వలన మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉంటూ నిత్యం ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు యోగ ఎంతో దోహదపడుతుందన్నారు. యోగ వలన శరీరం కూడా ఎంతో సునాయాసంగా ఉంటూ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా శరీరం ఉంటుందని ఆయన వివరించారు దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే యోగాసనాలపై శ్రద్ధ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సుధేష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ నమశివాయ, హెడ్మాస్టర్ సురేష్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 11

ఆదివారం 21 జూన్ 2026

# పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి :

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఆంధ్రప్రదేశ్ మునిసివల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర సమితి పిలుపు మేరకు మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గూడూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే. నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వాప్తంగా పారిశుధ్య కార్మికుల కొరత తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుధ్య, ఇంజనీరింగ్ విభాగ సేవలను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు అప్పచెప్పే విధానాలను విడనాడాలన్నారు.కోర్టు తీర్పు మేరకు ఒప్పంద, పొరుగు సేవల కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బీ. గోపి మాట్లాడుతూ గూడూరు మునిసిపాలిటిలో కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.





ప్రధాన డిమాండ్లు

మునిసిపల్ కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇళ్ల స్థలాలు, ఇల్లు కేటాయించాలన్నారు. 1953 నుండి ఇప్పటివరకు ఉన్న అనవాయితీని పునరుద్ధరించి కార్మికులకు న్యాయం చేకుర్చాలన్నారు. చనిపోయిన, పదవి విరమణ పొందిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. సంక్షేమ పథకాలన్నీ కార్మికులందరికీ అమలు చేయాలన్నారు. పెరుగుతున్న జనాభా, విస్తీర్ణం ప్రకారం అదనపు సిబ్బందిని నియమించాలన్నారు. గ్రాడ్యుటి చట్టం మేరకు కార్మికులందరికీ గ్రాడ్యుటిని అమలు చేయాలన్నారు. పీఆర్సీని నియమించి, 30 శాతం మధ్యంతర భృతిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు మొత్తం వెంటనే చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కోర్టు తీర్పులను అనుసరించి చెల్లించాలన్నారు. జీవోఎంఎస్ 25 ప్రకారం మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. స్వీపింగ్ మిషన్లతో పని సక్రమంగా జరగడంలేదని, అధిక వ్యయం ఖర్చు పెట్టినా ఫలితం లేకుందన్నారు.. ఆ స్థానంలో ఆ వ్యయంతో కార్మికులను నియమించి పనులు చేయించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మున్సిపల్ కార్యాలయం ఎదుట సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ సోమశేఖర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సహాయ కార్యదర్శి షేక్ జమాలుల్లా, పట్టణ కన్వీనర్ సునీల్ యాదాల, మున్సిపల్ కార్మిక సంఘం కార్యదర్శి రాఘవయ్య, నాయకులు సంపూర్ణమ్మ, ప్రభావతి, వెంకట కృష్ణ, ప్రసాద్, శ్రీలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పీ. యస్వంత్, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో కల్తీ ఆహారం, కుళ్ళిన మాంసం విక్రయాలపై సమగ్ర విచారణ జరపాలి - జిల్లా కలెక్టర్‌కు సీపీఎం, సీపీఐ నాయకుల వినతి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి నగరంలో వరుసగా వెలుగులోకి వస్తున్న కల్తీ ఆహారం, నాసిరకం మాంసం, చేపల విక్రయాల ఘటనలు ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొంటూ సీపీఎం, సీపీఐ నాయకులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ ఆహార మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి. సుబ్రహ్మణ్యం, సీపీఐ నగర కార్యదర్శి జె. విశ్వనాథం, సీపీఎం నగర కార్యదర్శి కె. వేణుగోపాల్ మాట్లాడుతూ గత పది రోజులుగా తిరుపతి నగరంలో వరుసగా బయటపడుతున్న ఘటనలు ఆహార భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని బట్టబయలు చేస్తున్నాయని అన్నారు. పి.పి. చావడిలో నెలల తరబడి నిల్వ ఉంచిన మేక తలలు, కాళ్లు, మేక మాంసం కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లడం, ఎస్వీ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద కుళ్లిపోయిన ఆహార పదార్థాలను వండి విక్రయించడం, చేపల మార్కెట్‌లో కుళ్లిపోయిన చేపలు, పురుగులు పట్టిన చేపలను విక్రయించడం, తాజాగా కేఎఫ్‌సీలో నాసిరకమైన ఆహార పదార్థాలు, కుళ్లిన మాంసం బయటపడడం వంటి ఘటనలు ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఆహార భద్రతా శాఖ, ఆరోగ్య శాఖ అధికారులు ఎక్కడ తనిఖీలు నిర్వహించినా గుట్టలుగా కుళ్లిపోయిన ఆహార పదార్థాలు బయటపడుతున్నాయని, ఇది విడివిడిగా జరిగిన ఘటనలు కాకుండా నగరవ్యాప్తంగా విస్తరించిన కల్తీ ఆహార మాఫియా కార్యకలాపాలకు నిదర్శనమని అన్నారు. తిరుపతికి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు, పర్యాటకులు వస్తుంటారని, వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తిరుపతిలో జరుగుతున్న కల్తీ ఆహారం, నాసిరకం మాంసం విక్రయాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా జోక్యం చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఆహార భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ఆదర్శప్రాయమైన శిక్షలు విధించాలని కోరారు. జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కల్తీ ఆహారం, నాసిరకం మాంసం విక్రయాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు నిర్వహించాలని సీపీఎం, సీపీఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, ఈ అంశాన్ని అత్యంత సీరియస్‌గా పరిగణిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. కల్తీ ఆహారం, నాసిరకం మాంసం విక్రయాలపై సమగ్రమైన విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య రక్షణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యురాలు పి బుజ్జి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు బి. పవిత్ర, కె. తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



# నెల్లూరు జిల్లా లో మరో కిలాడి లేడీ బత్తల రజితఏరమ్మ బోగాతం బట్టబయలు??

- లేడీ డాన్ స్వగ్రామం నెల్లూరు జిల్లా కలువాయి మండలం చవటపల్లి గ్రామం
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ రజిత బాధితులు
- ఉద్యోగాలు పేరిట అనేకమంది వద్ద కోట్ల రూపాయలు లూటీ
- ఎట్టకేలకు అరెస్ట్ చేసిన సైదాపురం పోలీసులు
- గత కొన్ని సంవత్సరాలుగా మాయమాటలతో నిరుద్యోగులను మోసం చేస్తున్న రజిత

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

రజిత మోసం లో తండ్రి వెంకటేశ్వర్లు,ప్రియుడు చందు,మరో పోలీసు అధికారి ప్రమేయం ఉన్నట్టు బాధితులు ఆరోపణలు. ఎస్బిఐ లో ఉద్యోగం పేరిట కలిచేడు గ్రామానికి చెందిన పూజారి చందన వద్ద 52,64,023 రూపాయలు తీసుకుని మోసం చేసిన కేసులో అరెస్టైన రజిత. అరెస్ట్ లు సరే రికవరీ ఉంటుందా,బాధితులకు న్యాయం జరుగుతుందా చూడాలి. లేడీ డాన్ లకు నిలయంగా నెల్లూరు జిల్లా..రాష్ట్రం లో సంచలనం రేపిన లేడీ డాన్ నిడిగుంట అరుణ,గూడూరు టిడ్కో గృహాల్లో హత్య కేసులో అరెస్ట్ అయిన కోట మండలంకు చెందిన మహిళ,హౌసింగ్ బోర్డులో వామపక్ష నాయకుడు పెంచలయ్య హత్య కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన గంజాయి డాన్ ఒకరు, ఇప్పుడు ఉద్యోగాల పేరిట కోట్లు కొల్లగొట్టిన రజిత వీరంతా పోలీసులు అరెస్ట్ తో బయటపడ్డ లేడీ డాన్‌లు..ఇంకా ఎంతమంది తెరచాటున ఉన్నారో.

రాపూరు సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు....

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం పోలీసు స్టేషన్ లో రాపూరు మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఉద్యోగుల పేట మోసం చేస్తున్న రజిత అనే యువతిని అరెస్టు చేసినట్టు సీఐ తెలిపారు... పూర్తి వివరాలు చూసుకుంటే నెల్లూరు జిల్లా సైదాపురం మండలం కలిచేడు గ్రామానికి చెందిన పూజారి చందన అనే మహిళ కలువాయి మండలం చవటపాలెం గ్రామానికి చెందిన రజితఏరమ్మ అని మహిళ తనకు స్టేట్ బ్యాంకులో ఉన్నత స్థాయి అధికారులతో పరిచయాలు ఉన్నాయని వారి ద్వారా జనరల్ మేనేజర్ ఉద్యోగం ఇప్పిస్తానని పోలీసు వెరిఫికేషన్, కార్డు,అపాయింట్మెంట్ లెటర్ లు ఇప్పిస్తానని విడతల వారీగా 52 లక్షల రూపా యలు నగదు తీసుకొని నకిలీ అపాయింట్మెంట్ లెటర్, ఐడి కార్డు, ఈ మెయిల్స్,నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చి మోసం



చేసిందని అది గ్రహించి డబ్బులు అడిగితే సమాధానం చెప్పకుండా,తిరిగి బెదిరిస్తూ ఉండడంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైదాపురం పోలీస్ స్టేషన్ లో రజితపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న సైదాపురం పోలీసులు విచారణ చేసి రజిత డబ్బులు తీసుకున్నది వాస్తవమని తేలడం తో రజితఏరమ్మ ను అరెస్ట్ చేశామని ఈ మోసం వ్యవహారం లో ఇతరుల ప్రమేయం పై కూడా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు శ్రీనివాసరావు తెలిపారు, ఇదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరు చెప్పినా నమ్మవద్దని అలా ఎవరైనా చెప్తే 112,1930 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐతెలిపారు...

లేడీ డాన్ రజితఏరమ్మ..మోసాలకు కేరాఫ్...

ఈ లేడీ డాన్ రజత బాధితులు రెండు రాష్ట్రాల్లోనూ ఉన్నట్లు తెలుస్తుంది, రజిత మోసాల్లో ప్రధానంగా ఈమె ప్రియుడు చందు అనే వ్యక్తి పూర్తిగా సహకరించినట్టు, రజిత కుటుంబ సభ్యుల పాత్ర కూడా ఉన్నట్టు తెలుస్తుంది.. గత మూడు సంవత్సరాలుగా పదుల సంఖ్యలో బాధితులు అనేక పోలీస్ స్టేషన్లో రజితపై ఫిర్యాదులు చేసినప్పటికీ లేడీ డాన్ కు ఓ పోలీసు అధికారి సహకారం వల్ల బాధితులపైనే కొందరు పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేసే వారిని మీరు ఎలా మోసపోతారు అంటూ ఎదురు ప్రశ్నించే వాళ్ళని, కడుపుతో ఉన్న మహిళలు పసిబిడ్డలను ఎత్తుకుని గతంలో నెల్లూరు,కడప జిల్లా ల్లో ఎస్పీ కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని ఎట్టకేలకు లేడీ డాన్ రజిత అరెస్టుతో కొంత ఊరట చెందినప్పటికీ రజితకు ఇచ్చిన డబ్బులు తిరిగి ఎలా రికవరీ చేసుకోవాలి అనేది బాధితులకు పెద్ద ప్రశ్నక మిగిలిపోయింది, పోలీసులు పెద్ద మనసు చేసుకొని లోతుగా దర్యాప్తు చేసి రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు...

# చుక్కల భూములకు సంబంధించి కీలక ప్రకటన

## 10-15 రోజుల్లో చుక్కల భూములకు విముక్తి

ప్రజా భూమి ప్రతినిధి అమరావతి.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త.. చుక్కల భూములకు సంబంధించి కీలక ప్రకటన వచ్చింది. త్వరలో 1.90 లక్షల ఎకరాల చుక్కల భూమికి విముక్తి కల్పిస్తామన్నారు రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్. 10-15 రోజుల్లో చుక్కల భూములకు విముక్తి లభిస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్పష్టమైన యాజమాన్య హక్కులు లేకుండా రెవెన్యూ రికార్డుల్లో యజమాని కాలమ్‌లో చుక్కలు పెట్టి భూముల్ని వదిలేశారు.. ఈ భూముల్ని చుక్కల భూములుగా పిలుస్తారు. ఈ భూమి ప్రభుత్వానిదా, ప్రైవేట్ వ్యక్తులదా అనేది స్పష్టత లేకపోవడంతో వివాదాలు ఉన్నచోట అధికారులు చుక్కలు పెట్టారు. ఈ భూములపై ఎవరికి హక్కులు ఉన్నాయో క్లారిటీ లేకపోవడంతోనిషేధిత జాబితాలో చేర్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెవెన్యూ శాఖలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్. ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడమే లక్ష్యంగా కీలక నిర్ణయాలు తీసుకున్నాని తెలిపారు. గత రెండేళ్లలో రెవెన్యూశాఖలో కొత్తగా తీసుకొచ్చిన సంస్కరణలు, లక్ష్యాలను వివరించారు. భూములు, రిజిస్ట్రేషన్లు, రీసర్వేకు సంబంధించి ఇబ్బందులు తొలగిపోయాయి అన్నారు. రీసర్వే 2.0ను నిర్వహించి భూయజమానులు పాస్ పుస్తకాలకు జారీ చేశామన్నారు. అలాగే 1.33 లక్షల ఎకరాల గ్రామ సర్వీస్ ఇనాం భూములకు విముక్తి కల్పించామన్నారు. ఇతర భూ సమస్యల్ని కూడా పరిష్కరించామన్నారు. త్వరలో ఫ్రీహోల్డ్ సమస్యను పరిష్కరిస్తామని.. 22ఏపై గతంలో ఇచ్చిన మెమో కన్నా ఇంకా బెటర్ మెమో ఇస్తామన్నారు. అధికారులు ఓ గ్రామానికి నెలలో నాలుగు రోజులు వెళ్లి అక్కడ ప్రజల సమస్యలు పరిష్కించేలా కార్యక్రమం చేపట్టామన్నారు మంత్రి అనగాని. గత ప్రభుత్వ హయాంలో రీసర్వే చేయించగా.. ఈ భూములకు సంబంధించి ఏకంగా రాష్ట్రవ్యాప్తంగా 7.5 లక్షల ఫిర్యాదులు వచ్చాయన్నారు. అందుకే రీసర్వే చేసిన తర్వాత భూహక్కుదారుల ఈకేవైసీ తీసుకుని పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నాము అన్నారు. ఈ పాస్‌బుక్‌లపై రాజముద్ర, హక్కుదారు ఫోటో, ఖాతా నంబర్, క్యూఆర్ కోడ్ ప్రింట్ చేసి ఇస్తున్నామన్నారు. అన్‌సెటిల్డ్ ఎస్టేట్, ఇనామ్ భూముల సమస్యల్ని పరిష్కరించామన్నారు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి స్లాట్ బుకింగ్ విధానం అమలు చేస్తున్నామని.. కేవలం 10 నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తున్నామన్నారు. ఒకవేళ తప్పుడు రిజిస్ట్రేషన్లు చేస్తే వాటిని రద్దు చేసే అధికారం కలెక్టర్లకు ఇచ్చామన్నారు మంత్రి సత్యప్రసాద్. గతంలో జరిగిన తప్పుడు రిజిస్ట్రేషన్లను కూడా రద్దు చేసే అధికారం కూడా ఇస్తామన్నారు. ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి స్పెషల్ సాఫ్ట్‌వేర్ తీసుకొచ్చి పరిశీలిస్తున్నాము అన్నారు. అలాగే రాష్ట్రంలో భూమల మార్కెట్ ధర పెంచే ప్రతిపాదన లేదన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల్ని ప్రోత్సహించే ఉద్దేశంతోనే ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చామన్నారు. అందుకే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్.



## రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కోలాఆనంద్,కు, శుభాకాంక్షలు తెలియజేసినా, సొంగా పురుషోత్తం.

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

మా అన్న గారు అయినా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,కోలా ఆనంద్,పుట్టిన రోజు సందర్భంగా దుశ్యాలువాలతో సత్కారించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో , సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని మరియు అత్యునత స్థాయిని అధిరోహించాలని శుభాకాంక్షలు తెలిపిన సొంగ పురుషోత్తం రేణిగుంట మండల ప్రధానకార్యదర్శి, భాస్కర్ రేణిగుంట మండల ఉపాధ్యక్షులు, ఆనంద్ రేణిగుంట మండల ఓ,బీ,సీ మోర్చా అధ్యక్షులు,మండల కార్యవర్గ సభ్యులు హరీష్, ఉదయ్ పాల్గొన్నారు.





## అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్వుల పంపిణీ: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి,తిరుపతి,

తిరుపతి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆధునీకరించే దిశగా జిల్లా యంత్రాంగం కీలక అడుగు వేసింది. శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐ.ఏ.ఎస్. జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి జె. వసంతా బాయితో కలిసి జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇండక్షన్ (విద్యుత్) స్టవ్వులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం గురించి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐ.ఏ.ఎస్. మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్ల లభ్యతతో సంబంధం లేకుండా, త్వరితగతిన, సురక్షితమైన వాతావరణంలో అంగన్‌వాడీ పిల్లలకు, గర్భిణులకు పౌష్టికాహారాన్ని వండి వడ్డించేందుకు ఈ ఇండక్షన్ స్టవ్వులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పర్యావరణహితమైన, పొగలేని వంట గదుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని అన్ని కేంద్రాలకు వీటిని అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



**ముఖ్య అతిథులు మరియు భాగస్వామ్యం:** ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి శ్రీమతి వసంతా బాయి, డిపార్ట్‌మెంట్ సూపరింటెండెంట్ శ్రీమతి రోహిణి బాయి, ఇతర ముఖ్య అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. లబ్ధిదారులైన అంగన్‌వాడీ కార్యకర్తలకు కలెక్టర్ స్వయంగా ఇండక్షన్ స్టవ్వులను అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిర్ణయం వల్ల వంట చేయడం మరింత సులభతరం అవుతుందని, సమయం ఆదాఅవుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

## జాతీయస్థాయి విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

ఇటీవల దిల్లీలో జరిగిన ఇన్స్పైర్ మనక్ జాతీయ స్థాయి పోటీలలో గెలుపొంది ఈ నెల 28వ తేదీ నుండి జూలై 4వ తేదీ వరకు జపాన్ లోని సకురా పట్టణం లో నిర్వహించే అంతర్జాతీ య పోటీలకు హాజరవుతున్న రేణిగుంట మండలం గుత్తి వారి పల్లి జిల్లా పరిషత్ విద్యార్థిని గొల్లపల్లి రేష్మ ను శనివారం రోజు తిరుపతి జిల్లా కలెక్టర్, డా. వెంకటేశ్వర్ ఐ,ఏ ఎస్ , తన చాంబర్ లో అభినందించి ఘనంగా, సన్మానించి సీతారాముల కాంస్య విగ్రహమును బహూకరించారు. తిరుచానూరులోని భువనేశ్వరి విద్యానికేతన్ లో పదవ తరగతి చదువుతున్న ఎం. ధన్యశ్రీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహించే జాతీయ స్థాయి పెయింటింగ్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు జిల్లా కలెక్టర్, మెమొంటోతో సత్కరించారు. ధన్యశ్రీ తను స్వయంగా గీసిన కలెక్టర్ , పెన్సిల్ ఆర్ట్ చిత్రాన్ని బహుకరించగా.., ఆ చిన్నారిని అభినందిస్తూ, తను ప్రతిగా వెంకటేశ్వర స్వామి కాంస్య విగ్రహాన్ని బహుకరించి పదవ తరగతిలో అత్యంత మార్కులు సాధించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కె, వి, ఎన్, కుమార్, విద్యార్థులు ఇరువురిని అభినందించి మేమంటో మరియు దూశాలువ తో సన్మానించారు. డీఈఓ గారు మాట్లాడుతూ రేష్మ తిరుపతి జిల్లాకు గర్వకారణమని రేష్మ శాస్త్రవేత్త కావాలనే కోరిక నిజం కావాలని కోరుకుంటున్నాను అన్నారు. జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్ మాట్లాడుతూ జపాన్ కు నలుగురు విద్యార్థులు ఎంపిక కాగా అందులో రేష్మ ఒకరని తెలియజేశారు. ఈ ఘనత సాధించడానికి చేయూత అందించిన గైడ్ టీచర్ మునిరెడ్డి బయాలజీ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డిని అభినందించారు



## నానెప్పనగర్ లో అన్నదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని నానెప్ప నగర్ డి.రవిశంకర్ ఆధ్వర్యంలో సద్గురు శ్రీ యోగి నారేయణ సేవా సమితి నిత్య అన్నదాన కేంద్రంలో శనివారం అన్నదానం నిర్వహించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చక్రధర్ తన తండ్రి చెన్నకృష్ణ వర్ధంతి సందర్భంగా పాదాచారులు, పేదలకు అన్నదానం చేశారు. అదే విధంగా రహమత్ పురం సర్కిల్ లో ఉన్న బాలసదన్ బడి పిల్లలకు కూడా భోజన వసతి కల్పించారు.ఈ కార్యక్రమంలో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, డి.గొల్లన్న రూరల్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ భాను తేజ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కోడ్ ఆఫ్ అట్లాస్ లో బిట్ విద్యార్థుల ప్రతిభ -అభినందించిన యాజమాన్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కోడ్ ఆఫ్ అట్లాస్ -2026 హ్యాకథాన్‌లో హిందూపురం సమీపంలోని బిట్ డిప్లొమా కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. గోరంట్లలోని బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 24 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ "కోడ్ ఆఫ్ అట్లాస్-2026" లో బిట్ డిప్లొమా ఫైనల్ ఇయర్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు కైఫ్, జవాద్, యాసీన్ తమ సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలు, జట్టు సమన్వయంతో 4వ స్థానాన్ని సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా బిట్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. చంద్ర మోహన్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందిస్తూ కృషి, పట్టుదల, అంకితభావాన్ని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా విద్యా, సాంకేతిక, వృత్తిపరమైన రంగాలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సాధించిన ఈ ఘన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచి, మరింత ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రేరణ కలిగించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది.



## దళిత యువకుడు క్రాంతి అకాల మరణం వెనుక నిజాలు బయటపెట్టాలి-సిఐ నాగరాజును కఠినంగా శిక్షించాలి

**దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**

ప్రజాభూమి,పులివెందుల



విజయవాడ కృష్ణలంక సిఐ నాగరాజు వేధింపులకు దళిత యువకుడు పేరు పోగు క్రాంతి అకాల మరణం పై పూర్తి విచారణ జరగాలని, క్రాంతి అకాల మరణం వెనుక ఉన్న నిజాలను బయటపె ట్టాలని, సిఐ నాగరాజును కఠినంగా శిక్షించాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షు డు డాక్టర్ కోలా ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ క్రాంతి మరణం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని ఆయన అన్నారు. దళితులను ఇంకా చిన్న చూపు చూస్తూనే ఉన్నారన్నారు. రాజ్యాంగం రాసిన అంబేద్కర్ మాటలను పక్కనపెట్టి ఇష్టానుసారంగా దళితులపై దౌర్జన్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులే అన్యాయం చేస్తే దళితులు ఎవరికి చెప్పుకోవాలని ఆయన అన్నా రు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సిఐ నాగరాజును కఠినంగా శిక్షించాలన్నారు. బాధ్యులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. క్రాంతి కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## మచిలీపట్నంలో కోలాహలంగా మంత్రి కొల్లు రవీంద్ర బర్త్‌డే వేడుకలు

**నియోజకవర్గం వ్యాప్తంగా మిన్నంటిన సేవా కార్యక్రమాలు.. వందలాది మంది మధ్య సందడిగా వేడుకలు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పుట్టిన రోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. వేలాది మంది కార్యకర్తల కోలాహలం, మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ సేవా కార్యక్రమాలతో బందరు నగరం పండుగ వాతావరణాన్ని తలపించింది. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, ఎక్సైజ్, మైనింగ్ ఉద్యోగుల సమక్షంలో మంత్రి కేక్ కట్ చేశారు.నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు నాపై చూపిస్తున్న ఆదరాభిమానాల ముందు ఎంత కష్టమైనా చిన్నదిగా అనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పని చేస్తోంది. నా చివరి శ్వాస వరకు ప్రజల సేవకే అంకితమవుతా.

సేవా పథంలో.. బర్త్‌డే వేడుకలు (ప్రధాన విశేషాలు):కార్మికులకు తోడ్పాటు: బందలదొడ్డిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పాల్గొని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు తోపుడు బండ్లు, నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

విద్యార్థులకు అండ: జార్జికారనేషన్ ప్రభుత్వ పాఠశాల, దేశాయిపేట హైస్కూల్, హైనీ ఎడ్యుకేషనల్ సొసైటీల్లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి.. స్కూల్ బుక్స్, యూనిఫాం, పుస్తకాల కిట్స్ పంపిణీ చేశారు.

మైనార్టీల సంక్షేమం: ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ హసీం బెగ్ ఆధ్వర్యంలో పేదలకు నిత్యావసరాలు అందించారు. రాజుపేట కొత్త మసీదు మదర్సా విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. జారీ ఆస్థానంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ఉచిత వైద్య శిబిరాలు: 26వ డివిజన్‌లో ఎండీ జిలానీ ఆధ్వర్యంలో, 50వ డివిజన్‌లో పడమట నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపులను ప్రారంభించి పేదలకు మందులు పంపిణీ చేశారు.



అన్నదాన వితరణ: కోనేరు సెంటర్ (మోటమర్రి బాబా ప్రసాద్ ఆధ్వర్యంలో), 44వ డివిజన్ (మంచాల రాంబాబు ఆధ్వ ర్యంలో) పలు చోట్ల అన్నదాన కేంద్రాలను మంత్రి ప్రారంభించి, స్వయంగా భోజనాలు వడ్డించారు.SPECIAL HIGHLIGHT: బందరు కుర్రాడికి మంత్రి సత్కారం! హార్ట్‌ఫుల్‌నెస్ ప్రీమియర్ లీగ్ రన్నరప్ 'తేజ ప్రమోద రామచంద్ర'మచిలీపట్నంకు చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు కంది శ్యామలాదేవి గారి మనుమడు తేజ ప్రమోద రామచంద్ర క్రీడారంగంలో అద్భుత ప్రతిభ కనబరిచారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, కోచ్ పుల్లెల గోపీచంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక 'హార్ట్‌ఫుల్‌నెస్ ప్రీమియర్ లీగ్'లో రన్నరప్‌గా నిలిచి బందరు కీర్తిని చాటారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర.. ప్రమోద రామచంద్రను ప్రత్యేకంగా అభినందించి, ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంత్రి ఆకాంక్షించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ- చిన్నారులకు అందుతున్న సదుపాయాల పరిశీలన

- శ్రీ వృషభాచలేశ్వర దేవస్థానం చైర్మన్ పీవీ. రమణ



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని చింతలమడుగు పల్లెలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పీవీ. రమణ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న పోషకాహారం, మౌలిక వసతులు, పరిశుభ్రతను పరిశీలించారు. అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడి కేంద్రాల నిర్వహణ, ఎదురవుతున్న సమస్యలు, అవసరమైన సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం, విద్య అందేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి ఆరోగ్యం, చదువుపై ఆసక్తి, రోజువారీ కార్య కలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, కేంద్రాల అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పీవీ. రమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు స్వర్ణలత, భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ ఆయా పాల్గొన్నారు.

## యోగాతో సమాజం ఆనందంగా.. సుసంపన్నంగా..

### వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**- యోగాను ప్రతిఒక్కరూ ప్రతి రోజూ ఆచరించాలి**

**- జీవనశైలి వ్యాధులను ఎదుర్కొనే మహత్తర శక్తికి యోగాకుంది**

**- యోగా పోటీల్లో విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను**

**- ప్రభుత్వ చొరవలో విజేతలు కూడా భాగస్వాములు కావాలి**



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో విజేతలుగా నిలిచినవారికి శుభాకాంక్షలు తెలియజేస్తు న్నానని.. మన ప్రాచీన భారతీయ సంస్కృతికి, జీవన విధానానికి యోగా ఒక ప్రతీక అని.. మన మునులు, రుషులు వారి విజ్ఞానాన్ని, అనుభవాన్ని రంగరించి యోగాను మనకు వారసత్వ సంపదగా అందించారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. యోగాంధ్ర-2026లో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో యోగా పోటీలు జరిగాయి. రాష్ట్రస్థాయి పోటీలు ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి డాన్‌బోస్కో స్కూల్లో జరిగాయి. ఈ పోటీల్లో దాదాపు 1,600 మంది పాల్గొన్నారు. వీరిలో 108 మంది విజేతలుగా నిలిచారు. వీరికి శనివారం మంత్రి సత్యకుమార్ యాదవ్, శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తదితరులు జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రాచీన ఘన వారసత్వ సంపదను విశ్వవ్యాప్తం చేసేందుకు గౌరవ ప్రధానమంత్రి మొదట్నుంచి విశేష కృషిచేస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల కోట్లాది మంది ప్రయోజనం పొందుతున్నారన్నారు. యోగాతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, సృజనాత్మకత పెరగడమే కాకుండా ఏకాగ్రత కూడా పెరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఆరోగ్యకర వృద్ధాప్యానికి యోగా థీమ్‌తో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ప్రతిరోజు 45 నిమిషాలు యోగాభ్యసనకు కేటాయించాలన్నారు. యోగాచరణతో డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి జీవనశైలి వ్యాధులను కట్టడి చేయొచ్చ న్నారు. ప్రజారోగ్యాన్ని సంరక్షించడంలో ప్రభుత్వం చేస్తున్న చర్యల్లో నేటి యోగాపోటీల విజేతలు కూడా భాగస్వామ్యం వహించాల్సిన అవసరం ఉందన్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన కాకుండా మనం మనల్ని కాపాడుకుంటూ మన కుటుంబాన్ని కాపాడుకుంటూ మన సమాజాన్ని కూడా కాపాడుకునే క్రమంలో ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు పెరుగుతున్న ఆదరణకు భారతదేశపు ప్రాచీన రుషులు, మునులు అందించిన జ్ఞానమే కారణమని పేర్కొన్నారు. యోగా సాధన వల్ల ఆరోగ్యం మాత్రమే కాకుండా మనసు, శరీరం మధ్య సమన్వయం ఏర్పడి మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఉత్సాహం పెరుగు తాయని వివరించారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తూ ప్రజాసేవలో నిరంత రం చురుగ్గా ఉండడం అందరికీ ఆదర్శమని అన్నారు. యోగా మనిషిలో క్రమశిక్షణను పెంపొందించి జీవిత లక్ష్యాలను సాధించేందుకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి రోజుకు కనీసం ఒక గంట సమయం కేటాయించి యోగా సాధన చేస్తే ఆరోగ్యపరంగా, మానసికంగా మరింత దృఢంగా మారగలరని తెలిపారు.సెకండరీ హెల్త్ డైరెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు మాట్లాడుతూ.. యోగా భారత దేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వారసత్వమని పేర్కొన్నారు. గత ఏడాది విశాఖపట్నంలో లక్షలాది మంది పాల్గొని రికార్డులు సృష్టించడం గర్వకారణమన్నారు. యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి దోహదపడుతుందని, ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన యువతే దేశాభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సమన్వయ అధికారులు డా. సుజాత, డా. కృష్ణవేణి, డా. సుకన్య, జిల్లా ఆయు ష్ అధికారి డా. రత్నప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో వైభవంగా అన్నదాత సుఖీభవ

**- పీఎం కిసాన్ నిధుల పంపిణీ మచిలీపట్నం మండల రైతులకు ₹5.13 కోట్ల ఆర్థిక సాయం: AMC ఛైర్మన్ కుంచె నాని'ఫ్రేమ్‌వర్క్ ఫెర్టిలైజర్ సేల్స్ యాప్' ద్వారా ఎరువుల పంపిణీకి శ్రీకారం: గోపు సత్యనారాయణ**



మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి మచిలీపట్నం మండలం తాళ్లపాలెం గ్రామంలో శనివారం 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ (2026-27)' మొదటి విడత నిధుల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాగిత వెంకటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో.. మచిలీపట్నం ఏఎంసీ (AMC) ఛైర్మన్ కుంచె నాని ముఖ్యఅతిథిగా విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. కూటమి ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వమని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.

ఒక్క క్లిక్‌తో.. లబ్ధిదారుల ఖాతాల్లోకి కోట్లాది రూపాయలుసభలో ఏఎంసీ ఛైర్మన్ కుంచె నాని (నానీ బాబు) మాట్లాడుతూ, మచిలీపట్నం మండల వ్యా ప్తంగా రైతు సంక్షేమం కోసం భారీగా నిధులు జమయ్యాయని లెక్కలతో సహా వెల్లడించారు. పీఎం కిసాన్ (PM Kisan)6,814 మందికి ₹ 1,36,00,000 (కోటి 36 లక్షలు)అన్నదాత సుఖీభవ7,526 మందికి ₹ 3,76,00,000 (3 కోట్ల 76 లక్షలు)మొత్తం (మండల వ్యాప్తంగా) 14,340 మందికి ₹ 5,13,00,000 (5 కోట్ల 13 లక్షలు)"మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతలను ఆదుకునేందుకు ప్రాధాన్యతనిచ్చింది. మచిలీ పట్నం మండలంలోనే రూ.5.13 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేయడం నిజమైన రైతు రాజ్యానికి నిదర్శనం."యాప్ ద్వారా ఎరువుల సరఫరా.. జిల్లోనే పైలట్ ప్రాజెక్ట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులు సుభిక్షం గా ఉండటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమ న్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసేం దుకు సరికొత్త టెక్నాలజీని వాడుతు న్నట్లు చెప్పారు. 'ఫ్రేమ్‌వర్క్ ఫెర్టిలైజర్ సేల్స్ యాప్' ద్వారా జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్‌గా రైతుల కు కావలసినంత మేరకు ఎరువులను ప్రభుత్వం సరఫరా చేయనుండటం శుభసూచకమని ఆయ న పేర్కొన్నారు. అధికారులు - ప్రజాప్రతినిధుల సమక్షంలో..ఈ కార్యక్రమం యావత్తును సీనియర్ నాయకులు లంక శేషగిరిరావు దగ్గరుండి పర్యవేక్షించారు.

వ్యవసాయ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ జ్యోతిరమణి, డిప్యూటీ డైరెక్టర్ నాగభూషణం రైతులకు ఆధునిక వ్యవ సాయ విధానాలపై విలువైన సందేశాన్ని అందించారు.ఈ భారీ బహిరంగ సభలో నాయ కులు కాటమ్ మధు, తలారి సోమశేఖర్, కొనకల్ల నాగరాజు, రాంబాబు, వెంకటేశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి (AO) ఎం. రామ్ కుమార్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు (VAAs) మరియు తాళ్లపాలెం, పరిసర గ్రామాల రైతులు వందలాదిగా తరలివచ్చి విజయవంతం చేశారు.



## రెవెన్యూ అధికారులకు సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి, గూడూరు

"రెవెన్యూ డే" ను పురస్కరించుకొని గూడూరు తహసీల్దారు వారి కార్యాలయం నందు, జిల్లా కలె క్టరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వారి ఆదేశములు ప్రకారం విధి నిర్వహణ లో క్రియాశీలం గా పనిచేసి రిటైర్ అయిన రెవెన్యూ సిబ్బందిని సన్మానించి, గౌరవించడమైనది. ఈ కార్యక్రమం నందు రెవెన్యూ శాఖ విశిష్టత గురించి మరియూ ప్రజలకు ఈ శాఖ ద్వారా అందు వివిధ రకాల సేవలను గురించి తెలుపుచూ, ప్రజలకు పుట్టిన సర్టిఫికెట్ నుండి మరణించిన సర్టిఫికెట్ వరకు, ఆధార్ నుండి భూములకు భూదార్ నెంబర్ కేటాయించేవరకు, అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూముల నిర్ధారణ నుండి భూముల కేటాయింపు వరకు, ప్రకృతి విపత్తుల నుండి మానవాళి తప్పిదాల వరకు, బానిస సంకెళ్ళ నుండి స్వేచ్ఛగా ఇంటికి పంపే వరకు, రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఇన్ని రకాల సేవలను నిర్వహిస్తున్న రెవెన్యూ శాఖ ను ఉద్దేశించి ఒక రోజును ప్రభుత్వం కేటాయించడం ఆనందదాయకమని పేర్కొన్నారు.

## గాదే సాయి కుటుంబానికి అన్ని విధాల జనసేన అండగా నిలుస్తుంది



**గాదే సాయి కుటుంబాన్ని పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను**

### త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు



జగ్గయ్యపేట, ప్రజా భూమి

గాదే సాయి కుటుంబానికి జనసేన పార్టీ పూర్తిస్థాయి అండగా నిలబడుతుందని , న్యాయం త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదే సాయి కుటుంబ సభ్యులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను శనివారం పరామర్శించారు. నివాసానికి వెళ్లిన ఉదయభాను గాదే సాయి తల్లిని పరామర్శించారు కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా సామినేని ఉదయ భాను మాట్లాడుతూ, గాదే సాయి కుటుంబానికి జరిగిన అన్యాయం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సమగ్ర విచారణ కు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. వాస్తవా లు వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టు బడి ఉందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఘటనను అత్యంత సీరియ స్‌గా పరిగణిస్తున్నారని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గాదే సాయి కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తరఫున పూర్తి భరోసా కల్పిస్తున్నామని ఉదయభాను తెలిపారు. కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా జనసేన పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు మరియు గాదే సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## టీడీపీ విజయోత్సవ ర్యాలీకి జన ప్రభంజనం

**మంత్రి రాంప్రసాద్ రెడ్డి పనితీరుకు ప్రజల స్పందనే నిదర్శనం**

**కొమరా వెంకట నరసయ్య**

ప్రజాభూమి, ఒంటిమిట్ట:

తెలుగుదేశం పార్టీ రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రాయచోటి పట్టణంలో నిర్వ హించిన విజయోత్సవ ర్యాలీకి భారీ స్పందన లభించిందని రాష్ట్ర మాజీ కల్లుగీత కార్మికుల సంఘం డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలిపారు. పట్టణ పురవీధులు టీడీపీ నినాదాలతో మార్మోగాయని పేర్కొన్నారు.

అట్టడుగు స్థాయి ప్రజలకు సైతం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో గతంలో పరిష్కారం కాని అనేక సమస్యలను రెండేళ్లలో పరిష్కరించడం వల్లే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులతో మంత్రి చిత్తశుద్ధిపై ప్రజలకు విశ్వాసం ఏర్పడిందన్నారు. శనివారం జరిగిన విజయోత్సవ ర్యాలీ ఉమ్మడి కడప జిల్లాలోనే ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని కొమరా వెంకట నరసయ్య పేర్కొన్నారు.




Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# ఆత్రేయపురంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లు



## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా 'యోగాంధ్ర' కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్రేయపురం మండలంలో నిర్వహించనున్న 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షతన మండలంలోని పీఈటీలు, వ్యాయామ ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న 'యోగాంధ్ర' కార్యక్రమం ఏర్పాట్లు, నిర్వహణపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. మండల పరిధిలో జరగనున్న ఈ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. విద్యార్థులతో పాటు ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న ఆయన, కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖాధికారి పి.వి. ప్రసాదరావు, డిప్యూటీ ఎంపీడీఓలు కే. రమేష్‌బాబు, పి.వి.ఆర్.కె. రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, మండల పరిషత్ సిబ్బంది, మండలంలోని వివిధ పాఠశాలల పీఈటీలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిజమైన అభివృద్ధికి నిదర్శనం



**ప్రజాభూమి ప్రతినిధి - చాట్రాయి**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో రెండేళ్ళ కూటమి పాలన నిండైన సంక్షేమానికి చిరునామా అని, నిజమైన అభివృద్ధి కి నిదర్శనమని నూజివీడు నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు అన్నారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నూజివీడులో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖా మాత్యులు కొలుసు పార్థ సారథి ఆధ్వర్యంలో జరిగిన భారీ బైక్ ర్యాలీ, బహిరంగ సభకు చాట్రాయి మండలం,చనుబండ గ్రామం నుండి శనివారం మోరంపూడి శ్రీనివాస రావు, నక్కా రాము, కందుల కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 100 మోటార్ సైకిళ్ళతో పార్టీ జెండాలు కట్టుకుని, టోపీలు పెట్టుకొని, టీ షర్టులు ధరించి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షుడు మోరంపూడి శ్రీనివాస రావు, నియోజక వర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నక్కా రాము, మాజీ ఎంపీపీ కందుల కృష్ణలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ రెండు సంవత్సరాల కాలంలో సూపర్ సిక్స్ హామీలలో చాలావరకు అమలు చేశారని కొనియాడారు. మంత్రి పార్థసారధి కృషితో నూజివీడు నియోజక వర్గంలో సంక్షేమం వెల్లి విరుస్తోందని, అభివృద్ధి పరుగులు తీస్తుందని ప్రశంసించారు. ప్రజలు మళ్ళీ కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో కోటమీ ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే బడేటి చంటి

**ప్రజాభూమి - ఏలూరు**



అంగన్‌వాడీ కేంద్రాలే చిన్నారుల ప్రాథమిక విద్య, ఆరోగ్య వికాసానికి పునాదులని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. శనివారం చోడిదిబ్బలోని నవయుగ స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వంటశాల, బాత్‌రూమ్‌లను పరిశీలించి, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఆహారం నాణ్యతపై చిన్నారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చంటి మాట్లాడుతూ, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు.కేంద్రాల్లో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.మెనూ ప్రకారం ఆహారం అందించడంతో పాటు ఐసీడీఎస్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.చోడిదిబ్బ అంగన్‌వాడీ కేంద్రంలో అందుతున్న సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

## వైఎస్‌ఆర్ పార్టీ ఆధ్వర్యంలో కామవరపుకోట చెక్ పోస్ట్ వద్ద హోరెత్తిన నిరసన



**ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు ఇన్చార్జ్ కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ అక్రమ అరెస్టు కు ఈరోజు చెక్ పోస్ట్ నందు నిరసన కార్యక్రమం చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు సూచనల మేరకు కామవరపుకోట మండల అధ్యక్షులు రాంకల సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కల్చల సెక్రటరీ సాయినా కనకరాజు, వీరిశెట్టి గూడెం మాజీ సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు, టౌన్ ప్రెసిడెంట్ బొల్లు వెంకట సత్యనారాయణ, సచివాలయం 1 ప్రెసిడెంట్ తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, ఏలూరు జిల్లా అంగన్వాడి మహిళా విభాగం అధ్యక్షులు సాయిల స్వాతి, 15వ వార్డు మెంబర్ పోరంకి ప్రశాంతి, మండల వైస్ ప్రెసిడెంట్ మేడంకి విజయరాజు, మండల వైస్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి సూర్యప్రకాష్ రావు,మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు సిద్దిరాజు, స్టేట్ ఎస్టీ సెల్ సెక్రటరీ భీమిరెడ్డి వెంకన్న బాబు, తడికలపూడి గ్రామ పార్టీ అధ్యక్షులు వెర్రి శీను, సీనియర్ నాయకులు కోలా విష్ణు,అంకాలంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు గోపాలకృష్ణ, రామన్నపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి మోహన్ రావు, మండల యూత్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం యాదవ్, పంచాయతీ వింగ్ అధ్యక్షులు జొడాల వెంకట్, కరటూరి మిథున్ చక్రవర్తి, సచివాలయం 3 ప్రెసిడెంట్ ఆడమిల్లి అచ్చయ్య, కనికల్ల యేసు పదం,18 వ వార్డు మెంబర్ కంచర్ల రాంబాబు, బట్ట పున్నయ్య, దప్పసాని వెంకటేశ్వరరావు, మిడత మారయ్య, దవులూరి వెంకటరమణ, మేడంకి బుజ్జి, సాక వెంకటరత్నం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లూరి ప్రభాకర్ రావు, చింతపల్లి ఏసు పాదం, అచ్యుత్ రావు, కాలాబత్తుల ప్రశాంత్, నాగళ్ళ సీతారాంబాబు, ములకాల రాంబాబు కంచర్ల చిన్నా నిట్ట నాగ మధ, చింతపల్లి సత్యం, సోషల్ మీడియా అధ్యక్షులు పీటర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఆహ్వానం



**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 7 గంటలకు ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో యోగా దినోత్సవ వేడుకలు మరియు ప్రత్యేక యోగా కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు ఆగిరిపల్లి మండల అభివృద్ధి అధికారి అబ్దుల్ సలాం తెలిపారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధ్యాయుల విభేదాల ప్రభావమా..?

### సీతారామపురం ప్రభుత్వ పాఠశాల నుంచి సుమారు 40 మంది విద్యార్థుల వలస

**ప్రజాభూమి ప్రతినిధి - విజయవాడ**

ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాల నుంచి శనివారం సుమారు 40 మంది విద్యార్థులు టీసీలు తీసుకుని ప్రైవేట్ పాఠశాలల్లో చేరినట్లు సమాచారం. గతంలో సుమారు 60 మంది విద్యార్థులతో కళకళలాడిన ఈ పాఠశాల ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గిపోవడంతో మనుగడపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఎనిమిదో తరగతి వరకు నడుస్తున్న ఈ పాఠశాలలో మిగిలిన కొందరు విద్యార్థులు కూడా టీసీల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య నెలకొన్న విభేదాలు, పరస్పర సమన్వయ లోపం విద్యా వాతావరణంపై ప్రతికూల ప్రభావం చూపిందనే అభిప్రాయాలు గ్రామంలో వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులకు ఇంగ్లీష్‌తో పాటు ఇతర సబ్జెక్టుల్లో సరైన బోధన అందడం లేదనే కారణంతోనే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు తరలిస్తున్నారని సమాచారం. ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం తగ్గడానికి అంతర్గత సమస్యలే కారణమయ్యాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఇదే పరిస్థితి మండలంలోని ఇతర ప్రభుత్వ పాఠశాలల్లోనూ తలెత్తకుండా విద్యాశాఖ అధికారులు వెంటనే జోక్యం చేసు కుని పరిస్థితినిసమీక్షించి, పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి విద్యార్థులను తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగించేలా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఓటరు జాబితా సవరణలో ప్రజలు సహకరించాలి : ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**ప్రజాభూమి ప్రతినిధి - తాళ్లపూడి**



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాళ్లపూడి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసర మైన సవరణలు చేసుకోవాలని సూచించారు. తాళ్లపూడి మండల ప్రజలందరూ బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు)కు సహకరించి, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, అవసరమైన వివరాలను అందజేసి తమ ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్త పడాలని కోరారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలు సక్రమంగా నమోదై ఉన్నాయో లేదో ప్రతి ఓటరు ధృవీకరించు కోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న ఎమ్మెల్యే, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబి తాలో తమ పేర్లు నమోదుచేసుకుని ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. తహసీల్దార్‌లక్ష్మి లావణ్య, బీఎల్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై
# సీపీఐ తీవ్ర స్థాయిలో విమర్శలు
### ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం
### సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య ఆరోపణ



**ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి.**

ఏలూరు జిల్లా చింతలపూడిలోని సీపీఐ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో వైఫల్యం చెందిందన్నారు. గత 12 ఏళ్లలో దేశవ్యాప్తంగా జరిగిన పరీక్షల్లో 82 సార్లు ప్రశ్నాపత్రాలు లీక్ కావడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.మరోవైపు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ఏటా రూ.20 వేల సాయం అందిస్తామని చెప్పి, ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని అన్నారు.పొగాకు, మొక్కజొన్న, కోకో, పామాయిల్, వరి, కొబ్బరి రైతులు గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చింతలపూడి, జంగారెడ్డిగూడెం ప్రాంతాల పొగాకు రైతులకు కిలోకు రూ.450 ధర కల్పించాలని రైతులు కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు.చింతలపూడి ఎత్తిపోతల పథకంపైనా ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రూ.1,500 కోట్లతో ప్రారంభమైన ప్రాజెక్టుకు ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ఇప్పటికీ పూర్తి కాలేదని, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి నెలకొందని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారం, రైతులకు గిట్టుబాటు ధరలు, పెండింగ్ హామీల అమలు కోసం ఆగస్టు 6 నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు జి. ఈశ్వరయ్య వెల్లడించారు.ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణంధ్ర కార్యక్రమం కొత్తూరు

**ప్రజాభూమి ప్రతినిధి, - కామవరపుకోట**



స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కామవరపుకోట కొత్తూరు బస్టాండ్ సెంటర్లో వీధులను పరిశుభ్రం పంచాయతీ సెక్రెటరీ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కామవరపుకోట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు వీరబాబు మాట్లాడుతూ వచ్చేది వర్షాకాలం సీజనల్ వ్యాధులు బారిన పడకుండా అందరూ ఎవరికివారు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే వీధులను కూడా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు . ఈ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పంచాయితీ సిబ్బందితోపాటు, పంచాయతీ సెక్రెటరీ నాయక్ , జిల్లా బిజెపి యువమోర్చా సెక్రెటరీ నందూరి చినభావనచార్యులు కామవరపుకోట మండల జనసేన పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మున్నంగి శ్రీనివాస్ కుమార్, తదితర కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టూడెంట్స్ డైరీల పంపిణీ

### విద్యార్థుల్లో క్రమశిక్షణ, లక్ష్యసాధనకు డైరీలు దోహదం చేస్తాయి : ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో విద్యపట్ల ఆసక్తి, క్రమశిక్షణ పెంపొందించాలనే ఉద్దేశంతో రావులపాడు జెడ్పీహెచ్ పాఠశాలలో శనివారం స్టూడెంట్స్ డైరీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాత పెచ్చెటి చిన్నారావు చిన్నారావు సమకూర్చిన డైరీలను ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, ఇప్పటి వరకు ప్రైవేట్ విద్యాసంస్థలకే పరిమితమైన స్టూడెంట్స్ డైరీలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్య యొక్క గొప్పతనాన్ని గుర్తించి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకొచ్చిన పెచ్చెటి చిన్నారావును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డైరీలను నిత్య జీవితంలో వినియోగించడం ద్వారా క్రమశిక్షణ అలవడడంతో పాటు విద్యలో మరింత పురోగతి సాధించగలరని సూచిం చారు. పెచ్చెటి చిన్నారావు మాట్లాడుతూ, విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులతో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం "స్వచ్ఛ గ్రామం - స్వర్ణ గ్రామం (ఎస్ఏఎస్ఏ)" కార్యక్ర మంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి విర మాత, బాబ్జి, మేకా సూర్యారావు, బాలయ్య, రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలి

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



ప్రైవేట్ స్కూళ్లల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఆలమూరు మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రొద్దొకు అజయ్ ఎంఈఓ-2 రాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ మధ్యతరగతి, పేద విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక ఉపశమనం కలిగించడమే లక్ష్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు తమిళనాడు తరహాలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్ పాఠశాలలలో అధిక ఫీజులతో పాటుగా బుక్స్, యూనిఫామ్ పేరుతో అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని, విద్యతో వ్యాపారాలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- 350 మందికి వైద్య సేవలు
- ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలు ఆదర్శం

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



మండలంలోని చింతలూరు గ్రామంలో నూకాంబిక అమ్మవారి ఆలయ ప్రాంగణము నందు శనివారం ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్, ఏజిపి బూసి విద్య ప్రసన్న పర్యవేక్షణలో, గన్ని నారాయణరావు, గన్ని సూర్యలక్ష్మి, గన్ని వెంకటరావు సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ధరణి వాస్కులర్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, రమా దంత వైద్యశాల వైద్య బృందాలు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించాయి. సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు కంటి, దంత, ఇతర ప్రత్యేక వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వంటిపల్లి సతీష్, ఈదర నల్లబాబు, వైట్ల శేషుబాబు, సలాది నాగేశ్వరరావు, ఎంపీడీఓ ఏ. రాజు, నూకాంబికా అమ్మవారి దేవస్థానం చైర్మన్ వీరి అప్పారావు పాల్గొని ప్రారంభించారు. అలాగే విద్యాభ్యాసంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న ఏఐ అండ్ ఎంఎల్ విద్యార్థి శశాంక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో సుమారు 350 మంది రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు. వైద్యుల సూచనలు మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బలుసు శ్రీను, ముప్పిరి వెర్రియ్య, దిడ్డి రాము, కాలా సాయిబాబు, గొడవర్తి కృష్ణమూర్తి, ఈవో వీర్రాజు చౌదరి, బూసి చిట్టికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
ఆదివారం 21, జూన్ 2026

## మృతి చెందిన నవీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే ఎన్ ధనలక్ష్మి



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

ఇటీవల ట్రాక్టర్ బోల్తా పడి రేఖపల్లి గ్రామానికి చెందిన సారా నవీన్ చనిపోవడం జరిగింది, గత కొన్ని రోజుల క్రితం నవీన్ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎన్ ధనలక్ష్మి, శనివారం నవీన్ భార్య రమ్య శ్రీ కి 10 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని మాజీ ఎమ్మెల్యే పంపించారు. ఈ యొక్క ఆర్థిక సహాయాన్ని విఆర్ పురం మండలం వైఎస్ఆర్సిపి మండల కమిటీ ఆధ్వర్యంలో నవీన్ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు మాట్లాడుతూ నవీన్ కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ, ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యనారాయణ, రేఖపల్లి మాజీ సర్పంచ్ బేతి నాగేశ్వరరావు, మండల నాయకులు మోడెమ్ నరేష్, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, రేకపల్లి కార్యకర్తలు భేతి సారయ్య మాజీ వార్డు మెంబర్స్ కొల్లుబోయన కన్నంరాజు, భేతి తిరుపతయ్య, సారా నరసింహారావు, నవీన్ తల్లిదండ్రులు సారా వెంకటేశ్వర్లు, సారా వెంకటలక్ష్మి, గంగుల నాగేశ్వరావు, కుటుంబ సభ్యులు సారా (పండు) రాజు, మాజీ వార్డ్ మెంబర్ వేటకాని సుహాసిని, కళ్లి చిన ముత్యాలు, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పట్ల చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలి

### స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవిడి అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు మూలస్తంభాలుగా పనిచేస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాల పట్ల అవగాహన చిన్నతనం నుంచే అలవర్చాలని ఆయన అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కొత్తపేట మండలం అవిడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే సందర్శించి పరిశుభ్రత ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్రంలోని వంటశాల, మరుగుదొడ్లు, పరిసరాల నిర్వహణను పరిశీలించడంతో పాటు చిన్నారులకు అందిస్తున్న కోడిగుడ్లు, పాలు తదితర పోషకాహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం చిన్నారులతో ముచ్చటించిన ఎమ్మెల్యే, వారికి అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రాలన్నింటినీ పరిశుభ్రంగా నిర్వహించాలని, అనారోగ్యకర వాతావరణం ఏర్పడకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు స్వయంగా భోజనం తినిపించి ఆప్యాయతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చీపురు పట్టిన ఎమ్మెల్యే ముప్పిడి స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రనే ప్రభుత్వ లక్ష్యం

### -మన ఇంటి నుండే పరిశుభ్రత ప్రారంభం అవ్వాలి అని ఎమ్మెల్యే పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా శనివారం తాళ్లపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు నియోజక వర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య నిర్వహణ, పరిశుభ్రమైన వాతా వరణం, పచ్చదనం పెంపు మరియు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని సాధించాలని తెలిపారు. ఎమ్మెల్యే స్వయంగా చీపురు పట్టి చెత్తను తొలగించారు. మన గ్రామాన్ని పరిశుభ్రం గా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ స్వర్ణాంధ్ర సంకల్పాన్ని ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలని శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి నామన పరమేష్, మండల టీడీపీ అధ్యక్షులు సిద్దా దుర్గా ప్రసాద్, మండల బీజేపీ అధ్యక్షులు ఇందు గుల రామకృష్ణ, కూటమి నాయకులు కొటారు వెంకట్రావు, కొప్పాక కోట్నెస్, అన్నమ రెడ్డి రమ ణ, కోడి శంకరం, కూచిపూడి గణపతి, ఉడతా వీరేంద్ర, నామా నరేంద్ర, తహసీల్దార్ లక్ష్మి లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, కార్యదర్శులు సుభద్ర, రామలక్ష్మి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం-జనసేన-బీజేపీ పార్టీల నాయకులు, కార్యక ర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు.

## అల్లరి ముక్కులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ..

### అసాంఘిక కార్యక్రమాలలో ఎవరైనా కనబడితే రిమాండ్ కు పంపడం జరుగుతుంది.

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం



మండలంలోని కొంతమంది స్థానిక మండలం కుర్రవాళ్ళు పక్క మండలం పైన విఆర్ పురం కుర్రవాళ్ళు రెండు గ్రూపులుగా ఏర్పడి గొడవలు (కొట్లాట) పడటంతో వారిపై కొంతమంది ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో చింతూరు ఏఎస్పీ బోడ్డు హేమంత్ ఎటపాక సీఐ వి కృష్ణ ఆదేశాల అనుసారం రెండు మండలాలలో ఉన్న సుమారు 15 మంది కుర్రవాళ్ళకు పోలీ స్ స్టేషన్లకు పిలిపించి తల్లిదండ్రులను సమక్షంలో వారికి ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో కౌన్సి లింగ్ ఇవ్వటం జరిగింది అలాగే ఆ పదిహేను మందిని స్థానిక తాసిల్దార్ ధర్మేంద్ర దగ్గర బైండ్ ఓవర్ చేయడం జరిగింది అలాగే వారితో ఒక ప్రతిజ్ఞ కార్యక్రమం కూడా జరిపించడం జరిగిం ది వారితో చేయించిన ప్రతిజ్ఞ మేము మా తల్లిదండ్రుల సాక్షిగా మండలంలోఎటువంటి అసం ఘిక కార్యక్రమాలలో గాని వాహనాలు అతివేగంగా నడపటం,రాత్రి వేళలో సంచరించ డం,గొడవలు పడటం గానీ చేయమని అలా చేసినవెడల మాపై మీరు ఎటువంటి చర్యలైన తీసుకోగలరని మా తల్లితండ్రుల సాక్షిగా చెప్పటం జరిగింది అని పోలీస్ వారు తెలియజేసారు.

# గత ప్రభుత్వానిది 'చెత్త పన్ను' చరిత్ర..

- కూటమి ప్రభుత్వానిది 'స్వచ్ఛాంధ్ర' సంకల్పం
- మంత్రి కందుల దుర్గేష్
- 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' లో భాగంగా నిడదవోలు పట్టణంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దుర్గేష్
- పారిశుధ్య కార్మికుడి దుస్తుల్లో చీపురు పట్టి చెత్త ఊడ్చి స్ఫూర్తినింపిన మంత్రి కందుల దుర్గేష్
- ప్లాస్టిక్‌ను దూరం పెడదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం: ప్రజలకు పిలుపు
- తడి చెత్త నుండి కంపోస్ట్ ఎరువుల తయారీ.. మున్సిపాలిటీలకు ఆదాయంతో పాటు రైతులకు లబ్ధి: మంత్రి కందుల దుర్గేష్



ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

రాష్ట్రాన్ని చెత్త రహితంగా మార్చడమే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల లక్ష్యమని అందులో భాగంగా చెత్త రహిత నియోజకవర్గంగా నిడదవోలును తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రాన్ని పూర్తి స్థాయి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పానికి అనుగుణంగా శనివారం నిడదవోలు పట్టణంలో 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నిడదవోలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' థీమ్‌తో జరిగిన ఈ పారిశుధ్య డ్రైవ్‌లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సంఘీభావంగా వారి యూనిఫామ్ ధరించిన మంత్రి దుర్గేష్ చేత చీపురు పట్టి పట్టణ వీధుల్లోని చెత్తను స్వయంగా ఊడ్చి, డస్ట్‌బిన్‌లో వేశారు. అనంతరం అధికార యంత్రాంగం, ప్రజలతో కలిసి 'స్వచ్ఛాంధ్ర' ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిధుల దుర్వినియోగం, నిర్లక్ష్యం వల్ల పట్టణాలు, గ్రామాలు చెత్తతో నిండి దుర్గంధం వెదజల్లేవని మండిపడ్డారు. పారిశుధ్యాన్ని గాలికొదిలేసిన గత పాలకులు.. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 'చెత్తపై పన్ను' వేసి ప్రజలను పీడించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రత్యేక దృష్టి సారించి, స్థానిక సంస్థలకు పూర్వవైభవం తెస్తూ పరిశుభ్రమైన నగరాలు, గ్రామాలను ఆవిష్కరిస్తున్నారని.. ఆ సంస్కరణలు నేడు సత్ఫలితాలనిస్తున్నాయని కొనియాడారు. ఇళ్లలోనే తడి, పొడి చెత్తను విడివిడిగా ఉంచాలని, వాటిని మున్సిపల్ వాహనాల్లోనే వేయాలని సూచించారు. తడి చెత్త ద్వారా కంపోస్ట్ (సేంద్రియ ఎరువు) తయారు చేసేలా ప్రణాళికలు ఉన్నాయని, దీని ద్వారా పురపాలక సంఘాలకు ఆదాయం సమకూరడమే కాకుండా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. మన చిన్నతంలో కూరగాయలు, నిత్యావసరాల కోసం గుడ్డ సంచులను వాడే సంస్కృతి ఉండేదని మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఛైర్మన్, స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇండియన్ గ్యాస్ వినియోగదారులు తిప్పలు

## గ్యాస్ బండను తెచ్చుకోవాలి అంటే అదనంగా 600 రూపాయలు ఖర్చవుతుంది..

ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం

మండలంలో మారుమూల గిరిజన ప్రాంతాలలో ఆనాడు దీపం పథకం కింద ఉచిత పథకాల కింద ఇండియన్ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది నేడు అదే ఉచిత గ్యాస్ కలెక్షన్లు నేడు వారికి గుద్దిబండలా మారాయి సుమారు 200 నుండి 300 వరకు ఇండియన్ గ్యాస్ కలెక్షన్లు ఉంటాయి గ్యాస్ వినియోగం అమాంతం పెరిగింది ఇప్పుడు గ్యాస్ సరఫరా తగ్గటంతో వినియోగదారులకు తిప్పలు మొదలయ్యాయి గ్యాస్ కి సంబంధించి ఓటిపి చెబితేనే బండలు అని నినాదాన్ని తీసుకువచ్చారు దానితో గ్యాస్ బండలు కోసం వినియోగదారులు బుక్ చేసుకుంటే దాన్ని తీసుకొనుటకు మండల కేంద్రం నుండి 30 కిలోమీటర్లు ఉన్న చింతూరు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది మండల చివరి ప్రాంతంలో ఉన్నవారు సుమారు 50 కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది ఇదేమిటి అంటే ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ విఆర్ పురం లో ఉంది కానీ అక్కడ సిబ్బంది మీ గ్యాస్ కనెక్షన్ మా పరిధిలోకి రాదు మీరు చింతూరులో ఉంది కనుక మీరు అక్కడికి వెళ్లి తెచ్చుకోవాలి అని సమాధానం చెబుతున్నారు దీంతో వినియోగదారులు చింతూరు వెళ్ళాలి అంటే గ్యాస్ బండల్ నీ తీసుకు వెళ్లడానికి తీసుకురావడానికి ఆటో చార్జీలు 200 రూపాయలు వినియోగదారుడికి వెళ్లి రావటానికి ఆటో చార్జి 200 రూపాయలు మొత్తం కలిపి 400 రూపాయలు ఖర్చు అవుతుంది దీనికి తోడు ఉదయం నుండి సాయంత్రం దాకా ఇదే పని మీద ఉండటంతో ఆ రోజు వారి పని దినాలు పోవటంతో ఆ రోజు కూలి అక్కడికి వెళ్లిన తర్వాత భోజనం వసతులు ఇవన్నీ కలుపుకుంటే మొత్తం మీద గ్యాస్ బండలు ధర సుమారు ఒక వెయ్యి 50 రూపాయలు అయితే వీరికి సుమారు 600 రూపాయలు వరకు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది అలాగని చింతూరు వెళ్లి మా గ్యాస్ కలెక్షన్ మార్చాలి అంటే వారు మాకు మార్చే సదుపాయం లేదు మీరు మీ మండలానికి గ్యాస్ కనెక్షన్ మార్చుకోవాలి అంటే రంపచోడవరం జిసిసి కార్యాలయానికి వెళ్లి మీ గ్యాస్ కనెక్షన్ మీ మండలానికి మార్చుకోవాలని వారు తెలియజేశారు దీంతో వినియోగదారులు రంపచోడవరం వెళ్లి గ్యాస్ కనెక్షన్ మార్చుకోవడం ఈ ఏజెన్సీ ఏరియాలో ఎవరికి అంతుపట్టని విధంగా ఉంది కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ప్రతి మండలంలో ఇండియన్ గ్యాస్ లేదా సబ్ ఏజెన్సీని ఏర్పాటు చేయాలని అలాగే చింతూరు ఏజెన్సీ కి ఉన్న గ్యాస్ కనెక్షన్ ను ఇక్కడికి మార్చే విధంగా ఒక క్యాంపు ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.



# జిల్లాలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఆర్థికాభివృద్ధికి బాటలు వేయాలి

### జిల్లా కలెక్టర్ హారేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి -కాకినాడ

జిల్లాలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్పీవోలు) కేవలం సాగుకే పరిమితం కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీతో పాటు మెరుగైన మార్కెటింగ్ ద్వారా లాభసాటి వ్యాపార సంస్థలుగా ఎదిగేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హారేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జిల్లా స్థాయి రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులతో జిల్లా స్థాయి మోనటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ హారేంధిర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. నాబార్డు, వ్యవసాయం, ఉద్యాన, పశుసంవర్ధక, మార్కెటింగ్, లీడ్ బ్యాంకింగ్ అధికారులు హాజరైన ఈ సమావేశంలో జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులు, నాణ్యమైన ఉత్పత్తుల తయారీ, ఉత్తమ మార్కెటింగ్ కు ఉన్న అవకాశాలు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు బ్యాంకు రుణాల మంజూరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్.. అధికారులు, ఎఫ్పీవోలతో చర్చించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధిపతులు తమ విభాగాల ద్వారా రైతు సంఘాలకు అందుతున్న ప్రోత్సాహకాలు, పథకాలపై వివరణాత్మక ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న రైతు సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, బ్యాంకు రుణాలు, సమర్థవంతమైన సరఫరా గొలుసు వ్యవస్థను బలోపేతం చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, మార్కెటింగ్ సౌకర్యాలను క్షేత్రస్థాయిలో సంఘాల ప్రతినిధులకు వివరించి, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. అలాగే, సంఘాల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వివిధ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు తయారుచేసిన ఉత్పత్తులను విక్రయ సమస్యలను అధిగమించేందుకు మార్కెటింగ్ లింకేజ్, ఆన్లైన్ మార్కెటింగ్ ఇతర వేదికలను ఉపయోగించుకోవాలన్నారు. ఉత్పత్తులను నాణ్యవంతంగా తీర్చిదిద్దరం ద్వారా రైతు ఉత్పత్తిదారులకు మంచి ధర పందుకోవడం ద్వారా మంచి లాభాలు పొందుకోవచ్చున్నారు. రైతు ఉత్పత్తిదారులు సంఘాలు, సంస్థల ప్రతినిధులు నిర్వాహకులు తాము ఎదుర్కొంటున్న సవాళ్లు, వనరుల లభ్యతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, నాబార్డ్ జిల్లా అధికారి డాక్టర్ వై.ఎస్. నాయుడు, లీడ్ బ్యాంకు మేనేజర్ సీహెచ్ఎస్వీ.ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి టీవీ. సెరిల్, మార్కెటింగ్ ఏడీబి.భారతి, మెపడా జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసు ఇతర శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సర్‌కు రాజకీయ పార్టీలు సహకరించాలి : జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

కాకినాడ జిల్లాలో ఈ నెల 15నుంచి ప్రారంభమైన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ - 2026(సర్) ప్రక్రియ ను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సహాయ, సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను కోరారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని నియోజకవర్గ ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో సమావేశం నిర్వహించి, ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -సర్ కార్యకలాపాల్లో భాగంగా జిల్లాలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ (బీఎల్వో)లు ఇంటింటా నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి ప్రక్రియ, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన, ఫారం-6, 7, 8 పరిష్కారం వంటి అంశాలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. రాజకీయ పార్టీలు ప్రతినిధులకు వివరాంచారు. ఈ కార్యక్రమాలు అన్ని సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 07 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల్లో 16,50,811మంది ఓటర్లుగా నమోదైయ్యారన్నారు. జిల్లాలో ఈ నెల 15నుంచి ప్రారంభమైన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ -2026(సర్) ప్రక్రియ ను పకడ్బందీగా, పారదర్శకం నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ప్రతి ఇంటికి బీఎల్వోలు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి చేయడం జరుగుతుందనారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు బీఎల్వోలకు రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్స్(బీఎల్ఏ)లు సహకరించేలా చూలాలన్నారు. ఈ ప్రక్రియకు సంబంధించిన ఇప్పటి వరకు 9,96,656 మంది ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాల పంపిణి చేశామని 60.37 శాతం పురోగతి సాధించమన్నారు. జిల్లా కలెక్టర్ తెలిపారు. దీని ద్వారా 2002లోని ఓటరు జాబితాను ప్రస్తుత ఓటరు జాబితాతో మ్యాపింగ్ పూర్తి అయిందన్నారు. బిఎల్వోలు ఇంటికి వచ్చినప్పుడు ఓటర్లు ప్రతి ఒక్కరు తమ పాస్పోర్ట్ సైజు ఫోటోతో పాటు ఏదైనా గుర్తింపు కార్డు అందుబాటులో పెట్టుకోవాలనేలా బిఎల్ఏలు తమ పోలింగ్ బూత్ పరిధిలోని ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని ఉన్న కేంద్రాలను అనువైన మరో భవనంలోకి మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు. హేతుబద్దీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1200 ఓటర్లు ఉండేలా జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని, వీటిపై తమ సలహాలు సూచనలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల నియామించుకోని సర్ ప్రక్రియకు సంబంధించిన ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని జిల్లా కలెక్టర్ కోరారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు చోడిశెట్టి రమేష్ (బీజేపీ), గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ), సుంకర రామకృష్ణ(జనసేన); సబ్బారపు అప్పారావు (బిఎస్పి); పోలిశెట్టి శ్రీనివాసు(ఐ.ఎన్. సీ),కరణం ప్రసాద్ రావు(సీపీఎం); నరాలశెట్టి శివ(ఆప్),పీవీఎస్ఎస్. మూర్తి(ప్రజాసేవ అంకిత పార్టీ); అన్ని నియోజకవర్గాల ఈఆర్వో లు, ఈఏఈఆర్వోలు ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.




